www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

epaper.aakshitha.com

akshithanews | akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 139 | మంగళవారం 9, జనవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



AKSHITHA TV

ప్రతిక్షణం... ప్రజాపక్షం





# ప్రతి హామీ పక్కా అమలు

2లో



- ఆరుగ్యారెంటీల అమలుకు కేబినేట్ సబ్‌కమిటీ
- ఆరు గ్యారెంటీలపై సచివాలయంలో సిఎం రేవంత్ సమిక్ష
- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఏర్పాటు
- వందరోజుల్లో హామిల అమలుకు కట్టుబడి ఉన్నామన్న మంత్రులు





# మనకే గెలుపు అవకాశాలు

- అసెంబ్లీ ఎన్నికల ఓట్లే ఇందుకు నిదర్శనం
- నిజామాబాద్ పార్లమెంట్ సమిక్షలో కెటిఆర్

2023 అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ సరళి పరిశీలిస్తే నిజామాబాద్ పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ గెలిచే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు . తెలంగాణ భవన్‌లో నిజామాబాద్ లోక్‌సభ స్థానం సన్నాహక సమావేశంలో మాట్లాడిన కేటీఆర్... కీలక వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అమలు సాధ్యం కానీ హామీలు ఇచ్చి విజయం సాధించిందని విమర్శించారు. ఇప్పుడు వాటి అమలు చేయలేక సాకులు వెతుకుతోందన్నారు. నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ సరళి పరిశీలిస్తే బిఆర్ఎస్ పార్టీ ఓట్ల వారిగా నిజామాబాద్ పార్లమెంట్ స్థానంలో మొదటి స్థానంలో ఉందన్నారు కేటీఆర్.



## నల్లగొండ మున్సిపాలిటీ హస్తగతం

అవిశ్వాసంలో ఓడిన చైర్మన్ సైదిరెడ్డి

2 లో..



## సాగర్‌లో భారీగా గంజాయి పట్టివేత

ఖాళీ టమాటా ట్రేల మధ్య గంజాయిని మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న 330కిలోల గంజాయిని అర్ధరాత్రి పోలీసులు పట్టుకున్నారు.

2 లో..

## పార్లమెంట్ ఎన్నికలపై కసరత్తు

భేటీ అయిన బిజెపి అగ్రనేతలు పార్లమెంట్ నియోజక వర్గాలకు ఇన్‌ఛార్జుల నియామకం

వార్త 2లో

## సుప్రీం తీర్పును స్వాగతించిన ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

బిల్కిస్ బానో కేసు దోషుల ముందస్తు విడుదలను రద్దు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వాగతించారు. ఈ మేరకు కవిత 'ఎక్స్' లో స్పందించారు. మహిళల పట్ల నిబద్ధత విషయంలో సుప్రీం కోర్టు తీర్పు బలమైన సందేశాన్ని ఇస్తోందని తెలిపారు. ఇలాంటి ప్రతి తీర్పు మహిళలకు అండగా నిలుస్తుందనడానికి ఉదాహరణ అని అభిప్రాయ పడ్డారు. న్యాయం గెలిచిందని స్పష్టం చేశారు. కాగా, బిల్కిస్ బానో దోషులను ముందస్తు విడుదల విడుదల చేస్తూ గుజరాత్ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు సరికాదని, వాటిని రద్దు చేయాలని కోరుతూ గతేడాది మే నెలలో అప్పటి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణకు ఎమ్మెల్సీ కవిత లేఖ రాసిన సంగతి తెలిసిందే.

- ప్రధానమంత్రి నరేంద్రమోదీకి పోటీ లేదు
- మూడోసారి మోదీ ప్రభుత్వం రావడం ఖాయం
- మోదీ ఉగ్రవాదాన్ని కట్టడి చేశారు
- బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి



## దేశంలో బీజేపీకి సానుకూలమైన వాతావరణం

దేశంలో బీజేపీకి సానుకూలమైన వాతావరణం ఉందని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం నాడు కిషన్‌రెడ్డి సమక్షంలో నగరంలోని బీజేపీ కార్యాలయంలో ఉమ్మడి ఆదిలాబాద్, హైదరాబాద్ జిల్లాకు చెందిన వివిధ పార్టీల్లోని నేతలు, కార్యకర్తలు బీజేపీలో చేరారు. వారికి కాషాయ కండువా కప్పి పార్టీలోకి కిషన్‌రెడ్డి ఆహ్వానించారు

వార్త 2లో

## బిహార్‌లో విపక్ష కూటమి సీట్ల సర్దుబాటుపై కాంగ్రెస్ ఫార్ములా

పట్నా,అక్షిత ప్రతినిధి :

రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బిహార్‌లో విపక్ష కూటమి పార్టీల్లో సీట్ల సర్దుబాటు ప్రక్రియ సజావుగా సాగేందుకు కాంగ్రెస్ చొరవ చూపింది. జేడీ(యూ), ఆర్జేడీ చెరో 15 స్థానాల్లో పోటీ చేయాలని, మిగిలిన స్థానాల్లో కాంగ్రెస్ బరిలోకి దిగుతుందని బిహార్ కాంగ్రెస్ ప్రతిపాదించింది.ఒక సీటులో సీపీఐఎంఎల్ పోటీలో నిలుస్తుందని ఇండియా కూటమిలోని అన్ని పార్టీలూ ఎన్నికల బరిలో కలిసి పోరాడేందుకు అనువైన వెసులుబాటు ఉండాలని బిహార్ కాంగ్రెస్ చీఫ్ అఖిలేష్ సింగ్ పేర్కొన్నారు. జేడీయూ 2019లో బీజేపీతో కలిసి పోటీ చేయగా ప్రస్తుతం ఆ పార్టీతో తమతో కలిసిరావడం విపక్ష కూటమికి కలిసివస్తుందని, వారికి అధిక సంఖ్యలో సిట్టింగ్ ఎంపీలున్నారని సింగ్ అన్నారు. బిహార్‌లో 40 లోక్‌సభ స్థానాలుండగా, 2019లో వీటిలో 9 స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేసింది. ఈసారి కూడా భాగస్వామ్య పార్టీలు అధిక సీట్లలో పోటీ చేసేందుకు కాంగ్రెస్ కట్టుబడిఉందని సింగ్ చెప్పారు.



## అప్పుల పేరుతో కాంగ్రెస్ కాలం వెళ్లదీస్తోంది

- నయీముద్దీన్ కేసును తవ్వితే ఆ నేతల బండారం బయటపడుతోంది
- ఎంపీ బండి సంజయ్

2 లో..



అప్పుల పేరుతో కాంగ్రెస్ కాలం వెళ్లదీస్తోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. సోమవారం నాడు బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..."ఆరు గ్యారెంటీలు ఎలా అమలు చేస్తారో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలి. వందరోజుల్లో ఎలా అమలు చేస్తారో ప్రజలకు చెప్పాలి. కొత్త ప్రభుత్వమని కాంగ్రెస్ నేతలు ప్రజలను మోసం చేయొద్దు. ప్లాన్ వివరించి ప్రజలకు భరోసా ఇవ్వాలి. అప్పు తీర్చేందుకు ప్లాన్ చెబితే పెట్టుబడులు వస్తాయి. డ్రగ్స్ కేసు తిరగదోడాలి.. ఎంత పెద్దవాళ్లు ఉన్నా బయటకు లాగాలి. కేసీఆర్ డ్రగ్స్ కేసు విషయం మాట్లాడినప్పుడు రాష్ట్రం అంతా ఊడికిపోయింది.

# నల్లగొండ మున్సిపాలిటీ హస్తగతం

## అవిశ్వాసంలో ఓడిన చైర్మన్ సైదిరెడ్డి

**నల్లగొండ, అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ మున్సిపాలిటీని హస్తం పార్టీ చేజిక్కించుకున్నది.మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డికి వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన తీర్మానం నెగ్గింది. జిల్లా కలెక్టర్ సమక్షంలో నిర్వహించిన ఓటింగ్‌లో కాంగ్రెస్‌కు అనుకూలంగా 41 ఓట్లు, బీఆర్‌కు 5 ఓట్లు వచ్చాయి. ఒకరు తటస్థంగా ఉండగా, మిగిలిన సభ్యులు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. నల్లగొండ మున్సిపాలిటీలో మొత్తం 48 కౌన్సిలర్లు ఉన్నారు. వారిలో బీఆర్ఎస్ 20 మంది సభ్యులు ఉండగా, కాంగ్రెస్ 20, బీజేపీ 6, ఎంఐఎం ఒకటి, స్వతంత్రులు ఒకరు చొప్పున కౌన్సిలర్లు ఉన్నారు. అయితే శాససభ ఎన్నికలు సమయంలో బీఆర్ఎస్‌కు చెందిన 9 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారు. ఎన్నికల తరువాత మరో ఆరుగురితోపాటు స్వతంత్రులు కలిపి మొత్తం ఏడుగురు కాంగ్రెస్‌లో చేరారు. దాంతో మున్సిపాలిటిలో కాంగ్రెస్ బలం 34కు చేరింది. వీరంతా కలిసి చైర్మన్‌పై అవిశ్వాసం ప్రకటించారు. కాగా, అవిశ్వాసం తీర్మానంపై జరిగిన ఓటింగ్‌లో కాంగ్రెస్‌కు 41 ఓట్లు వచ్చాయి. ఎక్స్ అఫీషియో ఓటు వినియోగించకుం డానే అవిశ్వాస తీర్మానం నెగ్గింది. అయితే బీఆర్ఎస్ విప్ జారీచేసిన నేపథ్యంలో ఆ పార్టీ నుంచి గెలిచిన 15 మంది కౌన్సిలర్లకు పదవీ గండం ఏర్పడనుంది.

# సాగర్‌లో భారీగా గంజాయి పట్టివేత

**నల్లగొండ, అక్షిత ప్రతినిధి :**

ఖాళీ టమాటా ట్రేల మధ్య గంజాయిని మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న 330కిలోల గంజాయిని నాగార్జున సాగర్ లో ఆదివారం అర్ధరాత్రి పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివవరాల ప్రకారం.. గంజాయిని తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు నాగార్జునసాగర్, ఎపీ సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఓ డీసీఎం వ్యాన్‌లో ఖాళీ టమాటా ట్రేల మధ్య గంజా యిని తరలిస్తుండగా 168 ప్యాకెట్ల గంజాయిని పట్టుకున్నారు. నలుగురు నింది తులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దేశంలో బీజేపీకి సానుకూలమైన వాతావరణం

## ప్రధానమంత్రి నరేంద్రమోదీకి పోటీ లేదు

## మూడోసారి మోదీ ప్రభుత్వం రావడం ఖాయం

## మోదీ ఉగ్రవాదాన్ని కట్టడి చేశారు

## బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

దేశంలో బీజేపీకి సానుకూలమైన వాతావరణం ఉందని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం నాడు కిషన్‌రెడ్డి సమక్షంలో నగరంలోని బీజేపీ కార్యాలయంలో ఉమ్మడి ఆదిలాబాద్, హైదరాబాద్ జిల్లాకు చెందిన వివిధ పార్టీల్లోని నేతలు, కార్యకర్తలు బీజేపీలో చేరారు. వారికి కాషాయ కండువా కప్పి పార్టీలోకి కిషన్‌రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి పోటీ లేదని.. మూడోసారి మోదీ ప్రభుత్వం రావడం ఖాయమని చెప్పారు. దేశ ప్రజలంతా మోదీ మరోసారి రావాలని కోరుకుంటున్నారన్నారు. మోదీ నేతృత్వంలో దేశం అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని తెలిపారు. గత పదేళ్లలో అభివృద్ధి, సంక్షేమం మౌలిక వసతులు కల్పన అద్భుతంగా జరిగిందన్నారు. మోదీ నూతన భారతాన్ని నిర్మించారని.. దీంతో ప్రపంచంలో దేశ ఖ్యాతి పెరిగిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

**మోదీ ఉగ్రవాదాన్ని కట్టడి చేశారు**

ప్రధాని మోదీ ఉగ్రవాదాన్ని కట్టడి చేశారని తెలిపారు. పేదలకు ఉచిత బియ్యం అందిస్తున్న ఘనత మోదీ ప్రభుత్వానిదేనని చెప్పారు. కరోనాను కట్టడి చేసే వ్యాక్సిన్‌ను మోదీ ప్రపంచానికి అందించారన్నారు. పొదుపు సంఘాలకు 20 లక్షల రుణాలు అందించిన ఘనత మోదీ ప్రభుత్వానిదేనని చెప్పారు. ప్రాంతీయ, కుటుంబ అవినీతి పార్టీలు ఫ్రంట్ పెట్టి పగటి కలలుకంటున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్? నేతృత్వంలోని ఇండియా కూటమి కాదు.. అవినీతి లేని స్థిరమైన మోదీ ప్రభుత్వాన్నే ప్రజలు కోరుకుంటున్నారని.. మరోసారి దేశంలో బీజేపీ ప్రభుత్వమే వస్తుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలపై కసరత్తు

## భేటీ అయిన బిజెపి అగ్రనేతలు

## పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జుల నియామకం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అసెంబ్లీ ఎన్నికల్లో ఎనిమిది స్థానాల్లో అనూహ్య విజయం సాధించిన బీజేపీ పార్లమెంటు ఎన్నికలకు సమాయత్తం అవుతున్నది. ఇన్నాళ్లు పట్టణాలు, నగరాలకే పరిమితమైన పార్టీ మరింత పుంజుకోవాలని చూస్తున్నది. ప్రస్తుతం ఉన్న స్థానాలతోపాటు మరిన్ని ఎంపీ సీట్లలో గెలుపొందా లని లక్ష్యంగా పెట్టుకున్నది. ఇందులో భాగంగా లోక్‌సభ నియోజకవర్గాలకు ఇన్‌చార్జిలను నియమించింది. 8 మంది ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీకి పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి బాధ్యతలు అప్పగించారు. బీజేపీ కార్యాలయంలో కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం ప్రారంభమైంది. బన్సల్, తరుణ్ చుగ్, బండి సంజయ్, డీకే అరుణ, లక్ష్మణ్, ఈటల, ధర్మపురి అర్వింద్, చాడా సురేష్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. పార్లమెంట్ ఎన్నికలకు అభ్యర్థులు, అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించినట్టు సమాచారం. మెజారిటీ సీట్లు గెలుపే లక్ష్యంగా కమలం పార్టీ వ్యూహాలు రచిస్తోంది.అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ ఎంపికపై కూడా కోర్ కమిటీ చర్చిస్తోంది. ముఖ్యంగా నేతల మధ్య గ్యాప్‌పై బీజేపీ జాతీయ నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించింది. సమన్వయం చేసే బాధ్యతను కిషన్ రెడ్డికి బీజేపీ అగ్రనేత అమిత్ షా అప్పగించినట్టు తెలుస్తోంది. 35 శాతం ఓట్ షేర్‌తో పాటు.. పది పార్లమెంటు స్థానాల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ ప్రణాళికలు రచిస్తోంది. సంస్థాగతంగా పార్టీలో మార్పులు చేర్పులపై నేతలు చర్చించనున్నారు. ఈ క్రమంలో పార్లమెంట్ సెగ్మెంట్లకు ఇన్‌ఛార్జీలను నియమించారు. ఆదిలాబాద్– పాయల్ శంకర్, పెద్దపల్లి–రామారావు, నిజామాబాద్– ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, జహీరాబాద్– వెంకటరమణా రెడ్డి,మెదక్–హరీష్‌బాబు,కరీంనగర్–ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, మల్కాజ్‌గిరి– రాకేష్ రెడ్డి, సికింద్రాబాద్–లక్ష్మణ్,హైదరాబాద్ – రాజాసింగ్,చేవెళ్ల– వెంకట్‌నారాయణ రెడ్డి, మహబూబ్‌నగర్– రామచంద్రరావు, నాగర్‌కర్నూల్– మాగం రంగారెడ్డి, నల్గొండ– చింతల రాంచంద్రారెడ్డి, భువనగిరి– ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, వరంగల్– మర్రి శశిధర్ రెడ్డి, మహబూబ్‌నగర్– గరికపాటి రామ్మోహన్‌రావు ఖమ్మం– పొంగులేటి సుధాకర్‌రెడ్డిలు నియామకం అయ్యారు.

# మనకే గెలుపు అవకాశాలు

## అసెంబ్లీ ఎన్నికల ఓట్లే ఇందుకు నిదర్శనం

## నిజామాబాద్ పార్లమెంట్ సమీక్షలో కెటిఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



2023 అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ సరళి పరిశీలిస్తే నిజామాబాద్ పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ గెలిచే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు . తెలంగాణ భవన్‌లో నిజామాబాద్ లోక్‌సభ స్థానం సన్నాహక సమావేశంలో మాట్లాడిన కేటీఆర్... కీలక వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అమలు సాధ్యం కానీ హామీలు ఇచ్చి విజయం సాధించిందని విమర్శించారు. ఇప్పుడు వాటి అమలు చేయలేక సాకులు వెతుకుతోందన్నారు. నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ సరళి పరిశీలిస్తే బిఆర్ఎస్ పార్టీ ఓట్ల వారిగా నిజామాబాద్ పార్లమెంట్ స్థానంలో మొదటి స్థానంలో ఉందన్నారు కేటీఆర్. కాంగ్రెస్, బీజేపీ కన్నా బీఆర్ఎస్ ముందు వరుసలో ఉందని తెలిపారు. అయితే రాజకీయ పరిణామాలు చూస్తే లోక్‌శభ ఎన్నికల్లో త్రిముఖ పోరు ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. అసెంబ్లీ ఫలితాలతో సంబంధం లేకుండా తెలంగాణ ప్రజల ప్రయోజనాల ప్రాతినిధ్యం కోసం గట్టిగా కష్టపడాలన్నారు కేటీఆర్. రానున్న ఎన్నికల్లో కొట్లాడితే లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. భారత రాష్ట్ర సమితికి ఎన్నికల్లో గెలుపు ఓటములు కొత్త కాదని వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలవడానికి అడ్డగోలుగా ఇచ్చిన హామీల సంఖ్య 6 గ్యారంటీలు కాదని 420 హామీలని విమర్శించారు కేటీఆర్. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ పలు హామీలపైన మాట దాటేస్తోందని ఆరోపించారు. అసెంబ్లీ సాక్షిగా నిరుద్యోగ భృతి ఇవ్వలేమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తప్పించు కునే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. అప్పులు, శ్వేత పత్రాల పేరుతో తప్పించుకునే డ్రామాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద ప్రజల కోసం ఉద్దేశించిన అనే సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ రద్దు చేసేందుకు కుట్ర చేస్తుందన్నారు కేటీఆర్. ఇప్పటికే నియోజకవర్గానికి 3,000 మందికి ఇచ్చిన గృహ లక్ష్మి లబ్ధిదారుల ప్రయోజనాలను పట్టించుకోకుండా ఆ కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నామని ప్రకటించిందని తెలిపారు. దళిత బంధు లబ్ధిదారుల ఎంపిక పూర్తైన తర్వాత దానిపైన స్పందించడం లేదని వెల్లడించారు. దళిత బంధు, బిసి బంధు, గృహలక్ష్మి ఇలా ఇతర సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేస్తే ఆయా లబ్ధిదారులతో కలిసి బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. పేదలు, దళితులు, బీసీల ప్రయోజనాలకు దెబ్బకొట్టేలా కుట్ర చేస్తే ఊరుకోబోమ న్నారు. తమ ప్రభుత్వ హయాంలో ప్రతిరోజు ఎంతమంది రైతుల కు డబ్బులు వారి ఖాతాల్లో వేశామో ప్రజలకి అధికారికంగా వివరించే వాళ్లమని తెలిపారు కేటీఆర్. కానీ రైతుబంధు డబ్బులు వేయకుండా, కాంగ్రెస్ ఇప్పుడు మభ్య పెట్టే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. ఈ సంక్షేమ తెలంగాణలో ప్రభుత్వ పథకానికి ప్రజలను లైన్లలో నిలబెట్టి అందించిందో ప్రజలు ఆలోచించాల న్నారు కేటీఆర్. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఇబ్బంది పెట్టేలా లైన్లో నిలబెట్టే దుస్థితికి కాంగ్రెస్ తీసుకువచ్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అస్తవ్యస్త పనితీరును, పరిపాలనను ఎప్పటికప్పుడు ఎండగట్టేలా పార్టీ శ్రేణులు పనిచేయాలన్నారు. ఎన్నికల్లో పార్టీ పని తీరుపరంగా కూడా కొన్ని మార్పు చేర్పులు అవసరం అన్నారు కేటీఆర్. పార్టీ కార్యకర్తగా ఆకాంక్షలకు అనుగుణంగా కచ్చితం గా మార్చుకుంటామని తెలిపారు. తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణ కోసం ఢిల్లీలో గులాబీ జెండా ప్రాతినిధ్యం ఉండా ల్సిందేనన్నారు.

# ప్రతి హామీ పక్కా అమలు

## ఆరుగ్యారెంటీల అమలుకు కేబినేట్ సబ్‌కమిటీ

## ఆరు గ్యారెంటీలపై సచివాలయంలో సిఎం రేవంత్ సమీక్ష

## డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఏర్పాటు

## వందరోజుల్లో హామీల అమలుకు కట్టుబడి ఉన్నామన్న మంత్రులు

అంశాలపై 19,92,747 దరఖాస్తులు వచ్చాయి. 16,392 పంచాయతీలు, 710 మున్సిపల్ వార్డుల్లో ప్రజాపాలన గ్రామసభలను జరిగాయి. హామీల అమలులో ఎన్నికల కోడ్ వచ్చే వరకు టైం పాస్ చెయ్యబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అభయహస్తం హామీలకు సంబంధించి 1.05 కోట్ల దరఖాస్తులు వచ్చాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని అధికారులు విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ప్రతి గ్రామం నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. ప్రజాపాలనపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష ముగిసిన అనంతరం పొంగులేటి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 40 రోజుల్లో నెరవేరుస్తామని ఎక్కడా చెప్పలేదని మంత్రి స్పష్టం చేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం 30వేల మంది ఆపరేటర్లతో డేటా ఎంట్రీ వేగంగా జరుగుతోందన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కమిటీ ఛైర్మన్‌గా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యవహరించనున్నట్లు చెప్పారు. కమిటీ సభ్యులుగా తాను, మంత్రి శ్రీధర్‌బాబు ఉంటామని వివరించారు. నిజమైన లబ్దిదారులకు అభయహస్తం పథకాలు అందజేస్తామని స్పష్టం చేశారు. 100



**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

ఆరు గ్యారెంటీల అమలు కోసం తెలంగాణ ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. సబ్ కమిటీకి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చైర్మన్‌గా వ్యవహరించ నున్నారు. సభ్యులుగా మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యవహరించనున్నారు. ప్రజాపాల నపై సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆరు గ్యారెంటీల అమలుపై చర్చించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామిన కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వాటి అమలు కోసం సబ్ కమిటీని వేసినట్లు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తెలిపారు. నిజమైన లబ్దిదారులకు అభయహస్తం పథకాలు అందిస్తామన్నారు. ఎన్నికల హామీకి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇదిలా ఉండగా.. డిసెంబర్ 28 నుంచి ఈ నెల 6 వరకు ప్రజాపాలనలో రాష్ట్రవ్యాప్తంగా 1,24,85,383 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఐదు పథకాల కోసం 1,05,91,636 దరఖాస్తులు రాగా, రేషన్ కార్డులు, తదితర రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చాం.. చేసి తీరుతామన్నారు. ఆరు పథకాల అమలుకు సబ్ కమిటీని ప్రకటించామని చెప్పారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సబ్ కమిటీ ఛైర్మన్ గా ఉంటారని చెప్పారు. ఆరు పథకాలు ప్రజలకు అందించే బాధ్యత సబ్ కమిటీదేనన్నారు. జనవరి 25 వరకు డేటా ఎంట్రీ జరుగుతుందన్నారు. నిజమైన అర్హులను గుర్తించాలనే తమ లక్ష్యమన్నారు. ప్రతిపక్షాలు విమర్శించడమే పనిగా పెట్టుకున్నాయని.. కారుకూతలు కూస్తే సహించేది లేదన్నారు. ప్రతిపక్షాలవి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయి..అసత్య ప్రచారాలను కాంగ్రెస్ సహించబోదన్నారు. ప్రజలకు ఆరు గ్యారంటీలను చేరువ చేయడం, అర్హులకు పథకాలు అందించడం కోసం ఈ కమిటీ అధ్యయనం చేయనుంది. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆరు ఐదు గ్యారంటీల కోసం దాదాపు కోటి 25 లక్షలకు పైగా మంది అప్లై చేసుకున్నారు. ప్రభుత్వం ఈ దరఖాస్తులను జనవరి 17 వరకు ఆన్ లైన్ లో ఎంట్రీ చేయనుంది.



# అప్పుల పేరుతో కాంగ్రెస్ కాలం వెళ్లదీస్తోంది

## నయీముద్దీన్ కేసును తవ్వితే ఆ నేతల బండారం బయటపడుతోంది

## ఎంపీ బండి సంజయ్

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

అప్పుల పేరుతో కాంగ్రెస్ కాలం వెళ్లదీస్తోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. సోమవారం నాడు బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..."ఆరు గ్యారెంటీలు ఎలా అమలు చేస్తారో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలి. వందరోజుల్లో ఎలా అమలు చేస్తారో ప్రజలకు చెప్పాలి. కొత్త ప్రభుత్వమని కాంగ్రెస్ నేతలు ప్రజలను మోసం చేయొద్దు. ప్లాన్ వివరించి ప్రజలకు భరోసా ఇవ్వాలి. అప్పు తీర్చేందుకు ప్లాన్ చెబితే పెట్టుబడులు వస్తాయి. డ్రగ్స్ కేసు తిరగదోడాలి.. ఎంత పెద్దవాళ్లు ఉన్నా బయటకు లాగాలి. కేసీఆర్ డ్రగ్స్ కేసు విషయం మాట్లాడినప్పుడు రాష్ట్రం అంతా ఊడికిపోయింది. ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ జరిపించాలి. ఈ కేసులు మూసివేసింది ఎవరో బయటపెట్టాలి. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్ కేసు నీరు గార్చింది ఎవరు..? 317జీవో సవరిస్తారా లేదా చెప్పాలి" " అని బండి సంజయ్ పేర్కొన్నారు.

**ఈటల రాజేందర్ అందుకే పార్టీలో ఉంటున్నారు**

గ్యాంగ్‌స్టర్ నయీముద్దీన్ ఎన్‌కౌంటర్ తర్వాత భారీగా డబ్బు బయటపడింది అన్నారు. నయీం అక్రమంగా సంపాదించిన ఆస్తులు ఎటు పోయాయి. ఈ కేసును తవ్వితే చాలా పార్టీల్లోని నేతల బండారం బయటపడుతుంది. నయీం కేసు ఆస్థులు బయటకు వస్తే రెండు మూడు జిల్లాలు బాగుపడతాయి. కాంగ్రెస్ కాళేశ్వరంపై సీబీఐ విచారణ చేయించాలని కోరారు. సీబీఐకి ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరం ఏంటి? సీబీఐ విచారణ చేయించమని కిషన్‌రెడ్డి మాట్లాడితే గుంటనక్కల తరహాలో దాడి చేశారు. తెలంగాణ అభివృద్ధి జరగాలంటే.. సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే తెలంగాణ నుంచి అత్యధిక బీజేపీ ఎంపీలను గెలిపించాలి. మోదీని అడిగి మేము అధిక నిధులు తెప్పించుకునే అవకాశం ఉంటుంది. ఇవి ఢిల్లీ ఎన్నికలు... ఈ ఎన్నికల్లో మోదీ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలి. మాజీమంత్రి ఈటల రాజేందర్ ( పార్టీని నమ్మి బీజేపీలో కొనసాగుతున్నారు. ఎంతోమంది వెళ్లిపోయారు... కానీ ఈటల ఇక్కడే ఉన్నారు" అని బండి సంజయ్ తెలిపారు.

# ఇంద్రకరణ్ మేనల్లుడికి నోటీసులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మేనల్లుడు అగ్రజ్ రెడ్డికి కేపీహెచ్‌బీ పోలీసులు 41 సీఆర్పీసీ నోటీసులు జారీ చేశారు. అగ్రజ్‌రెడ్డి మోతాదుకు మించి మద్యం సేవించినట్లు గుర్తించారు. విచారణకు సహకరించాల్సిందిగా అగ్రజ్‌రెడ్డికి పోలీసులు 41 సీఆర్పీసీ నోటీసులు జారీ చేశారు.అసలేం జరిగిందంటే.. కేపీహెచ్‌బీ కాలనీ ఫోరనీ మాల్ సర్కిల్ వద్ద ఓ కారు బీభత్సం సృష్టించింది. మద్యం మత్తులో మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మేనల్లుడు అగ్రజ్ రెడ్డి హోండా సిటీ కారు.. ఓ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది.

# సరైన మద్దతు ధర లేక ఎనుమాముల మార్కెట్ లో రైతన్న ఒక్కసారిగా ఆగ్రహం వ్యక్తం

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ వ్యవసాయ మార్కెట్లో అందుబాటులో వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ముందు మిర్చి రైతులు ధర్నా. తేజ మిర్చి క్వింటాకు 20,100 మార్కెట్లో పలుకుతుండగా కేవలం 15000 నుంచి 17000 వేలకు క్వింటా చొప్పున రైతుల నుండి విక్రయిస్తున్నారని రైతుల ఆగ్రహం.అధికారులు సిండికేట్ గా మారి రైతులను మోసం చేస్తున్నారని ఆగ్రహం. సరైన మద్దతు ధర ప్రకటించకుండా రైతులను మోసం చేస్తున్నారని ఏనుమాముల మార్కెట్ ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా.రైతుల ధర్నాతో స్తంభించిన రాకపోకలు.మార్కెట్ కార్యాలయంలో అధికారులతో ఛాంబర్



ఆఫ్ కామర్స్ తో రైతన్నల చర్చలు విఫలం కావడం తో రైతన్నలు



ఆవేదన తో మిర్చి యాడు వద్ద నిలిచిపోయిన కాంటాలు.

## మార్కెట్లో మిర్చి రైతులను దోచుకునే పద్ధతి మానుకోవాలి



**వరంగల్ , అక్షిత బ్యూరో:**

మిర్చి రైతులు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ఆరుగలం సృష్టించి పంట పండించి అమ్ముకోవడానికి మార్కెట్లోకి తీసుకువస్తే వ్యాపారులు సిండికేట్ గా మారి ధరను తగ్గించి కొనుగోలు చేసి రైతులను దోపిడీ చేయడం సరైనది కాదని తక్షణమే ఇలాంటి పనులు మానుకోవాలని తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఎనుమాముల మార్కెట్ లోని మిర్చి రైతులను కలుసుకొని అనంతరం అధికారులతో మాట్లాడారు. ఎకరానికి లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టి ప్రకృతి వైపరీత్యాలతో చీడపీడలతో సరైన పంట పండగ వచ్చిన దిగుబడితో అప్పులు ఎలా చెల్లించాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉంటే మార్కెట్లో వ్యాపారులు ముకుమ్మడిగా ధర తగ్గించి దోచుకోవాలనుకోవడం సరైన చర్య కాదని తక్షణమే ఇలాంటి పద్ధతులు మానుకోవాలని లేకపోతే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిఁచారు. మార్కెట్ అధికారులు రైతుల పక్షం నిలబడి న్యాయం చేయాలని కోరారు.

## విధుల్లో అలసత్వం వహించిన ఎస్సై సస్పెన్షన్

**వరంగల్,అక్షిత బ్యూరో:**



గంజాయి పట్టివేత కేసులో ఎన్.డి.పి.ఎస్ గైడ్ లైన్స్ అనుసరించి దర్యాప్తు చేపట్టకుండా విధుల్లో అలసత్వం ప్రదర్శించినందుకు ఐనవోలు ఎస్సై వి. నవీన్ ను సస్పెండ్ చేశారు. ఈ మేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేసారు. అలాగే ప్రస్తుతం వీఆర్ ఉన్న జి . అనిల్ కుమార్ ను ఐనవోలు నూతన ఎస్సైగా నియమిస్తూ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# గరుడ వాహన సేవలో వేణుగోపాల స్వామి





**వరంగల్, అక్షిత బ్యూరో:**

ధనుర్మాసంలో శ్రీ వేణుగోపాల స్వామికి నిర్వహించే గరుడ వాహన సేవ నిర్వహించామని వేణుగోపాల స్వామి దేవాలయ బ్రహ్మోత్సవ కమిటీ అధ్యక్షులు ఇరుకుల్ల రమేష్ అన్నారు. వరంగల్ నగరంలోని ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో ధనుర్మాసం పురస్కరించుకొని ఏకాదశి సందర్భంగా వేణుగోపాల స్వామివారికి గరుడ వాహన సేవ నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతి ఇస్తూ స్వామివారికి స్వాగతం పలికారు. వేణుగోపాల స్వామికి కార్తీకమాసం తో పాటు ధనుర్మాసంలో ప్రత్యేక ఉత్సవాలు నిర్వహిస్తామని, ప్రత్యేకంగా ఏకాదశి నాడు స్వామికి చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో విశేష సేవలు చేస్తామని బ్రహ్మోత్సవ కమిటీ అధ్యక్షులు ఇరుకుల్ల రమేష్ తెలిపారు. భక్తుల దర్శనార్థం గరుడ వాహన సేవను పురవీధుల్లో ఊరేగించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేస్తామని స్వామి వారిని దర్శించుకుంటే కోరిన కోరికలు తీరి అందరూ సుఖసంతోషాలతో ఉంటారని ఆలయ అర్చకులు రామాచార్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త వెంకటకృష్ణ, తోట నవీన్కుమార్ , బెజుగం రజినీకాంత్, దివ్వెల శ్రీనివాస్, దివ్వెల నాగరాజు, పాలరాపు పనేష్, నీలా రాజన్న, ఆకుల సర్వేశ్వర్ రావు, గన్ను సతీష్, బోనగిరి రాజు, అయిత నరేష్,కృష్ణకాంత్ నగబోతు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో డివిజన్ ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి.. మొద్దు లచ్చి రెడ్డి

**వనస్థలిపురం ,అక్షిత ప్రతినిధి**



సోమవారం జి హెచ్ ఎంసి జోనల్ కార్యాలయంలో హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి లి మరియు జోనల్ కమిషనర్ లిపంకజ నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్లు ,డివిజన్ శివారులో ఉన్న కాలనీలకు భూగర్భ డ్రైనేజీ మరియు మంచినీళ్లు, కరెంటు స్తంభాలు, వీధి





దీపాలు ఒకటొకటిగా ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని మరియు డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ కోరడం జరిగింది.

## పేషంటు ప్రాణాన్ని రక్షించిన వారే అసలైన వైద్యుడు





### -రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

**చేర్యాల,జనవరి 8 అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్రంలోని స్థానిక గాంధీ సెంటర్ సమీపాన అత్యాధునిక వైద్య సదుపాయాలతో డాక్టర్" ఎడెల్లి సంతోష్ కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన అక్షర హాస్పిటల్ ను ఆదివారం రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం మాట్లాడుతూ అవస్థలో ఉన్న పేషెంట్ ప్రాణాన్ని రక్షించిన వారే అసలైన వైద్యుడు అని అన్నారు. అనంతరం డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ మా హాస్పిటల్ యందు జనరల్, క్రిటికల్ కేర్%డ%ట్రామా,గైనకాలజీ, పెడియాట్రిక్, రేడియాలజీ,ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ కేర్ సర్వీసెస్ వంటి స్పెషాలిటీల కోసం పూర్తిస్థాయి వైద్య సేవలను అందించనున్నట్లు డాక్టర్ పేర్కొన్నారు. ఆసుపత్రి సేవలను పొందడంలో ఎదురయ్యే ఒత్తిడిని తగ్గించడం, విశ్వసనీయ సేవలను అందించటమే లక్ష్యంగా అక్షర హాస్పిటల్ ను ప్రారంభించినట్లు తెలిపారు. అత్యాధునిక వైద్య సదుపాయాలతో అక్షర హాస్పిటల్ ను ప్రారంభించామని, ఇక్కడ ఆరోగ్య సంరక్షణకు మించిన సంరక్షణ ఉంటుందన్నారు.రోగులకు సాధ్యమైనంత ఉత్తమమైన చికిత్సలను అందించడానికి వైద్యంలో తాజా సాంకేతిక పురోగతులను ఉపయోగించుకునే అత్యుత్తమ నిపుణులను అక్షర హాస్పిటల్ కలిగి ఉన్నాయని అన్నారు. తమ ఆసుపత్రిలో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు, అనుభవజ్ఞులైన, డాక్టర్ల పర్యవేక్షణలో సేవలు అందిస్తామని తెలిపారు. అందరి ఆశీస్సులు తమ సంస్థపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నట్లు డాక్టర్ సంతోష్ కుమార్ తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణురాలు డాక్టర్ "శ్వేత, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఆకాష్ వర్ధన్, అక్షర హాస్పిటల్ డైరెక్టర్ చల్ల సంతోష్ రెడ్డి ,గోవిందు శ్రీనివాస్,కొండేటి మల్లారెడ్డి,చీకోటి శ్రీకాంత్, కొత్తపల్లి శ్రీధర్,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# టీచర్లకు పదోన్నతులు బదిలీల ప్రక్రియను పూర్తి చేయాలి







### -మెగా డీఎస్సీని ప్రకటించి విద్యారంగ సంక్షోభాన్ని అరికట్టాలి
### -యుటిఎఫ్ అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు
### -యుటిఎఫ్ కొణిజర్ల మండల అధ్యక్ష కార్యదర్శులుగా లాల్ సయ్యద్ మాదాల ప్రసాద్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

టీచర్లకు పదోన్నతులు బదిలీల ప్రక్రియను పూర్తి చేయాలని మెగా డీఎస్సీని ప్రకటించి విద్యారంగ సంక్షోభాన్ని అరికట్టాలని యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కోణిజర్ల మండల కమిటీ అధ్యక్షుడు లాల్ సయ్యద్ అధ్యక్షత మండల మహాసభ ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా జిల్లా అధ్యక్షులు హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని పెండింగ్లో ఉన్న బిల్లులు మంజూరు చేయాలని వెంటనే సర్వీస్ లో ఉన్న వారికి ప్రత్యేక టెట్ నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా కార్యదర్శి షేక్ రంజాన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఉద్యమ కార్యక్రమాలకు హాజరు పెరగాలని సంఘ పటిష్ట నిర్మాణానికి చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు.మరో జిల్లా కార్యదర్శి సుధాకర్ ఎన్నికల అధికారిగా వైరా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ ప్రధానోపాధ్యాయులు రాయల శ్రీనివాసరావు బీ కృష్ణయ్య ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభ సందేశాన్ని ఇచ్చారు. ఈ మహాసభల సందర్భంగా మండలము నుండి పదోన్నతి పొందిన సీనియర్ కార్యకర్తలైన స్కూల్ అసిస్టెంట్లకు పక్క మండలాలకు బదిలీపై వెళ్లిన స్కూల్ అసిస్టెంట్లకు ప్రధానోపాధ్యాయులకు చిరు జ్ఞాపికతో సన్మానించారు.టిఎస్ యుటిఎఫ్ -2024 క్యాలెండర్ ని ఆవిష్కరించారు.ఈ సభలో ప్రధాన కార్యదర్శి జి డి ఎస్ వి రమణ గత సంవత్సర కార్యకలాపాల నివేదిక ప్రవేశ పెట్టడం చర్చ చేసి సభ్యులు ఆమోదం తెలిపారు.తదనంతరం నూతన కమిటీ ఎన్నుకొన్నారు.నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా లాల్ సయ్యద్ మాదాల ప్రసాద్ ఎన్నికయ్యారు.సభ ప్రారంభంలో అమరులైన ఉద్యమ నాయకులు దత్తుకి సాబ్జీ కి నారాయణ కి రామ్ రెడ్డి కి సంతాపాన్ని నివాళులు పుష్ప మాలలతో అర్పించారు.ఈ కార్యక్రమంలో చావా వెంకటేశ్వరావు ఉపేందర్ మురళీకృష్ణ రాములు టి.మురళి వైవి నీలోఫర్ పద్మ రాధారాణి సత్యనారాయణ హైమారాణి పౌర స్పందన వేదిక ప్రధాన కార్యదర్శి ఏడు నూతల రవి కె.శైలజ కె.భార్గవి సంక్రాంతి రవి కుమార్ మైనారిటీ పాఠశాలల జిల్లా ప్రధాన కార్యదర్శి దామోదర్ కేజీబీవి ఉపాధ్యాయనీలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**యూటిఎప్ మండల కమిటి ఏన్నిక**

యూటిఎప్ మండల కమిటి అధ్యక్షులుగా షేక్ లాల్ సయ్యద్ ప్రధాన కార్యదర్శి గా యం.ప్రసాదరావు ఉపాధ్యక్షులు కే జ్యోతి జీ జమలయ్య కోశాదికారి ఏ నాగేశ్వరావు కార్యదర్శులు డి శ్రీనివాసరావు సిహెచ్ వీరస్వామి టీ రమణ ఎస్వీ నాగమణి వై కోటేశ్వరరావు బి.రామకృష్ణ జితేష్ సాహిల్ కె శ్రీనివాసరావు మండల ఆడిట్ కమిటీ కన్వీనర్ కే తిరపయ్య లను ఏన్నుకున్నారు.

## పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కల్సిన ట్రైనీ ఐపిఎస్

**వరంగల్, అక్షిత బ్యూరో:**



శిక్షణ నిమిత్తం వరంగల్ పోలీస్ కమిషనరేట్ వచ్చిన నూతన ట్రైనీ ఐపిఎస్ శుభం నాగ్ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ర%ఖ%ను పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో మర్యాదపూర్వకంగా సోమవారం కలుసుకోని పూల మొక్కను అందజేసారు. ఆరు నెలల కాలం వివిధ హోదాల్లో పోలీస్ విభాగంలో పనిచేసేందుకుగాను వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు నియమించబడిన ట్రైనీ ఐపిఎస్ శుభంనాగ్ మహారాష్ట్రకు చెందిన కాగా ఐ.ఐ.టిలో ఇంజనీరింగ్ పూర్తి చేసి ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించాలనే లక్ష్యంతో 2022 సంవత్సరంలో ఐపిఎస్ ఎంపికాబద్దాడు. ఈ సందర్బంగా ప్రస్తుత వరంగల్ కమిషనరేట్ పోలీసుల తీరుతో పాటు ఇక్కడి ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ ట్రైనీ ఐపిఎస్ కు వివరించారు.

## ఎమ్మెన్నార్ ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ

### ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించిన మర్రి నిరంజన్ రెడ్డి .

రంగారెడ్డి అక్షిత ప్రతినిధి: ఎమ్మెన్నార్ యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మర్రి నిరంజన్ రెడ్డి తన సొంత నిధులతోలి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకుంటున్న విద్యార్థిని ,విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేసే కార్యక్రమానికి సోమవారం రోజు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. (ఎమ్మెన్నార్ యువసేన పౌండేషన్ చైర్మన్) , తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు జంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,రామ్ రెడ్డి, అరవింద్ నాయక్,శ్రీనివాస్ రెడ్డి ,కమలాకర్ రెడ్డి, ఉదయపాల్ రెడ్డి,శ్రీనివాస్ నాయక్,తిరుమల రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## అక్షర హాస్పిటల్లో ఈనెల10న ఉచిత గుండె మెగా వైద్య శిబిరం ఏర్పాటు



చేర్యాల,జనవరి 8 అక్షిత ప్రతినిధి: చేర్యాల పట్టణంలోని గాంధీ విగ్రహం దగ్గర అక్షర హాస్పిటల్ డాక్టర్" ఎడెల్లి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం రోజున (యశోద హాస్పిటల్ సోమాజిగూడ వారి ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు) ఈ సందర్భంగా డాక్టర్" సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఈ ఉచిత గుండె శిబిరంలో గుండె సంబంధిత వైద్య నిపుణులు డి.ఎం కార్డియాలజిస్ట్ (యశోద హాస్పిటల్స్ ) ఆధ్వర్యలో అధిక బీపి, షుగర్ మరియు గుండె సంబంధిత వ్యాధి గ్రస్తులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి,డాక్టర్ సలహా మేరకు ఈసీజీ మరియు 2డి ఈసిహెచ్ఓ ను ఉచితంగా తియబడును,అలాగే 1సంవత్సరం వయసు నుండి14 సంవత్సరాల వయసు గల పిల్లలకు డాక్టర్" ఆకాష్ వర్ధన్ డి.ఎన్.బి పీడియాట్రిక్స్ ఆధ్వర్యంలో పిల్లలకు ఉచిత వైద్యాన్ని అందించబడునని అన్నారు. స్త్రీ మరియు గర్భిణీ స్త్రీలకు సంబంధిత వైద్య నిపుణురాలు డాక్టర్"శ్వేత ఎం.ఎస్ ఓబిజి గైనకాలజీ ఆధ్వర్యంలో స్త్రీలకు ఉచిత వైద్యం అందించబడును. కావున ఈనెల10న దయం 9:గంటల నుండి మధ్యాహ్నం1:గంటల వరకు ఉచిత వైద్య శిబిరం అందించబడును. కావున ఈ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్" సంతోష్ కుమార్ తెలిపారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

**సంపాదకీయం...**

# అంగన్‌వాడీలపై 'ఎస్మా' అప్రజాస్వామికం




పాలకులందరూ ఒక చెట్టు కర్రలే. ఆ కర్రలతో వాయించడమే వారికి తెలిసిన విద్య. కాకపోతే ఒకొకసారి సన్నాయి వాయించి, అసలు సమయం వచ్చినప్పుడు ప్రజల వీపులు వాయిస్తారు. అన్ని ముసుగులు ఉద్యమాల కాలంలోనే తొలగిపోతాయి. బాంధవుల్లు అన్న నోళ్ళే ఒళ్ళు బలిసిందా అని ఫీంకరిస్తారు. సమ్మెలు ఆపుతారా, అణచివేయమ ంటారా అని గాండ్రిస్తారు. ఉడత ఊపులకే ఉద్యమాలు భయపడితే ఈ మాత్రం స్వేచ్ఛ, ఈ మాత్రం హక్కులు శ్రమజీవులకు దక్కేవి కాదన్నది చరిత్ర చెబుతున్న సత్యం.ఇందిరమ్మ కాలం నాటి 'ఎస్మా' చట్టం ఈ అన్న రాజ్యంలో మరోసారి ఆంధ్ర రాష్ట్రంలో అమలులోకి వచ్చింది. దేశ చరిత్రలో అత్యంత భయానక చీకటి రోజులుగా నిలవడానికి కారణమై, చెత్తబుట్టలో మూలుగుతున్న 'ఎస్మా' చట్టాన్ని ముఖ్యమంత్రి మరోసారి బూజుదులిపి అంగన్‌వాడీలపై ప్రయోగించి నాటి రోత చరితకు వారసుడుగా నిలవదలిచారా! 26 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై 'ఎస్మా' (అత్యవసర సర్వీసుల నిర్వహణ చట్టం) ఆయుధాన్ని జీవో నెంబర్ 2 ద్వారా ఉపయోగించడం ఎవరిని సంతృప్తి పరచడానికి? ఏం సాధించడానికి? బ్రహ్మాస్త్రం ఉందో లేదో తెలియదు, ఒకవేళ ఉంటే పిచుకుల మీద ప్రయోగిస్తే ఏం జరుగుతుందో కూడా మనకు తెలియదు. కాని బలమైన సర్పం చలి చీమల చేత చిక్కి చావడం మాత్రం నిత్య అనుభవమే. పాలకుల అణచివేత ఉన్నచోటల్లా ఉద్యమ కెరటాలు లేస్తూనే ఉంటాయి. ఇది చరిత్ర నేర్పుతున్న సత్యం. అధికార మదాంధకారంలో విర్రవీగిన నేతలకు చరిత్రలో ఏ గతి పట్టిందో ఎస్మా పాలకులు గుర్తుంచుకోవాలి.

కనీస వేతనం ఇవ్వండి, చట్టబద్ధ సౌకర్యాలు కల్పించండి అని ఇన్నేళ్ళుగా అంగన్‌వాడీలు అడుగుతుంటేమీ సేవ స్వచ్ఛందం' అని చెప్పిన పాలకులకు 25 రోజుల సమ్మె తర్వాత వీరి సేవ అత్యవసరం అని గుర్తుకు వచ్చింది. ప్రభుత్వ ఉద్యోగులు కాని స్వచ్ఛంద సేవకులమైన మా మీద ఎస్మా ఎలా ప్రయోగిస్తారు అని అంగన్‌వాడీ కార్మికులు అడుగుతున్న ప్రశ్నకు ఇప్పుడు పాలకులు జవాబు చెప్పాలి. తనను అన్యాయంగా, అక్రమంగా జైల్లో పెట్టారని సానుభూతి పవనాల కోసం నిత్యం పరితపించే ముఖ్యమంత్రి నేడు అంగన్‌వాడీల మీద ఎస్మా పెట్టడం ఏం న్యాయమో, ఏం సక్రమమో ఆంధ్ర ప్రజలకు చెప్పాలి. అంగన్‌వాడీలపై ఎస్మా చట్టాన్ని ఉపయోగించిన రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను నిషేధించడంతో పాటు వారి వేతనాలకు కోత కోసింది.

**అంగన్‌వాడీల సమ్మె ఎందుకు?**

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016లో సుప్రీంకోర్టు చెప్పింది. అంగన్‌వాడీల నియామకంలో కాంట్రాక్టర్లు, ఏజెంట్ల లాంటి మధ్యవర్తులు ఎవరూ లేరు. ప్రభుత్వమే నియమిస్తుంది. ప్రభుత్వమే పని చేయించు కుంటుంది. అందువల్ల సుప్రీంకోర్టు తీర్పు వీరికి వర్తిస్తుంది. దీని ప్రకారం రెగ్యులర్ ఉద్యోగుల్లో చిట్టచివరన ఉన్న వారికి చెల్లించే కనీస వేతనం, డి.ఎ, ఇతర అలవెన్స్‌లు కలిపి రూ. 26 వేలు ఇవ్వాలి. వాస్తవంగా కార్మికులకు పి.ఎఫ్, ఇఎస్ఐ, పెన్షన్ అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత. ఇవి ఏవీ అంగన్‌వాడీలకు అమలు కావడంలేదు. అయినా నేడు అంగన్‌వాడీలు అడుగుతున్నదేమిటి? తెలంగాణ రాష్ట్రంలో అంగన్‌వాడీలకు ఇచ్చే వేతనం కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇవ్వమని. ఇలా ఇస్తామని ఎవరు చెప్పారు? స్వయానా నేటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చెప్పి నాలుగు సంవత్సరాల ఎనిమిది నెలలు పూర్తయింది. ప్రస్తుతం తెలంగాణలో ఇస్తున్న వేతనాల కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇవ్వమని వారు అడుగుతున్నారు. అలా కాదు. మేము అధికారంలోకి వచ్చిన నాటికి ఎంత వేతనం ఉంటే దానిపై వెయ్యి ఇస్తామన్నామని మంత్రి గారు సెలవిస్తున్నారు. అలాగేకాని, మీరు అధికారంలోకి వచ్చిన నాడు సరుకుల ధరలు, ఇంటి బాడుగలు, బస్సు చార్జీలు, పిల్లల చదువుల ఫీజులు, ఆసుపత్రుల వైద్యం ఫీజులు ఎంత ఉంటే అంతకే ఇవ్వండి. వేతనం పెంచమని మేము అడగమని అంగన్‌వాడీలు అంటున్నారు. ఇప్పుడు చెప్పండి మాట తప్పింది ఎవరు? మడమ తిప్పింది ఎవరు?ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు, అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పులు అమలు చేయమని అడిగినాచట్టబద్ధంగా, అత్యంత ప్రజాస్వామిక పద్ధతుల్లో విజ్ఞప్తులు, ఆందోళనలు చేసినాచలించక, అనివార్యంగా సమ్మె చేసే పరిస్థితులను సృష్టించిన పాలకులు నేడు అంగన్‌వాడీలను నేరస్థులుగా చూస్తారా? ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్‌వాడీల ఉద్యమాలను బలపరచిన పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత అణచివేయాలని చూడడం పాలకుల ద్వంద్వనీతికి నిదర్శనం.

**'ఎస్మా' చట్టం అంటే?**

'ఎస్మా' అనేది భారత పార్లమెంట్ చట్టం. అత్యవసర సేవలకు అంతరాయం కలుగకుండా కేంద్రం లేదా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక సందర్భాల్లో అమలు చేయడానికి రూపొందించుకున్న చట్టం ఇది. పేరుకు ఏం చెప్పినా సమ్మెలను, కార్మిక ఉద్యమాలను అణచివేయడానికి పాలకులు తయారు చేసుకున్న అస్త్రం ఇది. 1968లో రూపొందించబడిన ఈ చట్టం 1971, 1981, 1985, 1990, 2013లలో పలు మార్పులు చేయబడింది. ఈ చట్టం ప్రకారం నిర్దేశించన రంగం లేదా ప్రాంతంలో కనీసం ఆరు నెలల పాటు సమ్మెలు చేయడానికి వీలుండదు. ఒకవేళ సమ్మె చేస్తే వారెంట్ లేకుండానే అరెస్టు చేయవచ్చు. సమ్మెలో పాల్గొంటున్న వారితో పాటు, వారిని ప్రోత్సహించారనే పేరుతో ఎవరినైనా నిర్బంధించవచ్చు. తనకు దేశంలో ఎదురు లేదని భావించిన ఇందిరా గాంధీ సర్కారు 1971లో ఈ చట్టాన్ని ఉపయోగించి 16 సంస్థల్లో కార్మికుల సమ్మెలను నిషేధించింది. రైల్వే కార్మికులపై ఎస్మా, నాసా చట్టాలను ప్రయోగించి వారి సమ్మెను క్రూరంగా అణచివేయాలని చూసింది. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు పెరగడంతో దేశం మొత్తం ఎమర్జెన్సీని విధించింది. నియంతగా వ్యవహరించింది. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఆమె పార్టీనే కాదు, ఆమె కూడా ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ఆనాడు పోరాడిన కార్మికులు కోల్పోయిన హక్కులను, ఉద్యోగాలను తిరిగి సాధించుకొని చరిత్రలో నిలిచిపోయారు. మన రాష్ట్రంలో కూడా విద్యుత్, ఆర్టీసీ కార్మికులు సమ్మెలు చేసిన సమయంలో నాటి ప్రభుత్వం ఈ ఎస్మాను ప్రయోగించింది. పోలీసుల ద్వారా సమ్మె శిబిరాలను తొలగించింది.

# పరిమిత శ్రేణిలో మార్కెట్

## మార్కెట్ పల్స్

డిసెంబర్ చివరివారంలో బలమైన ర్యాలీ జరిపిన ఎన్ఎస్ఈ నిఫ్టీ జనవరి 1న 21,834 పాయింట్ల కొత్త రికార్డుస్థాయిని తాకింది. అటుతర్వాత నాలుగు రోజులూ కేవలం 250 పాయింట్ల శ్రేణిలో హెచ్చుతగ్గులకు లోనయ్యి, చివరకు 21,711 పాయింట్ల వద్ద ముగిసింది. మరోవైపు అమెరికా ఆర్థికవ్యవస్థ బలంగా ఉందనడానికి సంకేతంగా అక్కడ పటిష్టమైన జాబ్స్ డాటా వెలువడటంతో ఫెడ్ వడ్డీ రేట్లు వేగంగా తగ్గవన్న అంచనాలు ఏర్పడుతున్నాయి. దీంతో ప్రపంచ ప్రధాన స్టాక్ సూచీలు చిన్న రేంజ్‌లో ట్రేడవుతున్నాయి. ఈ నేపథ్యంలో నిఫ్టీ గతవారపు ట్రేడింగ్ రేంజ్‌ను ఎటువైపు బ్రేక్ చేస్తే అటు కదలవచ్చని సామ్కో సెక్యూరిటీస్ సీఈవో జిమిత్ మోది చెప్పారు. ప్రస్తుతం మార్కెట్ 21,500–21,800 శ్రేణిలో కన్సాలిడేట్ అవుతున్నదని, బ్రేక్అవుట్ జరిగేంతవరకూ ఇదే శ్రేణికి పరిమితం అవుతుందని ఛాయస్ బ్రోకింగ్ రీసెర్చ్ అనలిస్ట్ సుమీత్ బగాడియా అన్నారు.

## మద్దతు 21,500-21,600

ఎన్ఎస్ఈ డెరివేటివ్ డాటా ప్రకారం 21,500, 21,600 స్ట్రయిక్స్ వద్ద పుట్ రైటింగ్ జరిగినందున, ఈ స్థాయిలు నిఫ్టీకి మంచి మద్దతు అందించవచ్చని యాక్సిస్ సెక్యూరిటీస్ టెక్నికల్ హెడ్ రాజేశ్ పాల్వియా అంచనా వేశారు. నిఫ్టీ 21,600,




21,550 పాయింట్ల వద్దకు తగ్గితే 21,500 స్టాప్‌లాస్‌తో కొనవచ్చని ఇన్వెస్టర్లకు సూచించారు. గరిష్ఠస్థాయిలో 21,750 పాయింట్ల వద్ద అవరోధం కలగవచ్చని, ఈ స్థాయిని దాటితే షార్ట్ కవరింగ్ ప్రభావంతో 21,900 వరకూ పెరుగుతుందని విశ్లేషించారు. 22,000 స్థాయిని సైతం అందుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ వారం నిఫ్టీ 21,500 మద్దతును కోల్పోతే తదుపరి 21,350 పాయింట్ల వద్ద మద్దతు లభిస్తున్నదని, 21,750 నిరోధస్థాయిని దాటితే 21,950 స్థాయి తదుపరి అవరోధాన్ని కల్గించవచ్చని జిమిత్ మోది అంచనా వేశారు.

# డిపాజిట్లకు వేళాయె!

మీ పెట్టుబడులపై అధిక రాబడిని కోరుకుంటున్నారా? అయితే ప్రధాన బ్యాంకుల్లో డిపాజిట్ చేయండి. గతంలో కంటే అధిక వడ్డీరేట్లను ఆఫర్ చేస్తున్నాయి బ్యాంకులు. దీంతో పెట్టుబడిదారులకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఆకర్షణీయంగా మారుతున్నాయి. ఇటీవల కాలంలో ఎస్బీఐతోపాటు బీవోబీ, పీఎన్‌బీ, ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులతోపాటు ఇతర ఆర్థిక సంస్థలు వడ్డీరేట్లను భారీగా పెంచుతున్నాయి. డిపాజిట్లపై వడ్డీరేట్లను ఒక్క శాతానికి పైగా సవరించాయి. గతంలో కేవలం 3-4 శాతం స్థాయిలో ఉన్న రేట్లు ఇటీవల కాలంలో 8-10 శాతం మధ్యలోకి చేరాయి. ఏయే బ్యాంకులు ఎంతమేర వడ్డీరేట్లను ఆఫర్ చేస్తున్నాయో ఒక్కసారి చూద్దాం.

## పంజాబ్ నేషనల్ బ్యాంక్

పంజాబ్ నేషనల్ బ్యాంక్ రూ.2 కోట్ల లోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేటును అర శాతం వరకు సవరించింది. ఈ పెంపు 180 రోజుల నుంచి 270 రోజులలోపు కాలపరిమితి కలిగిన డిపాజిట్లకు మాత్రమే వర్తించనున్నదని పేర్కొంది. దీంతో సాధారణ ప్రజలకు 6 శాతం వడ్డీని చెల్లిస్తున్న బ్యాంక్..సీనియర్ సిటిజన్లకు మరో అర శాతం అదనంగా చెల్లిస్తున్నది. అలాగే 271 రోజుల నుంచి ఏడాది లోపు డిపాజిట్లపై వడ్డీని 45 బేసిస్ పాయింట్లు అధికం చేయడంతో రేటు 7.25 శాతానికి చేరుకున్నది. ప్రస్తుతం బ్యాంక్ 3.5 శాతం నుంచి 7.25 శాతం లోపు వడ్డీని ఆఫర్ చేస్తున్నది.

## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్

ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ కూడా డిపాజిట్లపై వడ్డీరేట్లను పెంచేసింది. ఏడాది నుంచి 15 నెలల లోపు కాలపరిమితి కలిగిన డిపాజిట్లపై వడ్డీరేటును 6.6 శాతానికి సవరించింది. అలాగే 15 నెలల నుంచి 18 నెలల్లోపు డిపాజిట్లపై వడ్డీని సైతం 7.10 శాతానికి పెంచిన బ్యాంక్..18-24 నెలల్లోపు డిపాజిట్లపై 7 శాతానికి పెంచింది.

## ఐసీఐసీఐ బ్యాంక్ సైతం

ఏడాది నుంచి 389 రోజుల కాలపరిమితి కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీని 7.25 శాతానికి సవరించింది ఐసీఐసీఐ బ్యాంక్. అలాగే 61 రోజుల నుంచి 90 రోజుల్లోపు కాలపరిమితి కలిగిన డిపాజిట్లపై రేటును 4.5 శాతం నుంచి 6 శాతానికి పెంచింది. 91 నుంచి 184 రోజుల కాలపరిమితి కలిగిన డిపాజిట్లపై వడ్డీని 6.5 శాతానికి సవరించిన బ్యాంక్..185-270 రోజుల డిపాజిట్లపై 6.75 శాతానికి, 390 నుంచి 15 నెలల లోపు డిపాజిట్లపై 7.25 శాతానికి పెంచింది. ఐదేండ్ల నుంచి 10 ఏండ్ల లోపు డిపాజిట్లపై రేటును 6.9 శాతం నుంచి 7 శాతానికి పెంచింది.

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) డిపాజిట్‌దారులను ఆకట్టుకోవడానికి వడ్డీరేట్లను అర శాతం మేర పెంచింది. రూ.2 కోట్ల లోపు డిపాజిట్లపై వడ్డీరేటును 3.5 శాతం నుంచి 7 శాతం మధ్యలో ఆఫర్ చేస్తున్నది. సీనియర్ సిటిజన్లకు అదనంగా మరో అరశాతం చెల్లిస్తున్నది.

## బ్యాంక్ ఆఫ్ బరోడా

బ్యాంక్ ఆఫ్ బరోడా అయితే ఒక అడుగు ముందుకేసి డిపాజిట్లపై అత్యధికంగా 125 బేసిస్ పాయింట్లు సవరించింది. రూ.2 కోట్ల లోపు డిపాజిట్లపై ఈ నూతన వడ్డీరేట్లు వర్తించనున్నాయని పేర్కొంది. బ్యాంక్ తీసుకున్న తాజా నిర్ణయంతో ఎఫ్‌డీలపై వడ్డీరేటు 4.25 శాతం నుంచి 7.25 శాతం మధ్యలో ఆఫర్ చేస్తున్నది. సీనియర్ సిటిజన్లకు మాత్రం 4.75 శాతం నుంచి 7.75 శాతం మధ్యలో చెల్లిస్తున్నది.




# ఈ కొత్త రూల్స్ తెలుసా..

## పోస్టాఫీస్ చిన్నమొత్తాల పొదుపు పథకాల్లో మార్పులివే

గత ఏడాది కేంద్ర ప్రభుత్వం ఆయా పోస్టాఫీస్ చిన్నమొత్తాల పొదుపు పథకాల్లో పలు కీలక మార్పులు చేసింది. ఓ కొత్త పథకాన్ని పరిచయం చేస్తూనే.. పెట్టుబడికున్న పరిమితుల్ని సర్దుబాటు చేయడం, వడ్డీరేట్ల గణనను మార్చడం వంటివి చేపట్టింది. పీపీఎఫ్, పీవోటీడీ, పీవోఎంఐఎస్, ఎస్‌సీఎస్‌ఎస్ స్కీముల్లోనూ సవరణల్ని తీసుకొచ్చింది. వాటి విషయానికొస్తే..

**మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్**

గత ఏడాది బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం దీన్ని పరిచయం చేసింది. మహిళలు, బాలికలనుద్దేశించి దీన్ని తీసుకొచ్చారు. నిరుడు ఏప్రిల్ నుంచి వచ్చే ఏడాది మార్చి వరకు ఈ పథకం అందుబాటులో ఉంటుంది. కనిష్ఠంగా రూ.1,000, గరిష్ఠంగా రూ.2 లక్షల వరకు డిపాజిట్ చేసుకోవచ్చు. కాలపరిమితి రెండేండ్లు. వార్షిక వడ్డీరేటు 7.5 శాతం లభిస్తుంది. డిపాజిట్‌దారులు తమ అవసరాలనుబట్టి పాక్షిక ఉపసంహరణలు చేసుకోవచ్చు. డిపాజిట్ చేసిన ఏడాది తర్వాత అందులో 40 శాతం వరకు తిరిగి తీసుకోవచ్చు. అలాగే 6 నెలల తర్వాత 5.5 శాతం వడ్డీకి డిపాజిట్‌ను విత్‌డ్రా చేసుకోవచ్చు.డిపాజిట్‌దారు చనిపోయినా, ప్రాణాంతక వ్యాధుల బారినపడ్డా డిపాజిట్ ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. అయితే ఒక కుటుంబంలో ఒకరి పేరిట ఈ స్కీముకు సంబంధించిన ఖాతాను పోస్టాఫీస్‌లో తెరిస్తే.. మళ్లీ 3 నెలల వరకు మరొకరి పేరుమీద ఇంకో ఖాతాను తెరవడానికి వీల్లేదు. ఇక ఈ పథకంలో వచ్చే వడ్డీకి టీడీఎస్ వర్తించదు. కానీ ఆర్థిక సంవత్సరంలో రూ.40,000లకు మించి (సీనియర్ సిటిజన్లకు రూ.50,000) వడ్డీని పొందితే టీడీఎస్ ఉంటుంది.

**పోస్టాఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీం**

2023 బడ్జెట్‌లో సింగిల్ అకౌంట్ యూజర్ల కోసం ఈ పథకం డిపాజిట్ పరిమితిని రూ.4.5 లక్షల నుంచి రూ.9 లక్షలకు పెంచారు. జాయింట్ ఖాతాదారుల కోసం రూ.9 లక్షల నుంచి రూ.15 లక్షలకు పెంచారు.

**సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీం**

ఎస్‌సీఎస్‌ఎస్‌లో గరిష్ఠ పెట్టుబడి పరిమితిని రూ.15 లక్షల నుంచి రూ.30 లక్షలకు పెంచారు. తద్వారా మరింత డిపాజిట్లపై అధిక




వడ్డీరేటును పొందే అవకాశాన్ని వృద్ధులకు కల్పించారు.

**పీపీఎఫ్ వడ్డీ గణనలో సవరణలు**

పీపీఎఫ్ స్కీం 2019 కింద రెగ్యులర్‌గా జమయ్యే వడ్డీ కంటే 1 శాతం తక్కువగా ముందస్తు ఉపసంహరణ పథకాలపై వడ్డీ ఉంటుంది. ప్రస్తుతమున్న ఐదేండ్ల బ్లాక్ పీరియడ్ నుంచి దీన్ని లెక్కిస్తారు.

**పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్ పెనాల్టీ**

పోస్టాఫీస్ ఫిక్స్‌డ్ డిపాజిట్లను నిర్ణీత కాలవ్యవధి కంటే ముందే వెనక్కి తీసుకుంటే 2 శాతం జరిమానా పడుతుంది. సదరు ఎఫ్‌డీలకు నిర్ణయించిన వడ్డీరేటులో 2 శాతం తగ్గించి చెల్లిస్తారు.

# తెలుగు సాహిత్య కళానిధి రాఘవాచారి పీఠం

సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కేవీ రాఘవాచారి సాహిత్య పరిశోధన పీఠం తెలుగు సాహిత్యంలో కొత్త పుంతలు తొక్కుతున్నది. పరిశోధన కేంద్రంగా, పోటీ పరీక్షలకు అభ్యర్థులను సిద్ధం చేయడంలో తన వంతు పాత్ర పోషిస్తున్నది. తెలుగు వెలుగు విరాజిల్లుతూ భవిష్యత్తు తరాలకు సాహిత్యాన్ని అందిస్తూ తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించింది.

## తెలుగు సాహిత్య పరిశోధన పీఠం

## ప్రారంభం-అసలు లక్ష్యం

కేవీ రమణాచారి తండ్రి రాఘవాచారి జ్ఞాపకార్థం.. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి, ప్రభుత్వ మాజీ సలహాదారు కేవీ రమణాచారి తండ్రి, ప్రముఖ కవి కేవీ రాఘవాచారి సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏండ్ల తరబడి అధ్యాపకులుగా పనిచేశారు. వారి జ్ఞాపకార్థం 2017 ఆగస్టులో ఇదే డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రసాద్ సహకారంతో కేవీ రాఘవాచారి స్మారక పరిశోధన పీఠం స్థాపించారు. పీఠం స్థాపనకు తెలుగుపై ఆయనకున్న మక్కువ, సాహిత్యంపై అభిమానం నాంది పలికాయి. రాష్ట్రంలోనే సాహిత్య పరిశోధన ముఖ్య లక్ష్యంగా ఏర్పాటైన సాహిత్య పీఠం కలిగిన ఏకైక కళాశాల ఇది కావడం గమనార్హం. కళాశాలలో తెలుగు విభాగం పర్యవేక్షణలో ఉండే కేంద్రంలో ఏటా కేవీ రమణాచారి తన సొంత డబ్బులతో 100కు పైగా అరుదైన సాహిత్య పుస్తకాలను అందిస్తున్నారు. ఇప్పటికీ ఈ గ్రంథాలయంలో 2,200 పుస్తకాలతో పాటు, తాళపత్రాలు కూడా అందుబాటులో ఉన్నాయి. చెప్యాల హరినాథ శర్మ, మాజీ మంత్రి హరీశ్‌రావు చేతులమీదుగా ప్రారంభమైన ఈ పరిశోధన కేంద్రం నిత్య తెలుగు పరిశోధన కేంద్రంగా గుర్తింపు పొందింది. కేవీ రాఘవాచారి పేరు మీద ప్రత్యేక అలుమ్ని బ్లాక్ ఏర్పాటు చేసి అందులో పుస్తకాలను అందుబాటులో ఉంచారు.

## సదస్సులు, ప్రత్యేక వర్క్‌షాప్‌లు

కేవీ రాఘవాచారి స్మారక సాహిత్య పీఠం ద్వారా ఇప్పటివరకు జాతీయస్థాయిలో రెండు సదస్సులు, నాలుగు వర్క్‌షాప్‌లు నిర్వహించారు. 20వ శతాబ్దపు తెలంగాణ పద్య ప్రతిభ పేరుతో 2019లో ఏర్పాటు చేసిన సదస్సులో ఎంతోమంది వక్తలు హాజరై, తెలుగు సాహిత్యం దాని అవసరాన్ని తెలియజేశారు. అంతేకాకుండా ఈ కేంద్రం ద్వారా 2023లో కమనీయ తెలుగు రామాయణంపై నాలుగు వర్క్‌షాప్‌లను నిర్వహించారు. ఈ పీఠం ద్వారా పద్యం, కథ, కవితలపై అధ్యాపకులు ప్రత్యేక శిక్షణ ఇస్తూనే, సింపోజియంపై చర్చలను కొనసాగించారు.

## సాహిత్య పీఠం ద్వారా 10 పుస్తకాల ప్రచురణ

సాహిత్య పీఠం ఏర్పాటు చేయడం ఒక ఎత్తయితే దానిని కాపాడుకుంటూ తెలుగులో పరిశోధనలు



చేస్తూ భవిష్యత్తు తరాలకు సాహిత్యం అందించడం గొప్ప విషయం. ఇందులో తెలుగు విభాగం పూర్తిగా సఫలమైంది. తెలుగు పరిశోధన కేంద్రం ఏర్పాటు తర్వాత ఇప్పటివరకు 10కి పైగా పుస్తకాలు సిద్దిపేట డిగ్రీ కళాశాల ఐఎస్‌బీఎన్ (ఇంటర్నేషనల్ స్టాండర్డ్ బుక్ నెంబర్)తో ప్రచురించారు. ఇందులో తెలుగు సాహిత్యానికి సంబంధించి 8 పుస్తకాలు ఉండగా ఒకటి హిస్టరీ, మరొకటి బయో టెక్నాలజీ సబ్జెక్టులకు సంబంధించినవి ఉన్నాయి. సింహాసన ద్వాత్రింశిక, తాళపత్రాలు, ఆరాధన విద్యా సర్వస్వం, తెలుగు సాహిత్య విమర్శ దర్శనం, రాజస్మయి రహస్యం లాంటి అరుదైన పుస్తకాలు అందుబాటులో ఉండటం విశేషం.

## పరిశోధనలు, పోటీ పరీక్షలకు నెలవు

సిద్దిపేట సాహిత్యపీఠం చేస్తున్న కృషి అటు తెలుగు సాహిత్యాన్ని భవిష్యత్తు తరాలకు అందించడానికి పరిశోధనలు మాత్రమే కాకుండా నేటితరం విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమవ్వడానికి అనేక పుస్తకాలు అందుబాటులో ఉంచారు. ఇప్పటికే ఇక్కడ పరిశోధన చేసిన ఆరుగురు విద్యార్థులు నెట్-సెట్ లాంటి జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచారు. మరో విద్యార్థి పీహెచ్‌డీ జూనియర్ ఫెలోషిప్ సాధించాడు. మరో ఏడుగురు విద్యార్థులు పోలీస్ కానిస్టేబుల్ పరీక్షల్లో ఉత్తీర్ణులవడం చెప్పుకోదగ్గ విశేషాలు. అలాగే తెలుగు సాహిత్యంలో ప్రతి సంవత్సరం ప్రతిభ చూపిన విద్యార్థులకు రాఘవాచారి పేరు మీద బంగారు పతకాలు కూడా అందిస్తున్నారు. ప్రతిరోజు దాదాపు 40 నుంచి 50 మంది విద్యార్థులు లైబ్రరీని సందర్శించడం, ఇక్కడ పుస్తకాలు చదువడంతో పాటు, తాళపత్రాలపై పరిశోధన చేస్తున్నారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు చేశారు.

# ఉల్ఫా 'శాంతి'ంచినట్టేనా?

ఈశాన్య రాష్ట్రమైన అస్సాం చరిత్రలో కీలక పరిణామం చోటుచేసుకున్నది. యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అస్సాం (యూఎల్ఎఫ్ఏ-ఉల్ఫా), కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య శాంతి ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం ఉల్ఫా తీవ్రవాదులు ఆయుధాలను వదిలేసి జనజీవన స్రవంతిలో కలిసిపోయి ఈశాన్య భారతంలో శాంతిభద్రతల స్థాపనకు సహకరించాలి. ఈ ఒప్పందాన్ని అతిపెద్ద విజయంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పుకొన్నారు. చర్చలకు అనుకూలంగా ఉన్న అరబింద రాజ్‌ఖోవా వర్గం మాత్రమే దీనిపై సంతకం చేసిందన్న విషయాన్ని మరిచిపోకూడదు. పరేశ్ బారువా నేతృత్వంలోని ఉల్ఫా- ఇండిపెండెంట్ వర్గం ఇంకా ఉనికిలోనే ఉందన్న విషయాన్ని గుర్తెరగాలి. అయితే ఏదేమైనప్పటికీ ఈశాన్య భారత్‌లో శాంతి దిశగా

నిర్వహించింది. మయన్మార్, భూటాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, పాకిస్థాన్‌లో శిబిరాలతో అప్పట్లో ఉల్ఫా ఓ వెలుగు వెలిగింది. అయితే శ్రీలంకలో లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (ఎల్‌టీటీఈ) పతనం, భూటాన్‌లోని శిబిరాలను తొలగించాలని ఆ దేశంపై ఒత్తిళ్లు, బంగ్లాదేశ్‌లో భారత్‌కు అనుకూలంగా వ్యవహరించే షేక్ హసీనా ప్రభుత్వం రాకతో ఉల్ఫాకు గడ్డు పరిస్థితులు ప్రారంభమయ్యాయి.

ఏండ్ల పాటు జరిగిన అణచివేత కారణంగా ఉల్ఫా క్రమంగా పట్టు కోల్పోయింది. దీంతో శాంతి చర్చల దిశగా అడుగులు వేయకతప్పలేదు. 1992లో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావుతో ఆరుగురు ఉల్ఫా ప్రతినిధుల బృందం చర్చలను ప్రారంభించింది. అయితే వీటిని ఉల్ఫా జనరల్ కౌన్సిల్ తిరస్కరించడంతో అప్పట్లో జరిగిన చర్చలు అటకెక్కాయి. అనంతరం 2005, 2008, 2011లోనూ పలుమార్లు చర్చలు జరిగాయి. అయితే రాజ్‌ఖోవా నేతృత్వంలో 2012లో మొదలై.. 12 ఏండ్ల పాటు సాగిన సుదీర్ఘ చర్చల పర్వం ఓ కొలిక్కి రావడంతో తాజాగా శాంతి ఒప్పందం కుదిరింది. ఈ చర్చలను వ్యతిరేకించిన పరేశ్ బారువా ఉల్ఫా-(ఇండిపెండెంట్) పేరిట సొంత కుంపటి పెట్టుకున్న విషయం తెలిసిందే.కేంద్ర, రాష్ట్ర

కారణంగా ఈశాన్యంలో ప్రభ కోల్పోయిన బీజేపీ.. ఏదో సాధించామని చెప్పుకోవడానికి శాంతి ఒప్పందాన్ని మమ అనిపించిందనే విమర్శలూ ఉన్నాయి. ఒప్పందంలో చేర్చిన పలు అంశాలను కూడా వారు లేవనెత్తుతున్నారు.అస్సాం అభివృద్ధికి పలు ప్రాజెక్టుల కేటాయింపును ఒప్పందంలో చేర్చటాన్ని ప్రతిపక్ష నేతలు తప్పుబడుతున్నారు. 'మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వాల బాధ్యత. దాని కోసం ఒప్పందం చేసుకోవాలా?' అని ప్రతిపక్షాలతో పాటు సోషల్ మీడియాలోనూ విమర్శలు వస్తున్నాయి. ఓబీసీలోని పలు సామాజికవర్గాలకు ఎస్టీ హోదా కల్పించే హామీని ఇందులో చేర్చకపోవడాన్ని విపక్ష కాంగ్రెస్ నేత దేబబ్రత సైకియా గుర్తుచేశారు. ఎన్‌ఆర్‌సీ గురించి అందులో ప్రస్తావించడాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ విమర్శల కారణంగానే ఉల్ఫా నేతలు ఒప్పందం అనంతరం మీడియా ముందుకొచ్చి వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది.ఈశాన్య భారతం మొదటి నుంచి ఒప్పందాలకు వేదిక. ఈ ప్రాంతంలో అనేక ఒప్పందాలు జరిగినప్పటికీ మిజో, బోడో ఒప్పందాలు మాత్రమే పూర్తి స్థాయిలో విజయవంతమయ్యాయి. తాజాగా జరిగిన ఒప్పందం ప్రభావం మిగతా గ్రూపులపై కూడా పడుతుంది. సాధారణంగా ఏదైనా ఒప్పందం జరిగినప్పుడు.. దాన్ని వ్యతిరేకిస్తున్న వర్గం విడిపోయి మరో కుంపటి పెట్టుకోవటం సహజం. ఈ సమయంలో వారు తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించాలని కోరుకుంటారు. ఇక్కడ కూడా అదే జరిగే అవకాశం లేకపోలేదు.ప్రస్తుత ఒప్పందాన్ని సరైన రీతిలో అమలు చేయకపోతే.. మళ్లీ ఉల్ఫా తీవ్రవాదులు ఆయుధాలు చేపట్టే ప్రమాదం ఉన్నది. ఒప్పందంలోని డిమాండ్ల అమలును పర్యవేక్షించేందుకు ఓ కమిటీని నియమిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పినప్పటికీ, అది అనుకున్నంత సులువు కాదనే చెప్పాలి. ఎందుకంటే ఒప్పందం చేసుకున్నంత సులువు



ముందడుగు పడిందనే చెప్పాలి.ఉల్ఫా తీవ్రవాదం అనేది ఒక్క అస్సాం రాష్ట్రానికి సంబంధించిన సమస్య కాదు. మొత్తం ఈశాన్య భారతంపై దీని ప్రభావం ఉన్నది. సార్వభౌమాధికార అస్సాం లక్ష్యంగా 1979లో ఏర్పాటైన ఉల్ఫా ఒకానొక సమయంలో ఈశాన్య భారత్‌తో పాటు ఆ చుట్టుపక్కల దేశాల్లోనూ కార్యకలాపాలను

ప్రభుత్వాలు- ఉల్ఫా మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం.. ఆయుధాలను ప్రభుత్వానికి అప్పగించడం, శిబిరాల రద్దు, ఉల్ఫా తీవ్రవాదులకు నగదు చెల్లింపులు తదితర అంశాలున్నాయి. రాష్ట్ర అభివృద్ధికి స్పెషల్ ప్యాకేజ్, ఐఐఎం ఏర్పాటు, రైలు తయారీ కర్మాగారం, అంతర్జాతీయ కల్చరల్ సెంటర్, స్పోర్ట్స్ కాంప్లెక్సులు, రోడ్డు కనెక్టివిటీ తదితర ప్రాజెక్టులు చేపట్టాలని శాంతి ఒప్పందంలో ఉన్నది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఒప్పందాన్ని గొప్పగా అభివర్ణిస్తున్నప్పటికీ.. దీనిపై విమర్శలు వస్తున్నాయి. ఓవైపు ప్రతిపక్షాలు, మరోవైపు సోషల్‌మీడియా వేదికగా సామాన్యులు విమర్శల వర్షం కురిపిస్తున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో కేంద్ర ప్రభుత్వం దీన్ని తెరపైకి తీసుకొచ్చిందని ప్రతిపక్షాలు అంటున్నాయి. మణిపూర్ అల్లర్ల

కాదు, దాన్ని అమలు చేయడం. కేంద్ర, రాష్ట్ర పాలకులు దీనిపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉన్నది. పైగా సార్వత్రిక ఎన్నికల వేళ పురుడుపోసుకున్న ఈ ఒప్పందంలోని అంశాలను ఆ తర్వాత పక్కనపెడితే.. సమస్య మళ్లీ మొదటికొస్తుంది.పరేశ్ బారువా నేతృత్వంలోని మరో వర్గం ఇంకా ఉనికిలోనే ఉన్నది. మయన్మార్‌లో శిబిరాలు నిర్వహిస్తున్న ఆ వర్గం తమ ఆధిపత్యాన్ని చాటేందుకు ప్రయత్నించే అవకాశం ఉన్నది. రాజకీయ లబ్ధి కోసమే ఒప్పందం జరిగిందా? అనే అనుమానాలు అందరి మదిని తొలుస్తున్న వేళ.. అందరి అనుమానాలను పటాపంచలు చేస్తూ ఈశాన్య భారత దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వాలు పనిచేయాల్సిన అవసరం ఉన్నది.

# కరోనా టైంలో వచ్చిన ఆలోచన ఆమె జీవితాన్నే మార్చేసింది..







## ద ఫుడ్ ప్రాజెక్ట్ ఏపెద్దపల్లి

ఆమెకు కేకులు, పిజ్జా బర్గర్లు అంటే ఇష్టం. రోజూ ఏదో ఒకటి రుచిచూడాల్సిందే. కొవిడ్ సమయంలో ఆ జిహ్వ చాపల్యానికి పెద్ద సమస్యే వచ్చింది. బేకరీలు మూసేశారు. ఆన్‌లైన్ డెలివరీ ఆగిపోయింది. ఇంట్లోనే తయారు చేసుకోవాల్సిన పరిస్థితి. తాను వండుకుని తినడమే కాదు, సహచరులకూ పంపేది. రుచి, నాణ్యత ఎలా ఉందని గుచ్చిగుచ్చి అడిగేది. ఆ ఫీడ్‌బ్యాక్ ఆధారంగా.. మరింత బాగా తయారు చేయడం మొదలుపెట్టింది. ఆ నైపుణ్యాన్ని వ్యాపార ఆలోచనగా మలుచుకుని, పెద్దపల్లి కేంద్రంగా 'ద ఫుడ్ ప్రాజెక్ట్'ను ప్రారంభించింది గాదె అఖిల.జీవితం చాలా చిత్రమైంది. మనం ఒక వైపు వెళ్లాలనుకుంటాం. కానీ మరో వైపు నడిపిస్తుంది. ఏదో సాధించాలని ఆరాటపడతాం. ఇంకేదో చేతిలో పెడుతుంది. అఖిల ప్రయాణంలోనూ ఇలాంటి మలుపులు అనేకం. ఆమె ఎంఏ చేశారు. ఐఏఎస్ తన జీవిత లక్ష్యం. రెండుసార్లు తీవ్రంగా ప్రయత్నించారు. సర్వీసు రాకపోయినా కష్టపడటం అలవాటైంది. ప్రపంచం పట్ల అవగాహన పెరిగింది. ఆమె తల్లి మాధవి పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిలర్. తండ్రి రైతు. చిన్నప్పటి నుంచీ అఖిల చదువుల్లో చురుకే. దానికి కన్నవారి ప్రోత్సాహమూ తోడైంది. కూతుర్ని ఉన్నత స్థానంలో చూడాలనే కోరికతో.. పెద్ద చదువుల కోసం హైదరాబాద్ పంపారు. ఢిల్లీలో సివిల్స్ శిక్షణ ఇప్పించారు. రెండు వైఫల్యాల తర్వాత.. మరో అతిపెద్ద కుదుపు కొవిడ్. లాక్‌డౌన్‌తో ఢిల్లీ నుంచి హైదరాబాద్ వచ్చేశారు అఖిల. స్నేహితుడిని ప్రేమ వివాహం చేసుకున్నారు.

### తానే నేర్చుకొని..

అఖిలకు బేకరీ ఫుడ్స్ అంటే ఇష్టం. లాక్‌డౌన్‌లో బయట తినడం కుదిరేది కాదు. దీంతో ఇంట్లోనే ప్రయోగాలు ప్రారంభించారు. కుటుంబ సభ్యులకు, స్నేహితులకు తన వంటలు పంపేవారు. 'రుచి ఎలా ఉంది?', 'తయారీలో ఏమైనా మార్పులు అవసరమా?' అని అడిగేవారు. సలహాలూ తీసుకునేవారు. అలా తనను తాను సరిచేసుకుంటూ కేకులు, బర్గర్లు, పిజ్జాల తయారీలో నైపుణ్యం సంపాదించారు. ఆ అనుభవంలోంచి పుట్టుకొచ్చిన వ్యాపార ఆలోచనే.. 'ద ఫుడ్ ప్రాజెక్ట్' కేరాఫ్ పెద్దపల్లి. ఆర్టీవో ఆఫీసు ఎదురుగా సువిశాలమైన భవనాన్ని తన రుచుల ల్యాబొరేటరీగా మార్చుకున్నారు. పార్కింగ్ సౌకర్యం కల్పించారు. ఉచిత వైఫై ఉంటుంది. కిట్టీ పార్టీలు, బర్త్‌డే ఫంక్షన్లు కూడా చేసుకోవచ్చు. ఖరీదైన వ్యవహారమే అయినా ఏసీలు బిగించారు. ఫొటో ప్రియుల కోసం సెల్ఫీజోన్ కూడా ఉంది. రాత్రిపూట రంగురంగుల దీపకాంతులతో నక్షత్ర మండలాన్ని తలపిస్తుంది ఆ ప్రాంతం. ఇక రుచులు అంటారా? క్రిస్పీ బర్గర్, పాస్తా, మిల్ షేక్, మోజిటోస్, ఫ్రెంచ్ ఫ్రైస్, శాండ్ విచ్, కస్టమైజ్డ్ కేక్స్.. ఆ జాబితా చాలా పెద్దది. శుద్ధ శాకాహారుల కోసం ఎగ్‌లెస్ కేక్స్ అందిస్తారు. ఆరోగ్య ప్రియులకు ఇబ్బంది లేకుండా.. షుగర్ ఫ్రీ బిసెట్స్, మిల్లెట్ బ్రౌనీస్, మిల్లెట్ కేక్స్, షుగర్ ఫ్రీ- మైదా ఫ్రీ కేక్స్ విక్రయిస్తున్నారు.

### 'స్టార్టప్ ఇండియా' ప్రోత్సాహం

ఏ అంకుర సంస్థకు అయినా పెట్టుబడే ప్రాణం. తొలిదశలో అఖిలకు కూడా అదే పెద్ద అవరోధంగా మారింది. ఆ సమయంలో కేంద్ర ప్రభుత్వ 'స్టార్టప్ ఇండియా పథకం' ఆదుకుంది. బ్యాంకు నుంచి పదిహేడు లక్షల రూపాయల రుణం తీసుకున్నారు.

అంతకు ముందు నుంచే ఇన్‌స్టాగ్రామ్‌లో విస్తృత ప్రచారం ప్రారంభించారు. ఆన్‌లైన్‌లో ఆర్డర్లు తీసుకొని హోమ్ డెలివరీ చేశారు. ప్రతి వినియోగదారుడి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకునేవారు. అన్నిరకాలుగా సిద్ధమైన తర్వాతే.. ద ఫుడ్ ప్రాజెక్ట్ ప్రారంభించారు. తయారీలో కొంత సృజన జోడించి డాక్టర్, పోలీస్, జర్నలిస్ట్, పొలిటికల్ లీడర్.. కొనుగోలుదారుల వృత్తిని తలపించేలా డిజైనర్ కేక్స్ అందిస్తారామె. 'కస్టమర్ వైవిధ్యాన్ని ఇష్టపడతారు. అందులోనూ ఆరోగ్య స్పృహ పెరిగిపోయింది. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకునే వ్యాపారాన్ని నిర్వహిస్తున్నా' అని వివరిస్తారు అఖిల.

మా ఫుడ్ ప్రాజెక్ట్‌ను అన్ని వర్గాల ప్రజలూ ఆదరిస్తున్నారు. రసాయనాలకు దూరంగా.. సహజ సిద్ధమైన దినుసులతో తయారు చేస్తున్నాం. కేవలం పండ్లతోనే వెజ్ కేకులు చేయడం మా ప్రత్యేకత. శుభ్రతకు,తాజాదనానికి పెద్దపీట వేస్తున్నాం. మహా నగరాలకే పరిమితమైన రుచులను పెద్దపల్లి ప్రజలకు పరిచయం చేస్తున్నాం. ఇదెంతో సంతృప్తిని కలిగించే విషయం.



# జీవితంలో పైకి రావాలంటే..

# అద్భుతాలే జరగక్కర్లేదు..

## ఈ చిన్న పని చేస్తే చాలు!!

జీవిత లక్ష్యాలు చేరాలంటే కండల్ని కరిగించాల్సిన పని లేదు కొండల్ని పిండి చేయాల్సిన అవసరమూ లేదు సినిమాల్లో చెప్పినట్టు ఆశయాన్నే శ్వాసించాలన్న నియమమూ లేదు. నిన్నటి కన్నా మిన్నగా తయారవ్వడం నిజంగా చిటికెలో పనే! అలవాటుగా చేసే ఆలోచనల్లో వీసమెత్తు మార్పు తీసుకురాగలిగితే ఏడాది తిరిగేసరికి మీసం మెలేయొచ్చు. ఏండ్ల తరబడి మస్తిష్కంలో మసులుతున్న రొడ్డకొట్టుడు దృక్పథంలో అణువంత మార్పు తీసుకురాగలిగితే.. ప్రతిక్షణాన్ని సలక్షణంగా మార్చుకోవచ్చు. చూసే కోణం.. చేసే పని.. వేసే అడుగు.. అన్నిటా చిన్న మార్పునకు, చిట్టి అలవాటుకు చోటిస్తే మీరే విన్నర్ అంటున్నది ప్రఖ్యాత అమెరికన్ రచయిత జేమ్స్ క్లియర్ రాసిన 'అటామిక్ హ్యాబిట్స్' పుస్తకం. సెకండ్ల ముల్లు మార్పుతోనే కదా కొత్త సంవత్సరం మొదలైంది. మారడానికి ఇంతకన్నా సుముహూర్తం ఏం కావాలి. చిన్నగా మారదాం.. పెద్దగా ఎదుగుదాం..!

కత్త ఏడాది జిమ్‌కి వెళ్లాలి. నూతన సంవత్సరంలో సిగరెట్‌కి గుడ్‌బై చెప్పాలి. ఇకనుంచి ఎప్పటి పని అప్పుడు పూర్తి చేయాలిఇలా మనలో మార్పునకు ముహూర్తం పెట్టుకునే ఉంటాం. దానికి కార్యరూపం తీసుకొచ్చే రహస్యాన్ని చెబుతుంది అటామిక్ హ్యాబిట్స్ పుస్తకం. మన అలవాట్లలో చేసుకునే చిన్న చిన్న మార్పులతో పెద్దపెద్ద విజయాల్ని సాధించడం ఎలాగో ఇది నేర్పుతుంది. ఫిట్‌నెస్ సాధించడం అయినా, పుస్తకాలు చదవడం అయినా.. మీరనుకున్న పనిని, ఈ ఏడాది లక్ష్యంగా కాదు మీ లక్షణంగా మార్చేస్తుంది. అది కూడా రోజుకు రెండు పుష్‌అప్స్ చేయడం, ఒక నిమిషం మెడిటేషన్ చేయడం, ఒక పేజీ చదవడం, ఐదు నిమిషాల ముందు నిద్రలేవడంఇలా అతిచిన్న మార్పులతోనే ఇది సాధ్యమని చెబుతుంది. అదెలాగో మీరూ తెలుసుకోండి మరి!

మనం రోజు వారీ చేసే పనుల్లో 40 నుంచి 50 శాతం పనులు ఒక అలవాటుగానే చేస్తామని పరిశోధనలు చెబుతున్నాయి. అంటే ఒక విషయాన్ని అలవాటుగా మార్చుకోవడం ద్వారా ప్రత్యేక శ్రద్ధ పెట్టకుండానే సులభంగా దాన్ని పూర్తి చేస్తామన్నమాట! అందుకే జీవితంలో అలవాటుకు అంత ప్రాధాన్యం ఉంటుంది. మన అలవాట్లు వ్యక్తిగత అభివృద్ధికి చక్రవడ్డీ లాంటివంటారు రచయిత. విజయం రోజువారీ అలవాట్ల ఫలితమే తప్ప ఒక్క
రోజులో అందుకునేది కాదని చెబుతారు.

ఒక శాతం మార్పు

రోజువారీ మన అలవాట్లలో ఒక శాతం మార్పు సాధించగలిగితే చాలు, ఏడాదిలో మనం ఆశించినదానికన్నా ఎన్నో రెట్లు మెరుగవుతాం. వినేప్పుడు ఇది వింతగానే అనిపిస్తుంది. కానీ, ఆ ఒక్కశాతం మార్పుతో విజయం ఎలా సాధ్యమవుతుందన్న విషయం కాస్త ఆలోచిస్తే ఇట్టే అర్థమవుతుంది. వరుసగా మూడు రోజులు జిమ్ చేసినా శరీరాకృతిలో ఏం మార్పు గమనించలేం. పది రోజులపాటు రోజూ అరగంట ఇంగ్లిష్ సాధన చేసినా అంత పెద్ద ప్రభావం ఏం ఉన్నట్టు కనిపించదు. కానీ ఇవే పనులు నిత్యం చేస్తూ ఉంటే?అలాగే, ఒక రోజు మసాలాలూ, కొవ్వులు అధికంగా ఉండే ఆహారం తిన్నా సమస్యగా అనిపించదు. ఒకసారి ప్రాజెక్టును చివరి రోజు వరకూ ఇవ్వలేకపోయినా తీవ్రమైన ప్రభావం ఏం ఉండదు. కానీ ఇవే అలవాటుగా మళ్లీ మళ్లీ చేస్తేతప్పకుండా మన జీవితం మీద వీటి ప్రభావం ఉంటుంది. మంచి అలవాటుకు మంచి ప్రభావం, చెడు



అలవాటుకు దానికి తగ్గ ప్రభావం.

ఒక్క శాతం మార్పులో వచ్చే తేడా మనకు నిజంగానే వెనువెంటనే కనిపించదు. అది మన మీద ప్రభావం చూపించడంలేదని నిరాశకూ గురవుతాం. కానీ ఆ మార్పు కనిపించడానికీ ఒక బ్రేక్ ఈవెన్ పాయింట్ కావాలి.

ఉదాహరణకు%ాా% ఒక గదిలో టేబుల్ మీద మంచు ముక్కను ఉంచారు. గదిలో మైనస్ అయిదు డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉంది. మన శ్వాస వెచ్చదనాన్ని కూడా మనం అనుభూతి చెందగలిగే పరిస్థితి. మెల్లగా ఒక డిగ్రీ ఉష్ణోగ్రత పెరిగింది. మైనస్ నాలుగు డిగ్రీలు అయింది. మంచు ముక్కలో మార్పు లేదు. మరో డిగ్రీ ఎక్కువైంది. అయినా అందులో చలనం లేదు. వాతావరణంలోని వేడి సున్నా డిగ్రీలు దాటుతుండగా మంచు ముక్క కరగడం ప్రారంభమైంది. అంటే ఇక్కడ మంచు ముక్క కరగడానికి కారణం చివరి ఆ ఒక్క డిగ్రీలా కనిపిస్తుంది కానీ దాని ముందు జరిగిన మార్పులన్నీ కూడా కదా!

అలాగే ఒక విమానం అమెరికాలోని లాస్‌ఏంజెలెస్ నుంచి న్యూయార్క్‌కి వెళుతున్నది. అయితే అది బయలుదేరేప్పుడు దాని కోణం ఒక మూడున్నర డిగ్రీలు పక్కకు జరిగింది అనుకుందాం. ప్రారంభమయ్యేటప్పుడు ఆ కొద్ది తేడా కనీసం కండ్లకు కనిపించదు. కానీ వందల మైళ్లు ప్రయాణించాక విమానం వాషింగ్టన్ డి.సి.లో ఉంటుంది. అవును ఆ కొద్ది తేడానూ పొడిగించడం వల్ల దీర్ఘకాలంలో వచ్చే ఫలితం ఇది. మన అలవాట్లూ అంతే!అందరికీ కొన్ని లక్ష్యాలుంటాయి. వాటిని అందుకునే దిశగా ప్రయాణించాలన్న ఆశా ఉంటుంది. దీనికి ఒక మంచి వ్యవస్థ అవసరం అంటుంది అటామిక్ హ్యాబిట్స్ పుస్తకం. లక్ష్యాలు అన్నవి మీరు సాధించాలనుకున్న ఫలితాలు. వ్యవస్థ అన్నది ఫలితాలను సాధించే ప్రక్రియ.

ఉదాహరణకు: ఒక కోచ్‌గా చాంపియన్‌షిప్ సాధించాలన్నది లక్ష్యం అనుకుందాం. దానికోసం మంచి ఆటగాళ్లను ఎంపిక చేసుకోవడం, సహాయ కోచ్‌లలోనూ మంచి ఉత్సాహాన్ని నింపడం, ప్లేయర్లతో బాగా ప్రాక్టీస్ చేయించడం%ాా%లాంటివన్నీ వ్యవస్థ కిందకి వస్తాయి.



మనం పూర్తిగా వ్యవస్థ మీదే దృష్టి పెట్టి కూడా లక్ష్యాలను సాధించవచ్చు. ఎందుకంటే పోటీకి వచ్చే ప్రతిజట్టు లక్ష్యమూ కప్పు సాధించడమే. బాగా ఆడేవాళ్లూ ఆడనివాళ్లకు తేడా ముందు జరిగే ప్రక్రియే.అయితే కేవలం లక్ష్యాల దృష్టిలోనే ప్రక్రియసాగితే వ్యక్తిత్వ వికాసం అన్నది కొరవడుతుంది. లక్ష్యాన్ని చేరాక ఒకరకమైన స్తబ్దత ఆవరిస్తుంది. అందుకోలేకపోతే నిస్తేజమూ వస్తుంది. కానీ లక్ష్యాన్ని చేరే ప్రక్రియను ఆస్వాదించగలిగితే వాటిని అందుకోగలగడంతో పాటు మనల్ని మనం తీర్చిదిద్దుకోవచ్చు.ఉదాహరణకు గదిని ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంటే, ఒక రోజు బాగా శక్తి తెచ్చుకుని ఉత్సాహంగా గది అంతా సర్దుతారు. ఆ పూటకు అది అందమైన గదే. కానీ మనం మళ్లీ వాడిన వస్తువుల్ని చిందరవందరగా పెట్టడం, మాటి మాటికీ షాపింగ్ చేయడం, వాటన్నింటినీ తెచ్చి పోగేయడంలాంటి అలవాట్లను మాత్రం మానుకోం. అప్పుడు మళ్లీ వాటన్నిటినీ సర్దడానికి మరో రోజు పడుతుంది. మిగతా సమయమంతా గది గందరగోళంగా ఉంటుంది. అందుకే శుభ్రంగా ఉంచడం అన్నది ఒక లక్ష్యం కాదు ఒక ప్రక్రియగా మార్చుకోవాలి. అప్పుడే మనం దాన్ని అందుకోగలం. ఆ ఫలితాన్ని అనుభవించగలం. ఆర్గనైజ్డ్‌గా ఉండే వ్యక్తిగా పేరు తెచ్చుకోగలం.

అంతం కాదు ఆరంభం

అలవాట్లు అనేవి ఫలితాలు కాదు, ప్రారంభాలు అంటూ గమ్మత్తయిన విషయం చెబుతారు రచయిత. అంటే ఒక వ్యక్తి ఆఫీసు నుంచి రాగానేనో, నిద్ర లేవగానేనో జిమ్‌కి వెళ్లాలి అనుకున్నప్పుడురాగానే లేదా లేవగానే జిమ్ దుస్తుల్లోకి మారిపోతాడు. తర్వాత బండి తీస్తాడు. జిమ్‌కి వెళ్లి వర్కవుట్లు చేస్తాడు. అంటే ఇక్కడ అలవాటు అన్నది జిమ్‌కి వెళ్లడం కాదు, ముందు వర్కవుట్ దుస్తుల్లోకి మారడం అంటారు. అంటే ఒకసారి ఆ అలవాటును ప్రారంభిస్తే మిగిలిన పనులు వరుసగా చకచకా జరిగిపోతాయి. ఈ ప్రారంభమే ఫలితాన్ని నిర్దేశిస్తుంది. ఉదాహరణకు మనకు ఆకలేసింది. చైనీస్ రెస్టారెంట్‌కు వెళ్లాం. నచ్చినది ఆర్డర్ ఇచ్చుకుని తినాలి అనుకున్నాం. కానీ మనం చైనీస్ రెస్టారెంట్‌కి వెళ్లి సౌత్ ఇండియన్ భోజనం వడ్డించమనలేం. అక్కడున్న మెనూలోవే తీసుకోవాలి. అంటే ఇక్కడ మనమేం తినబోతున్నాం అన్నది ఎక్కడికి వెళ్లాం అన్నదానిమీద ఆధారపడుతుంది.

నాలుగు సూత్రాలు!

మంచి అలవాట్లు ఎలా చేసుకోవాలన్నదానికి నాలుగు ప్రధాన సూత్రాలను సూచిస్తుందీ పుస్తకం. మానసిక ఉద్వేగాలను అర్థం చేసుకుంటూ ఈ సూత్రాలను పాటిస్తే సులభంగా ఎవరైనా చక్కటి అలవాట్లను తద్వారా అద్భుతమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చు.

1. అత్యావశ్యకంగా మార్చాలి
2. ఆకర్షించేలా తీర్చిదిద్దాలి
3. సులభంగా చేసేలా
4. సంతృప్తినిచ్చేదిగా

ఉదాహరణకు మీరు రోజూ ఏమేం పనులు చేశారు, రేపు ఏం చేయాలను కుంటున్నారు, జిమ్‌కి వెళ్లారా లేదా, మెడిటేషన్ చేయడం కుదిరిందా, ఇవాళ ఏం ఖర్చు చేశాం లాంటివి పడుకునే ముందు పుస్తకంలో రాయాలనుకుంటున్నారు. ఈ పనిని అలవాటుగా మార్చుకోవాలనుకుంటే ముందు దాన్ని అత్యావశ్యకం చేయాలి. అంటే లేచి పక్క సర్దగానే ఈ నోట్సును దిండు మీద పెట్టేయండి. ఇక పక్క దగ్గరికి రాగానే అది తప్పకుండా కనిపిస్తుంది. మీకు నచ్చినది ముందు రాసే ప్రయత్నం చేస్తే%ాా% రాయాలన్న ఆసక్తి పెరుగుతుంది. తద్వారా మనం దాన్ని ఆకర్షణీయంగా మార్చగలం అన్నమాట. అలాగే గుర్తుకురాని విషయాలు, రాయలేని విషయాలు కాకుండా నచ్చినవే సులభంగా రాసుకోవాలి. తద్వారా ఈ పని ఈజీ అని మనకు అనిపిస్తుంది. ఇక, ఇలా అన్నింటినీ మళ్లీ మళ్లీ నోట్ చేసుకోవడం ద్వారా మీ కొత్త అలవాట్లు, ఖర్చుల్లాంటివి లెక్కగా ఒక దగ్గర ఉండటం తప్పకుండా సంతృప్తినిస్తుంది. ఈ సంతృప్తే ఈ పనిని మునుముందు పొడిగించడానికి ఉత్సాహాన్నిస్తుంది. అందుకే ఇవన్నీ ఒక చక్రంగా వర్ణిస్తాడు క్లియర్.

రెండు నిమిషాల మంత్రం

మనం కొత్తగా ఒక అలవాటు చేసుకోవాలి అనుకుంటే తొలినాళ్లలో చాలా ఉత్సాహంగా, ఎక్కువ సేపు ఆ పని చేస్తాం. సరైన మోటివేషన్ లేకపోతే అంతే తొందరగా దాన్ని వదిలేస్తాం. దానికి భిన్నంగా '2 మినిట్ రూల్'ని ప్రతిపాదిస్తుందీ పుస్తకం. దీని ప్రకారం మనం ఏదైనా కొత్త అలవాటు చేసుకోవాలనుకుంటే దానికి రెండు నిమిషాల కన్నా తక్కువ సమయం పట్టాలి.

ఉదాహరణకు'రోజూ నిద్రపోయే ముందు పుస్తకం చదవాలి' అనుకున్నాం. దాన్ని 'రోజూ ఒక పేజీ చదవాలి' అని మార్చుకోవాలి. 'పొద్దున్నే అరగంట యోగా చేయాలి' అన్న అలవాటు కోసం 'పొద్దున్నే యోగా మ్యాట్ బయటికి తీయాలి' అని అనుకోవాలి.

'నిత్యం మూడు మైళ్లు పరిగెత్తాలి' అన్నచోట 'నిత్యం రన్నింగ్ షూస్ వేసుకుని లేస్ కట్టుకోవాలి' అన్నది పెట్టుకోవాలి.

ఇది మన అలవాటును చాలా చిన్నదిగా సులభమైనదిగా మార్చుతుంది. ఎక్కువ కాలం పాటు దాన్ని కొనసాగించడానికి ఉపయోగపడుతుంది. ఎవరైనా ఒక్క నిమిషం యోగా చేయగలరు, పోనీ రెండు జతల దుస్తులు సర్దుకోగలరు%ాా% ఇలా చేస్తున్నప్పుడు దాన్ని ముందుకు తీసుకెళ్లడం పెద్ద సవాలుగా అనిపించదు. తర్వాత చేయాల్సిన పని పెద్దది అయినా సరే దాన్ని ముందుకు తీసుకెళ్లే చిన్న అలవాటు మాత్రం ఉండాలి. దాన్ని 'గేట్ వే హ్యాబిట్'గా పిలవచ్చు. ఏ అలవాటైనా వృద్ధి చెందాలంటే ముందు అది స్థిరపడాలి. అంటే ఒక పనిని అలవాటుగా మార్చడానికి ఈ రెండు నిమిషాల నియమం పనికి వస్తుంది. అతి చిన్న పనే అయినా రోజూ చేయడం వల్ల పెద్దగా మెదడు వాడాల్సిన పని లేకుండానే దాన్ని పూర్తి చేయగలుగుతాం.

అంటే తర్వాత చేసే మొత్తం పనీ ఆటోమేట్ అవుతుందని కాదు, కానీ అందులోకి ప్రవేశించే తొలి అడుగు మాత్రం సులభమైపోతుంది. అంటే బ్రెయిన్ అలవాటుగా చేసే పనుల జాబితాలో చేరిపోతుందన్న మాట!

అలవాటే అస్తిత్వం

మనం ఎవరు అన్నది మన అలవాట్లే చెబుతాయి. మన అస్తిత్వానికి ఆనవాళ్లు అవే. ఒక ఇరవై ఏండ్ల పాటు మనం ప్రతీ శుక్రవారం గుడికి వెళితే భక్తిపరుడిగా గుర్తింపు వస్తుంది. ఎండావానలతో సంబంధం లేకుండా ఏండ్ల తరబడి నిత్యం జిమ్‌కి వెళితే ఫిట్‌నెస్ మీద ఆసక్తి ఉన్న వ్యక్తిగా సమాజం గుర్తిస్తుంది. అదే రోజూ రాత్రిపూట ఒక గంట పుస్తకం చదివితే అలాంటి వాళ్లను చదువరులుగా, విద్యావంతులుగా సమాజం లెక్కవేస్తుంది. అలాగని ఒక బొమ్మ గీసి ఆర్టిస్టుగా పేరు రావాలనో, ఒకసారి ఆట ఆడి అద్భుతమైన ఆటగాడిగా గుర్తింపు పొందాలనో అనుకోలేం. తప్పకుండా ఆ క్రియ అలవాటుగా మారితేనే మనం అందులో ప్రతిభావంతులం కాగలం. అందుకే, అలవాట్లను చేసుకునే ప్రక్రియ అంటే మనల్ని మనం నిర్మించుకోవడమే అంటాడు రచయిత.

1. మీరు ఎలాంటి వ్యక్తి కావాలనుకుంటున్నారో నిర్ణయించుకోండి
2. చిన్న చిన్న విజయాల ద్వారా అది నేనే అని నిరూపించండి

ఉదాహరణకు వంద కేజీల బరువున్న ఒక వ్యక్తి తాను పర్‌ఫెక్ట్ ఫిట్‌నెస్ ఉన్న వ్యక్తి అవ్వాలనుకుంటే%ాా% అచ్చం అలాంటి వ్యక్తి ఏ అలవాట్లతో ఉంటారో గమనించి అనుసరిస్తే సరి. ముందు తమని తాము ఫిట్ వ్యక్తిగా భావించాలి. తర్వాత బలంగా ఉండే వ్యక్తి చిన్న దూరాలకు క్యాబ్ బుక్ చేస్తారా%ాా% నడుస్తారా%ాా% ఆరోగ్యంగా ఉండేవాళ్లంటే జంక్ ఫుడ్ తింటుంటారా%ాా% పండ్లూ సలాడ్లూ ఇష్టపడుతుంటారా%ాా% ఈ రీతిలో ఆలోచిస్తూ అలవాట్లను అనుసరిస్తే అనుకున్నది సాధ్యపడుతుంది.

ఇదీ సంగతి!

అణువు చిన్నదే. కానీ అందులోనే బ్రహ్మాండం ఉందంటుంది శాస్త్రం. అణువంతతో మొదలు పెడితే బ్రహ్మాండమంత మారవచ్చని చెబుతాడు జేమ్స్ క్లియర్. రోజుకు ఒక్కశాతం మెరుగవగలిగితే ఏడాది తిరిగేసరికి 37 రెట్లు మనం వృద్ధి చెందుతామన్నది 'అటామిక్ హ్యాబిట్స్' ఉవాచ. ఆ ఒక్కశాతం మెరుగవడానికి మంచి అలవాట్లను ఎలా చేసుకోవాలో, చెడ్డ అలవాట్లను ఎలా వదిలించుకోవాలో ఇందులో విశదీకరించారు. యాభైకిపైగా భాషల్లో కోటిన్నరకు పైగా కాపీలు అమ్ముడై ప్రపంచవ్యాప్తంగా పేరు పొందిన ఈ పుస్తకం అలవాట్లను విజయ సోపానాలుగా మార్చుకునే మార్గం చూపుతుంది.

డోపమైన్ హార్మోన్ అలవాట్లకు సంబంధించి చాలా కీలకమైన పాత్ర పోషిస్తుంది. డ్రగ్స్ తీసుకున్నప్పుడు, జంక్‌ఫుడ్ తిన్నప్పుడు, వీడియో గేమ్ ఆడినప్పుడు%ాా% ఇలా ప్రత్యేకంగా ఉత్సాహాన్నిచ్చే పనులు చేసినప్పుడే ఇది విడుదల అవుతుంది అని అనుకునేవాళ్లం. కానీ ఉదయాన్నే టీ తాగడం, తినడం, నీళ్లు తాగడం, రతిలో పాల్గొనడం, ఇష్టమైన వాళ్లతో మాట్లాడటం లాంటి రోజువారీ పనులు చేసేప్పుడు కూడా ఈ హార్మోన్ విడుదల అవుతుందట. అంటే మళ్లీ మళ్లీ మనం ఆ పని చేయడానికి కారణం ఇలా ఉత్సాహాన్ని ప్రేరేపించే డోపమైన్ హార్మోనే. అందుకే, ఒక అలవాటును మన మెదడు మళ్లీ మళ్లీ కోరేలా ఆకర్షణీయంగా మార్చడంలో ఈ హార్మోన్ కీలకం అంటాడు రచయిత. అయితే ఇది మనం అనుకున్నపని జరిగినప్పుడే కాదు%ాా% జరగబోతున్నది ఊహించుకున్నప్పుడు కూడా అంతే స్థాయిలో విడుదల అవుతుంది. అంటే ఒక కొకెయిన్ అలవాటున్న వ్యక్తి డ్రగ్‌ని తీసుకున్నప్పటికన్నా, ఆ పొడిని చూసినప్పుడు డోపమైన్ ఎక్కువ విడుదల అవుతుంది. అంటే అది అందతున్నది అన్న ఆలోచన ఇందుకు దోహదం చేస్తుంది. ఈ డోపమైన్ విడుదల అవటం అన్నది ఆ పని మళ్లీ చేయాలన్న ఆలోచనకు పురిగొల్పుతుంది.దీని ఆధారంగా ఒక అలవాటును ఎలా నెలకొల్పవచ్చు, ఒక అలవాటును ఆకర్షణీయంగా ఎలా మార్చవచ్చు అన్నదానికి ఉదాహరణగా అమెరికన్ బ్రాడ్ కాస్టింగ్ కంపెనీ (ఏబీసీ) అనే చానెల్ చేసిన ప్రయోగాన్ని చెప్పవచ్చు. గురువారం రాత్రి ఆ చానెల్ మూడు షోలను టీజీఐటీ (థ్యాంక్‌గాడ్ ఇట్స్ థర్స్‌డే..హమ్మయ్యఇది గురువారం)) పేరిట ప్రసారం చేయడం ప్రారంభించింది. అయితే కార్యక్రమం గురించి చెబుతూ%ాా% పాప్‌కార్న్‌ను తయారు చేసుకోండి, రెడ్‌వైన్‌ను పక్కన పెట్టుకోండి. రిలాక్స్ అవ్వడానికి సిద్ధమవ్వండి. గురువారం సాయంత్రం టీవీ చూస్తూ ఉల్లాసంగా గడుపుదాం%ాా% అంటూ ప్రకటనలివ్వడం ప్రారంభించింది. గురువారం సాయంత్రాలు, అమెరికాలోని జంటలు, ముఖ్యంగా ఆడవాళ్లు ఎక్కువగా పాప్‌కార్న్ తింటూ వైన్‌తాగుతూ రిలాక్స్ అవ్వడానికి ఇష్టపడుతున్నారన్న సమాచారం అంతకు మునుపే ఆ చానెల్ వాళ్ల దగ్గర ఉంది. ఇక వీళు



చేయాల్సిన పని%ాా% ఆ సమయంలో ఈ కార్యక్రమాన్ని వాళ్లకు అలవాటు చేయడమే. అయితే పాప్‌కార్న్ తింటూ, వైన్ తాగుతూ రిలాక్స్ అయ్యే వాళ్ల అలవాటుకు దీన్ని జోడించడం ద్వారా కొత్త అలవాటును ఆకర్షణీయంగా మార్చదలచుకున్నారు. నిజంగానే ఆ కార్యక్రమం సూపర్ హిట్ అయింది. గురువారం సాయంత్రం ఎనిమిది అయ్యిందంటే.. ఏబీసీ చూస్తూ రిలాక్స్ అవ్వాలి అన్నంత పేరు తెచ్చుకుంది. అంటే ఒక అలవాటుకు ఈ రిలాక్స్ అన్నది ప్రేరణగానిలిచిందన్న మాట! దీన్నే అలవాటును ప్రారంభించడానికి 'క్యూ'(పురిగొల్పేది) గా చెబుతాడు రచయిత. మనం చేయదలచుకున్న ఒక పనిని చేయాలనుకుంటున్న పనికి జోడించడం ద్వారా మనమే దీన్ని సృష్టించుకోవచ్చు.ఉదాహరణకు మనకు సినిమా విశేషాలు తెలుసుకోవాలనుంది. బాడీ షేప్ కోసం జిమ్‌కి వెళ్లాలనీ అనుకుంటున్నారు. అప్పుడు సినిమా విశేషాలకు సంబంధించి ఒక మ్యాగజీన్ చదివి, మిగతా వీడియోలు వర్కవుట్ చేస్తూ చూడొచ్చు. అప్పుడు వర్కవుట్ కూడా ఆసక్తికరమైన పనిలా మారిపోతుంది.

పోల్గార్ ఎక్సపెరిమెంట్%ాా% అన్నది కుటుంబ పరిస్థితులు మనుషుల్ని ఎంత ప్రభావితం చేస్తాయన్న విషయంలో ప్రపంచ ప్రసిద్ధమైంది. హంగేరీకి చెందిన లాస్లో పోల్గార్ చెస్ టీచర్. పుట్టుకతో మేధావులు ఉండరనీ, శిక్షణ ఇవ్వడం ద్వారా ఎవరినైనా మేధావులుగా తీర్చిదిద్దవచ్చని ఆయన నమ్మేవాడు. అందుకే తన ముగ్గురు కూతుళ్లను తనకు తెలిసిన చదరంగంలో బాలమేధావులుగా చేయాలని భావించాడు. వాళ్ల ఆలోచలన్నీ అందుకు తగ్గట్టు సాగేందుకు బడికి కూడా పంపకుండా హెూమ్ స్కూలింగ్ ఇచ్చాడు. ఇల్లంతా పెద్ద చెస్ ప్లేయర్ల ఫొటోలు, వాళ్ల గురించిన పుస్తకాలు ఉంచి, ఆట గురించి, అందులోని ఎత్తుల గురించి చర్చలు జరిపేవాడు. దాంతో మొదటి కూతురు సుసాన్ నాలుగేండ్లకే చెస్ నేర్చుకుని నాలుగున్నరేండ్ల వయసులో పెద్ద వాళ్లతో చెస్ ఆడటం ప్రారంభించింది. రెండో కూతురు సోఫియా పద్నాలుగేండ్లకే చెస్‌లో ప్రపంచ చాంపియన్‌షిప్ సాధించి, కొద్ది కాలంలోనే గ్రాండ్‌మాస్టర్ అయ్యింది. మూడో ఆమె జుదిత్.. అయిదేండ్లకే ఆటలో తండ్రిని ఓడించేది. పన్నెండేండ్లకు ప్రపంచంలోనే 100 మంది బెస్ట్ చెస్ ప్లేయర్లలో ఒకరుగా, పదిహేనేండ్ల ఆరునెలల వయసులో ప్రపంచంలోనే అతిపిన్న గ్రాండ్‌మాస్టర్‌గా ఘనత సాధించింది. పోల్గార్ సిస్టర్స్‌గా వీళ్లు ముగ్గురూ ప్రపంచ ప్రసిద్ధి పొందారు. తాము నేర్చుకుంటున్న పనికి సరిపడేలా కుటుంబ వాతావరణం ఉండటం, తల్లిదండ్రులు ఆ పనిని ప్రోత్సహించడం, సమాజం నుంచి కూడా ప్రత్యేక గుర్తింపు రావడంలాంటివి వీళ్లు చెస్ ఆడటం అనే అలవాటును సులభం చేశాయి. అంటే, నలుగురిలో మనమూ భాగమే అనే భావన కలిగించే వాతావరణాన్ని కొత్త అలవాటు చేసుకుంటున్న సమయంలో మనం సృష్టించుకోవాలి!

ఎప్పటికీ కొనసాగాలంటే%ాా

%మనలో స్ఫూర్తినింపే మంత్రాన్ని ఉపదేశిస్తుంది 'గోల్డిలాక్స్ రూల్'. దీని ప్రకారం కష్టసాధ్యమే అయినా మనం చేయగలం అనిపించే సవాళ్లు స్వీకరిస్తూ ముందుకు వెళితే ఏ పనినైనా సుదీర్ఘకాలం చేయగలం. అంటే, మనం ఒక నాలుగేళ్ల పాపతో టెన్నిస్ ఆడుతున్నాం. ప్రతిసారీ మనమే గోల్ చేస్తాం కాబట్టి బోర్ కొడుతుంది. పోనీ సెరెనా విలియమ్స్‌తోనో సానియా మీర్జాతోనో ఆడుతున్నాం అనుకుందాం. ఎప్పుడూ వాళ్లదే పైచేయిగా ఉంటుంది కాబట్టి ఆట కొనసాగించాలనిపించదు. కానీ మనకు సమఉజ్జీలతో ఆడితే గెలిచే అవకాశం ఉంటుంది. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. అలా ఆడితే మళ్లీమళ్లీ ఆడాలనిపిస్తుంది. అంటే, మనం నియంత్రించగలిగినంత రిస్క్ అన్నది ఈ పనిని మళ్లీ చేసేందుకు పురిగొల్పే అంశమన్నమాట! కుటుంబ, స్నేహ సంబంధాలు, సంస్కృతి లాంటివి మన అలవాట్లను ప్రభావితం చేస్తాయి. మనం ఉండే బృందానికి భిన్నమైన పనులు చేస్తే అందరిలో చిత్రంగా కనిపిస్తాం. కాబట్టి ఆ అలవాట్లు అంత ఆకర్షణీయంగా కనిపించవు. మనం ఒక అలవాటు చేసుకోవాలనుకున్నప్పుడు అలాంటి అభిరుచులు, అలవాట్లు ఉన్న బృందంలో చేరినప్పుడే ఆ కొత్త అలవాటు ముందుకు సాగుతుంది.

బైబై బ్యాడ్ హ్యాబిట్!

పూలతోట పక్కనే చెత్తకుప్ప ఉంటే, పూల సువాసనతో పాటు దాని దుర్గంధాన్నీ తప్పక భరించాల్సి వస్తుంది. మంచి అలవాట్లను మనం పూర్తిగా ఆస్వాదించగలగాలంటే చెడు అలవాట్లను దూరం చేసుకోవల్సిందే. ఆ పని ఎలా చేయాలో నాలుగు అంచెల్లో చెప్పాడు క్లియర్. ఉదాహరణకు సిగరెట్ మానేయాలనుకుందాం.కంటికి దూరం: ముందు అది దొరికే, కనిపించే ప్రదేశాలకు దూరంగా ఉండాలి. రోజువారీ దారిలో ఎక్కడ వాటిని కొంటామో, ఆ దారిలో కాకుండా మరో దారిలో వెళ్లాలి. ఇంట్లో సిగరెట్లను అందుబాటులో ఉంచుకోకూడదు.

నేనలా కాదు: మనం ఒక అలవాటును మానుకోవాలనుకున్నప్పుడు ఆ అలవాటు ఉన్న వ్యక్తిగా గుర్తింపును కోరుకోం. ఆ విషయాన్ని స్పష్టంగా మనసుకు చెప్పాలి. అలాగే ఆలోచించాలి. అంటే, ఎవరైనా వచ్చి సిగరెట్ ఆఫర్ చేస్తే%ాా% నేను మానేద్దామనుకుంటున్నా అని చెప్పే బదులు, నేను తాగను అని చెప్పాలి.మరోటి నచ్చేలా: ఎప్పటి నుంచో ఉన్న ఒక అలవాటును ఉన్నట్టుండి మానేయడం అన్నది అంత సులభంగా జరిగే పని కాదు. అందుకే నెమ్మది నెమ్మదిగా దాన్నుంచి దూరమవుతూ, అదే స్థాయిలో మెదడుకు ఆనందాన్నిచ్చే మరో మంచి అలవాటును ఆ స్థానంలో భర్తీ చేసే ప్రయత్నం చేయాలి.అసంతృప్తి సృష్టించేలా: సాధారణంగా సిగరెట్ తాగడంలాంటి పనులు చేసినప్పుడు మెదడుకు ఉత్తేజం,మనసుకు సంతోషం కలుగుతాయి. పైన చెప్పిన ప్రయత్నాలన్నీ చేశాక దాదాపు సిగరెట్ తాగాలనే కోరిక తగ్గిపోతుంది. నేను మానేస్తున్నా అంటూ దగ్గరి వారూ స్నేహితులకు చెప్పుకోవచ్చు. మళ్లీ తాగేప్పుడు అది కాస్త అడ్డంకిగా మారుతుంది. అయినా తాగాల్సివస్తే మానసికంగా ఒక రకమైన అసంతృప్తి మొదలవుతుంది.ఆ సమయాన్ని అనువుగా చేసుకుని ఆ అసంతృప్తిని అనుభూతి చెందే ప్రయత్నం చేయాలి. 'నన్ను నేను మోసగించుకోలేను. నేనేం దీనికి బాధితుణ్ని/బాధితురాలిని కాదు. వద్దు అనుకున్నాక నాకిది అవసరం లేదు.' అన్న విధానంలో ఆలోచన సాగితే%ాా% ఇది అనే కాదు ఏ దురలవాటు అయినా దూరమవడం సులభం!ఒక ఉద్యమం పుడుతుంది. ఊరూ వాడా ధర్నాలూ, ర్యాలీలూ జరుగుతుంటాయి. జనాగ్రహాన్ని మూటగట్టుకున్న ఒక సంఘటన వీటన్నిటికీ కారణంగా మనకు కనిపిస్తుంది. కానీ అంతకు ముందు ఇదే తరహాలో జరిగిన అనేక చిన్న చిన్న ఘటనలు, నిత్యం ఈ వర్గ ప్రజల్లో జరుగుతున్న ఘర్షణల కూడిక ఆ తీవ్రతరమైన ఉద్యమానికి దారి తీస్తుంది. అచ్చం అలాగే మనం రోజువారీ చేసే మంచి పనులు, చేసుకున్న సరైన అలవాట్లు ఒక విప్లవాత్మకమైన మార్పునకు కారణం అవుతాయి. ఆ విజయాన్ని మీరూ అనుభూతి చెందాలనుకుంటే%ాా% అణువంత మారడం ప్రారంభించండి మరి!



తండ్రి ముగ్గురు కూతుళ్లు

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# ఫిబ్రవరిలో ఎంగేజ్‌మెంట్ చేసుకోనున్న విజయ్ - రష్మిక.?





టాలీవుడ్ స్టార్ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక గురించి పెద్దగా పరిచయం అక్కర్లేదు. ఇటీవలే విజయ్ దేవరకొండ ఖుషి సినిమాతో ప్రేక్షకుల ముందుకురాగా.. రష్మిక యానిమల్‌తో ఏకంగా బ్లాక్ బస్టర్‌నే ఖాతాలో వేసుకుంది. అయితే ఈ ఇద్దరూ గతకొంత కాలంగా వీళ్లిద్దరూ ప్రేమలో ఉన్నారని, త్వరలో పెళ్ళి కూడా చేసుకుంటారని సోషల్ మీడియాలో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. దీనికి తోడు అప్పుడప్పుడు వీరిద్దరూ కలిసి ఒకే లోకేషన్‌లో దిగిన ఫోటోలను వేర్వేరుగా ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ ఆ వార్తలకు మరింత బలం చేకూర్చుతున్నారు. ఇదిలావుంటే.. వీరికి సంబంధించిన మరో న్యూస్ తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఇంతకీ ఆ విషయం ఏంటంటే.. ఈ టాలీవుడ్ స్టార్స్ త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారట. పెళ్లికి సంబంధించిన ఏర్పాట్లు కూడా స్టార్ట్ అయినట్లు సమాచారం. ఇక ఫిబ్రవరి రెండవ వారంలో ఇద్దరూ తమ ఎంగేజ్‌మెంట్‌కు సంబంధించిన వార్తను అధికారికంగా ప్రకటించనున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇక ఇది చూసిన అభిమానులు ఇది ఫేక్ న్యూస్ అని అంటుడగా.. మరికొందరు వీరిద్దరి జోడి బాగుంటుందని, క్యూట్ పెయిర్ అని కామెంట్స్ చేస్తున్నారు.

# సినిమా వాళ్లతో డేటింగ్ చేయాలనే ఆలోచన ఎప్పుడూ రాలేదట..

దివంగత అందాల తార శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీకపూర్ చక్కటి ప్రణాళికతో కెరీర్‌ను తీర్చిదిద్దుకుంటున్నది. ఐదేళ్ల సినీ ప్రయాణంలో వివాదాలకు దూరంగా సౌమ్యురాలిగా పేరు తెచ్చుకుందీ భామ. ఎలాంటి దాపరికం లేకుండా మనసులోని భావాల్ని నిర్మొహమాటంగా వ్యక్తపరుస్తుందని ఈ అమ్మడి గురించి తెలిసివారు చెబుతుంటారు. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సినిమా వాళ్లతో డేటింగ్ గురించి తన అభిప్రాయాల్ని వ్యక్తం చేసింది జాన్వీకపూర్. ఇండస్ట్రీకి చెందిన వారితో డేటింగ్ చేయడం తనకు అస్సలు ఇష్టం లేదని చెప్పింది. 'సినీరంగంలో పనిచేసేవారు ఎప్పుడూ బిజీగా ఉంటారు.





# రామాలయం ప్రారంభోత్సవానికి ఆహ్వానం అందింది..

**కుటుంబ సభ్యులతో కలిసి వెళ్తా : చిరంజీవి**

ఉత్తరప్రదేశ్ అయోధ్యలో రామ మందిర నిర్మాణం ఓ చారిత్రక ఘట్టమని అన్నారు టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి . ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన 'హనుమాన్' చిత్ర ప్రీ రిలీజ్ వేడుకకు చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రామాలయ ప్రారంభోత్సవానికి తనకు ఆహ్వానం అందినట్లు చెప్పారు. జనవరి 22వ తేదీన కుటుంబ సభ్యులతో కలిసి ఆ ఉత్సవానికి హాజరు కాబోతున్నట్లు వెల్లడించారు.

# రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్

రాజ్‌తరుణ్, మాల్వి మల్హోత్రా జంటగా నటిస్తున్న చిత్రం 'తిరగబడరసామీ'. ఎ.ఎస్.రవికుమార్ చౌదరి దర్శకుడు. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై మల్కాపురం శివకుమార్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ పూర్తయింది. ఫిబ్రవరిలో విడుదల చేయబోతున్నారు. 'జహీరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఎక్కువ భాగం చిత్రీకరణ జరిపాం. యువతను మెప్పించే ప్రేమకథ, ఫ్యామిలీస్‌ను ఆకట్టుకునే సెంటిమెంట్, మాస్ మెచ్చే యాక్షన్ అంశాలతో ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నాం. తన లక్ష్యం కోసం ఎంతటివారినైనా ఎదిరించే ఓ యువకుడి కథ ఇది. యాక్షన్ ఘట్టాలు హైలైట్‌గా నిలుస్తాయి. టీజర్‌కు అద్భుతమైన స్పందన లభించింది. ఫిబ్రవరి మొదటివారంలో విడుదల చేస్తాం' అని చిత్రబృందం పేర్కొంది. మన్నారా చోప్రా, మకరంద్ దేశ్‌పాండే, రఘుబాబు, జాన్ విజయ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: జవహర్ రెడ్డి, సంగీతం: జేబీ, రచన-దర్శకత్వం: ఏఎస్ రవికుమార్ చౌదరి.



# గులాబీ చీరలో గుబాళిస్తున్న రుహానీ శర్మ..

# కాంగ్రెస్ పార్టీ లో చేరిన కొన్నే గ్రామ సర్పంచ్ వేముల వెంకట్ గౌడ్...



జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామ బీఆర్ఎస్ సర్పంచ్ వేముల వెంకట్ గౌడ్, మాజీ సర్పంచ్ చెవిటి ఆనందం జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ,కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రజలకు న్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వం లో ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజా పాలన ద్వారా ప్రజలకు పథకాలు ఇంటింటికి అందుతాయని , కాంగ్రెస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిడిగొండ శ్రీనివాస్,జంగిటి విద్యానాథ్,జ్యోతి భాస్కర్,జిల్లెల్ల దయాకర్ రెడ్డి దిడిగా రమేష్, నూకల బాల్ రెడ్డి,గార్లపాటిమహిపాల్ రెడ్డి,బంధారం క్రాంతి, పెద్దపాటి కరుణాకర్, జంగిటి నరేష్,నల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం చైర్ పర్సన్ పై అవిశ్వాసం

## అభివృద్ధి చేయాల్సిన చైర్పర్సన్ అవినీతికి, ఆరోపణలకి అంకితం...: ఇబ్రహీంపట్నం కౌన్సిలర్లు.



రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్పర్సన్ కప్పరి స్రవంతి చందుపై అవిశ్వాస పత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీమతి ప్రతిమ సింగ్ గారికి మరియు మున్సిపాలిటీ కమిషనర్ రవీంద్ర కుమార్ గారికి సమర్పించిన మున్సిపాలిటీ బీఆర్ఎస్ %౨% బిజేపి పార్టీలకు చెందిన 17మంది కౌన్సిలర్లు.సభ్యులు ముత్యాల భాస్కర్ ,బర్తకి జగన్నాథం,యాచారం సుజాత రవీందర్,మంద సుధాకర్,యండి సుల్తాన్,కొండ్రు శ్రీలత,ఆకుల యాదగిరి, నల్లబోలు మమత,పంది శంకరయ్య,రమావత్ మోహన్ నాయక్, కసరమోని పద్మ, అల్వాల జ్యోతి,నరాల విశాల,ముత్యాల ప్రసన్న లక్ష్మి,నాయని సత్యనారాయణ, నీలం శ్వేత ,జెర్కోని పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తుల వివరాలు వేగంగా కంప్యూటర్ సేకరణ చేయాలి...జిల్లా కలెక్టర్ కె.శశంక



రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన (6) ఆరు గ్యారెంటీల, కార్యక్రమం డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు నిర్వహించి స్వీకరించిన దరఖాస్తుల వివరాలను అభ్యర్థులు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న డాటాను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆన్ లైన్ ప్రక్రియ ద్వారా స్పష్టమైన సమాచారాన్ని కంప్యూటరీకరణ చేయుటకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక సిబ్బందిని నియమించామని, వారి ద్వారా అట్టి డాటను నమోదు చేయడం జరుగుతుందన్నారు.ఈ మేరకు సోమవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో చేపట్టిన కంప్యూటరీకరణ ప్రక్రియను తనిఖీ చేసి సిబ్బందికి తగిన సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర, మేనేజర్ వేణుగోపాల్ రెడ్డి, సూపర్ వైజర్ ఆఫీసర్స్, వార్డు ఆఫీసర్స్, తదితరులు ఉన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తుల వివరాలు వేగంగా కంప్యూటర్ సేకరణ చేయాలి...జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

జనగామ, అక్షిత ప్రతినిధి:

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన (6) ఆరు గ్యారెంటీల, కార్యక్రమం డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు నిర్వహించి స్వీకరించిన దరఖాస్తుల వివరాలను అభ్యర్థులు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న డాటాను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆన్లైన్ ప్రక్రియ ద్వారా స్పష్టమైన సమాచారాన్ని కంప్యూటరికరణ చేయుటకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక సిబ్బందిని నియమించామని, వారి ద్వారా అట్టి డాటను నమోదు చేయడం జరుగుతుందన్నారు.ఈ మేరకు సోమవారం నాడు, ఆయన క్రీస్తు జ్యోతి ఇంజనీరింగ్ కాలేజ్, ఏబీవీ డిగ్రీ కాలేజ్ లలో జరుగుతున్న కంప్యూటరికరణ చేస్తున్న ప్రక్రియను తనిఖీ చేసి సిబ్బందికి తగిన సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ప్రజా పాలన ప్రత్యేక అధికారులు వినోద్ కుమార్, రోజా రాణి, కేఆర్ లత,చంద్ర మౌళి, తదితరులు ఉన్నారు.





# ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్



రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి, డిఆర్ఓ సంగీత లతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఖచ్చితంగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం ( 140 ) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# గౌడ విద్యార్థుల ప్రోత్సాహం కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేయడం అభినందనీయం: కన్నా పరశురాములు గౌడ్...





జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా కేంద్రంలో అవసరార్థులైన గౌడ విద్యార్థుల ప్రోత్సాహం కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేయడం అభినందనీయం అని జనగామ జిల్లా గోపా వ్యవస్థాపక అధ్యక్షుడు, లయన్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ కన్న పరశు రాములు అన్నారు. ఆదివారం జరిగిన కౌండిన్య పరపతి సంఘం ( గౌడ్స్) 9వ వార్షికోత్సవ వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సంఘం అధ్యక్షుడు కుర్రెముల యాదగిరి గౌడ్ అధ్యక్షతన ఉదయం జనగామలో జరుపుకొని సాయంత్రం మేడారంలో ముగించిన ఈ కార్యక్రమంలో కన్నా మాట్లాడుతూ సంఘం అధ్యక్షుడు యాదగిరి నాయకత్వం ప్రతిభా పాటవాలను కొనియాడారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న గౌడ బంధువు, పెద్ది వసంత మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ గౌడబిడ్డలలో ఎన్ని శక్తీ యుక్తులు ఉన్న ఎంతటి గుండె ధైర్యం ఆత్మస్థైర్యం ఉన్న ఆర్థికంగా బలోపేతం కాకపోతే రాజకీయ రంగంలో వెనుకబడడం ఖాయం అందుకే ఆర్థిక పరిపుష్టి సాధించడం అతి ముఖ్యం అన్నారు అందుకోసం పరపతి సంఘాల పరపతి అద్వితీయం అన్నారు. ఈ పోటీ ప్రపంచంలో విద్యాపరంగా, వ్యాపార పరంగా ముందంజలో ఉండాలని, అందరూ కారులో తిరిగే స్థాయికి రావాలని, ఎంతటి కష్టమైనా పిల్లలను చదివించి వృత్తిలోకి తీసుకొని రావడానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా సంక్షేమ నిధికి పెద్ది వెంకట్ నారాయణ గౌడ్ గారు 50 వేల విరాళం నగదు రూపంలో ఇచ్చినందుకు ఆయన వాగ్దాన పటిమను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కుర్రెముల యాదగిరి గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పదవ ,ఇంటర్లో మెరిట్ సాధించిన పేద గౌడ విద్యార్థులకు అవార్డులు అందించి ప్రోత్సహిస్తామని అన్నారు, గోపా జిల్లా అధ్యక్షుడు మేకపోతుల ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ బహుజన పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని జనగామ చౌరస్తాలో ప్రభుత్వ పరంగా ప్రతిష్టించాలని, జనగామ జిల్లా కు సర్వాయి పాపన్న జనగామ జిల్లాగా పేరు పెట్టాలని నిర్ణయించినందున సత్వరమే జీవో విడుదల చేయాలని, గౌడ కమ్యూనిటీ హాల్ ని జనగామ జిల్లా కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్య గౌడ్, కోశాధికారి దూడల రమేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు వి. విజయ్ కుమార్ గౌడ్ ,ఆర్గనైజర్స్ మాచర్ల ప్రభాకర్ గౌడ్, బత్తిని కుమార్ గౌడ్ బాల్నే విద్యాసాగర్ గౌడ్, చెరుకు మల్లేష్ గౌడ్, కుర్రెముల మాధవి గౌడ్, దూడల శోభారాణి గౌడ్, బిక్కి అలివేలుమంగ గౌడ్, బైరగోని శ్రీనివాస్ గౌడ్, టి, రాంచంద్రం గౌడ్ , లక్ష్మయ్య గౌడ్, మూల శ్రీనివాస్ గౌడ్, పాముకుంట్ల సుధాకర్ గౌడ్, దూడల రాజసంపత్ గౌడ్, గోపగోని శ్రవణ్ గౌడ్ తదితరులు మాట్లాడారు. మొత్తం 150 మంది కుటుంబ సభ్యులతో హాజరై ఆటపాటలతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. వివిధ రకాల ఆట పాటలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

# కోదాడలో అయోధ్య రామ మందిరం పూజిత అక్షంతలు పంపిణీ కార్యక్రమం





కోదాడ అక్షిత ప్రతినిధి

కోదాడ పట్టణంలోని గుంటి రఘునాథ స్వామి దేవాలయంలో ఈరోజు అయోధ్య రామ మందిరం పూజిత అక్షింతలు పూజా కార్యక్రమం మరియు నయనగర్లో గడపగడపకు అక్షంతల వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈనెల 22న అయోధ్య లో బాల రాముడు ప్రాణ ప్రతిష్ట అనంతరం ప్రతి ఇంట్లో మధ్యాహ్నం 12 గంటల 29 నిమిషాల సమయంలో 5 దీపాలు వెలిగించి అక్షంతలను తలపై వేసుకోవాలని రామభక్తులు సూచించారు ఈ కార్యక్రమంలో దండాల సీతారాం రెడ్డి డాక్టర్ రంగాచార్యులు బొలిశెట్టి కృష్ణయ్య నూనె సులోచన పబ్బా గీతా దేవి కె వాసవి జి పుష్పావతి పి సుహాసిని ఏ అన్నపూర్ణ ఎం పాపారాణి వి వాణి అన్నపూర్ణ సిహెచ్ ఝాన్సీ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా లో 5 నిరుపేద కుటుంబాలకు చేయూత

## -సఖిజాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లాలో సఖి జాతీయ మహిళా మండలి గట్టయ్య సెంటర్ ఆఫీస్ లో జరిగిన కార్యక్రమంలో 5 గురు నిరుపేద కుటుంబాలకు బియ్యం నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు.ముస్తఫా నగర్ కు చెందిన హార్ట్ పేషెంట్ షేక్ అన్వర్ భాషకు పల్లెగూడెం పంచాయతీ ఖమ్మం రూరల్ మండలానికి చెందిన సుందరి కి పాండురంగాపురంకు చెందిన ధనలక్ష్మి ద్వసంలాపురం కాలనీకి చెందిన హార్ట్ పేషంట్ గోపి రమణ గుట్టకు చెందిన స్వప్న కి బియ్యం నిత్యవసర వస్తువులు అందజేశారు. జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో ఇప్పటికే 81 కుటుంబాలను ఆదుకోవడం జరిగినదని భవిష్యత్తులో వేల కుటుంబాలను ఆదుకునే స్థాయికి సఖీ జాతీయ మహిళా మండలి చేరుకుంటుందని నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు.స్టేట్ కోఆర్డినేటర్ షేక్ షకీనా బేగం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నేషనల్ కోఆర్డినేటర్ మంచిగంటి నాగమణి నేషనల్ ట్రెజరర్ రాయల సంధ్య నేషనల్ కో కన్వీనర్ కననకంటి నాగమణి నేషనల్ ప్రోగ్రామింగ్ కోఆర్డినేటర్ అడపా శ్రావణి నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కోయ శ్రీలత నేషనల్ జాయింట్ సెక్రటరీ అనికా గౌరీ నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కళ్యాణ పు సునీత జిల్లా అధ్యక్షురాలు దొబ్బల ప్రీతి నేషనల్ కమిటీ మెంబర్ కనక బండి విజయలక్ష్మి సఖి జాతీయ మహిళా మండలి సభ్యులు కోటేశ్వరి తహరాబేగం సఫియా దిరిశాల ఉమా మాధవి సుందరి స్వరూప ఆర్ ఉమా శిరీష సింధు సుధారాణి పద్మా వతి ఉష ఉదయ శ్రీ సోనీ ఝాన్సీ రాణి జ్యోతి లక్ష్మి విజయ నాగమణి పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక పూజలు

## తెలంగాణ ప్రభుత్వం నియమించిన కొడంగల్ అభివృద్ధి సంస్థ (కాడ)



## ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి

కొడంగల్, అక్షిత ప్రతినిధి :

కోడంగల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ఏర్పాటుచేసిన భవనములో కడా ప్రత్యేక అధికారిగా నియమించిన వెంకట్ రెడ్డికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేయడంతో కాడ ప్రత్యేక అధికారి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నియమించిన కోడంగల్ అభివృద్ధి అన్ని విధాలుగా చేసుకోవడానికి నీళ్లు నిధులు రోడ్లు విద్యా వైద్యం విశ్వవిద్యాలయం, అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడానికి ఉపాధి అవకాశాలుఒక ప్రణాళిక రూపొందించి ముఖ్యమంత్రి దృష్టికి దృష్టికి తీసుకెళ్తామని కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమానికి హాజరైనటువంటి వారు ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి, ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్ లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
మంగళవారం, 9 జనవరి 2024
పేజీలు : 8

## దరఖాస్తులను వేగంగా కంప్యూటరీకరణ చేపట్టండి



వార్త 8లో

# జిల్లా కలెక్టర్‌గా హరిచందన దాసరి

## కలెక్టర్‌కు స్వాగతం పలికిన ఎస్.పి.,అదనపు కలెక్టర్‌లు, పలు శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ జిల్లా కలెక్టర్ గా హారిచందన దాసరి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టరేట్ చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ కు అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. నేరుగా తన చాంబర్ కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. కొత్త కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ను ఛాంబర్లో ఎస్.పి.చందన దీప్తి,ఇంచార్జి కలెక్టర్ గా ఉన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,అదనపు కలెక్టర్(రెవె న్యూ)జె.శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, అర్.డి. ఓ .లు,మున్సిపల్ కమిషనర్ లు,కలెక్టరేట్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలెక్టర్ కు పూల బొకేలు అందించి సాదరంగా కలిశారు.






## మున్సిపల్ చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం

నీలగిరి మున్సిపల్ సమావేశం

వార్త 8లో



## జయవరపు పరమేశ్వరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

వార్త 4లో




## అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

వార్త 7లో



## సఫాయి కర్మచారిలకు పునరావసానికి సంక్షేమ పథకాలు

వార్త 8లో



## పాలకుర్తి ఝూన్సీ సేవలు ఉమ్మడి వరంగల్ జిల్లాకి అవసరం.. డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

వార్త 8లో




వార్త 2లో

## ప్రజాపాలన పోర్టల్‌లో నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

# ప్రజాపాలన పోర్టల్ లో నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

ఖమ్మం/అక్షిత బ్యూరో :

ప్రజాపాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను, ప్రజాపాలన పోర్టల్ లో నమోదు ప్రక్రియను ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని, నిర్ణీత సమయంలోగా పూర్తి అయ్యేలా కార్యాచరణ చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజాపాలన కార్యక్రమ ప్రత్యేక అధికారులతో డాటా నమోదుపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ప్రజాపాలన కార్యక్రమం క్రింద జిల్లా వ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో దరఖాస్తుల స్వీకరణ చేశామన్నారు. ఇందులో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో 378788 దరఖాస్తులు పట్టణ ప్రాంతాల్లో 109764 దరఖాస్తులు మొత్తంగా 488316 దరఖాస్తులు వచ్చాయన్నారు. జిల్లాలో 40 ప్రాంతాల్లో 1310 మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించి డాటా ఎంట్రీ ప్రక్రియ జనవరి 5 నుండి ప్రారంభించి ఈ నెల 12లోగా పూర్తయ్యేలా కార్యాచరణ చేసినట్లు తెలిపారు. సోమవారం వరకు సుమారు 2 లక్షల డాటా ఎంట్రీ పూర్తయినట్లు ఆయన అన్నారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లు వారికి సూచించిన ప్రదేశాల్లో మాత్రమే ప్రక్రియ చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయితీ కార్యదర్శులు డాటా ఎంట్రీ ప్రదేశంలో ఉండి ప్రక్రియ కు సహకరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యేక అధికారులు డాటా ఎంట్రీని సూపర్ చెక్ చేసి ప్రక్రియ ను తనిఖీ చేయాలన్నారు. డాటా ఎంట్రీ ఎలాంటి తప్పులు లేకుండా వంద శాతం ఎర్రర్ ఫ్రీ గా ఉండేట్లు దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి జెడ్పి సిఇఓ అప్పారావు ఆర్డీవోలు జి. గణేష్, అశోక్ చక్రవర్తి ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా దళారిల బారీన పడకుండా చర్యలు చేపట్టాలి

## -అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

మిర్చి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దళారిల బారీన పడకుండా మార్కెట్ కొనుగోలు కేంద్రాంలోనే మిర్చిని విక్రయించేలా మార్కెటింగ్ అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో మార్కెటింగ్ ఉద్యానవన పౌరసరఫరాల వ్యవసాయ సహకార శాఖల అధికారులతో మిర్చి కొనుగోళ్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్చి నాణ్యతను బట్టి కనీస మద్దతు ధర చెల్లించేలా చూడాలన్నారు. నాణ్యతో 3 రకాలుగా గ్రేడింగ్ చేపట్టడం జరుగుతుందని అదే ప్రమాణికంగా రేటు వచ్చేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ శాఖ అధికారి ఎంఏ అలీమ్ జిల్లా వ్యవసాయ శాఖ ఏడి సరిత జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీలత మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు పిడి రమణ ఉద్యానవన శాఖ అధికారి అనసూయ మార్కెటింగ్ శాఖ కార్యదర్శులు ఖమ్మం మధిర నేలకొండపల్లి వైరా మద్దులపల్లి బజార్ చంద్రశేఖర్ భాస్కర్ ప్రసాద్ ఆంజనేయులు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిన్ని కృష్ణ కార్యదర్శి మెంతుల శ్రీశైలం దిగుమతి శాఖ అధ్యక్షులు చిన్న వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శి మన్నెం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.









నూతన జిల్లా కలెక్టర్ కు అధికారులు సాదరంగా స్వాగతం పలికారు

# మంత్రి పొంగులేటిని మర్యాధపుర్వకంగా కలిసిన ఖమ్మం సిపి

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



# బిల్ట్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు సహకరిస్తా



## ఉన్నతాధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ వెల్లడి

## సిఎం రేంవత్‌తో కోకాకోలా ప్రతినిధుల భేటీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

బిల్ట్ ఫ్యాక్టరీ పారిశ్రామిక యూనిట్ల పునరుద్ధరణకు అన్ని విధాల సహకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ములుగు జిల్లాలోని మంగపేట మండలం కమలాపురం పేపర్ ఫ్యాక్టరీ 2014లో కొన్ని కారణాలవల్ల మూతపడింది. దానిని పునరుద్ధరించే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో ఉన్నత అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ఆర్థిక కార్యకలాపాలను పెంచడానికి, ఉపాధిని కల్పించడానికి ములుగు జిల్లాకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. కమలాపురంలోని బిల్ట్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు ఐటీసీ కంపెనీకి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధిలో పాలు పంచుకునేందుకు ప్రముఖ కూల్ డ్రింక్స్ తయారీ కంపెనీ హిందుస్థాన్ కోకా కోలా బెవరేజెస్ ముందు కొచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కంపెనీ ప్రతినిధుల బృందం సోమవారం భేటీ అయ్యింది. కోకా కోలా రాష్ట్రంలో ఇప్పటివరకు దాదాపు రూ. 3వేలకోట్లకుపైగా పెట్టుబడులు పెట్టింది. సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపూర్‌లో గ్రీన్ ఫీల్డ్ బాట్లింగ్ ప్లాంట్ నిర్మాణంలో ఉంది. రాష్ట్రంలో పెట్టుబడులతో పాటు సామాజిక అభివృద్ధిలో తమ కంపెనీ భాగస్వామ్యమవుతుందని, అందుకు తగిన విధంగా ప్రాజెక్టులను విస్తరిస్తామని ప్రతినిధులు పేర్కొన్నారు. అయితే, పెట్టుబడులకు రక్షణ కల్పించడంతో పాటు పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున తగినంత సహాయ సహకారాలు అందిస్తామని సీఎం కంపెనీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. కంపెనీల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు రాష్ట్రంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానం అమల్లో ఉంటుందని చెప్పారు. హిందుస్థాన్ కోకా కోలా బెవరేజెస్ పబ్లిక్ అ్గ÷ర్స్ చీఫ్ హిమాన్షు ప్రియదర్శనితో పాటు పలువురు కంపెనీ ప్రతినిధులు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు.

# బచ్చన్నపేటలో ఇంటింటికి అయోధ్య అక్షింతలు పంపిణి....



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో సోమవారం అయోధ్య రామమందిరం అక్షింతలను ఇంటింటికి తిరిగి పంపిణి చేశారు. ఈ నెల 22వ తేదిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చేతులమీదుగా అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా అయోధ్య రామమందిరం నుండి వచ్చిన అక్షింతలకు



గ్రామస్తులు పూజలు చేసిన అనంతరం డప్పు చప్పుడులతో, పాటలతో భక్తి పరవశంతో ఊరేగింపుగా ఇంటింటికి పంపిణి చేశారు. శ్రీరాముడి విగ్రహప్రతిష్ఠనుపురస్కరించుకుని ఆరోజు అందరి ఇండ్లలో దీపాలువెలిగించాలని సూచించారు. ఈకార్యక్రమంలో కొత్తపల్లి రాజయ్య, దొంతుల చంద్రమౌళి, పెండెం నాగేష్,భూ పురాణం రాంబాబు, దంతుల ప్రవీణ్, డాక్టర్ కృష్ణ, పులిగిల్ల పాండురంగం, మంగళంపల్లి భాస్కర్, సందెల రాములు, గజ్వేల్ శ్యామ్, సందెల శ్రీధర్, కొండా హరికృష్ణ ,గుండె కేశవులు ,మచ్చ నరేందర్, మచ్చ నగేష్, గణపురం వెంకటేశ్వర్లు, తెలుపండి భరత్, పూసల శీను, తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్‌సిఐకి బియ్యం పంపిణీని త్వరగా చేపట్టాలి

## ఈ నెల 31వ తేదీలోగా లక్ష్యం పూర్తి చేయాలి.

## పీడీఎస్ బియ్యం అక్రమ తరలింపుపై చర్యలు

## కలెక్టర్లు, పౌర సరఫరాల అధికారులతో మంత్రి, సీఎస్ వీడియో కాన్ఫరెన్స్.

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

ఈ నెలాఖరులోపు భారత ఆహార సంస్థకు బియ్యం పంపిణీని వేగవంతం చేయాలని పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పౌర సరఫరాల కమిషనర్ డిఎస్ చౌహాన్, ఇతర అధికారులతో కలిసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్లు, పౌర సరఫరాల సంస్థ, ఎఫ్‌సిఐ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కస్టమ్ మిల్లింగ్‌ను వేగవంతం చేయడంపై దృష్టి సారించాలని, రైస్ మిల్లర్ల ద్వారా బియ్యం ఎఫ్‌సిఐకి అందజేయాలని అన్నారు, పౌర సరఫరాల శాఖ నుండి ఎఫ్‌సిఐకి పెండింగ్‌లో ఉన్న కస్టమ్ మిల్లింగ్ బియ్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల ఢిల్లీ పర్యటనలో అక్కడ కేంద్ర ప్రభుత్వ అధికారులు పెద్ద మొత్తంలో బియ్యం కేటాయింపులు అడిగారని, అయితే డెలివరీలలో పనితీరు తక్కువగా ఉందని ఫిర్యాదు చేశారని వివరించారు. పౌర సరఫరాల సంస్థ జనవరి 31 నాటికి 7.83 లక్షల మెట్రిక్ టన్నుల వానాకాలం బియ్యం యాసంగి సీజన్‌కు 35 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరాలో ఆలస్యం జరుగకూడాదని అధికారులను ఆదేశించారు. దీని కోసం తెలంగాణ మిల్లర్లందరూ రాబోయే రోజులలో దాదాపు 42 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని డెలివరీ చేయాల్సి ఉంటుందని ఆయన అన్నారు. రైతుల నుంచి వరి ధాన్యాన్ని సేకరించి మిల్లర్లకు అందించేందుకు పౌరసరఫరాల సంస్థ రుణాలు తీసుకున్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఈ పెట్టుబడిని తిరిగి పొందడం అనేది మిల్లర్లు అవసరమైనంత నాణ్యతలో ఎఫ్‌సిఐకి బియ్యాన్ని పంపిణీ చేయడంపై ఆధారపడి ఉంటుందని ,జాప్యం జరిగితే కార్పొరేషన్‌కు పెద్ద ఎత్తున నష్టాన్ని కలిగిస్తుందని అన్నారు. గత 9–10 సంవత్సరాలలో రూ. 58,000 కోట్ల అప్పులు, రూ. 11,000 కోట్ల నష్టాల వలన సివిల్ సప్లైపై భారం పడిందని అన్నారు. ఆలస్యం చేయడం వలన అదనంగా దాదాపు రూ. 3,000 కోట్ల వార్షిక వడ్డీ భారం పడనుందని అన్నారు. సకాలంలో బియ్యం పంపిణీ చేయకుండా మిల్లర్లు పెద్దఎత్తున నిల్వలు ఉంచుకోవడం వల్ల లాభం లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఎఫ్‌సీఐకి నిర్ణీత పరిమాణంలో సీఎంఆర్ బియ్యాన్ని పంపిణీ చేయడంలో జాప్యం చేయడం వల్ల భవిష్యత్తులో తెలంగాణకు కేటాయింపులపై తీవ్ర పరిణామాలు ఉంటాయని మంత్రి హెచ్చరించారు. ఎఫ్‌సిఐకి సకాలంలో బియ్యం పంపిణీ చేసేందుకు విధానాలను మెరుగుపరచాలని, ప్రక్రియను క్రమబద్ధీకరించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ÷ల్లా కలెక్టర్లు, అధికారులకు విజ్ఞప్తి చేస్తూ, రైతులకు, రాష్ట్ర ఆర్థిక మరియు పౌర సరఫరాల కార్పొరేషన్ యొక్క భవిష్యత్తు కోసం బియ్యం పంపిణీకి ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. లక్ష్యం గడువుకు 21 రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున, లక్ష్యాన్ని సాధించడానికి రోజు వారీ లక్ష్యాలను నిర్దేశిరచుకోవాలని ఆయన ప్రతిపాదించారు. దీనికి తోడు పీడీఎస్ బియ్యం నాణ్యత లోపించడంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం, రాష్ట్రాలు కిలో రూ. 39కి కొనుగోలు చేసిన బియ్యాన్ని రీసైకిల్ చేయడం లేదా ఇతర అవసరాలకు మళ్లించడం జరుగుతోందని ఆయన గుర్తించారు. పేదలను చేరుకోవడంలో ణిజ్యీకరణను నిరోధించడంలో దాని ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. అధిక ధరలకు ఎగుమతి చేసేందుకు మిల్లర్లు పీడీఎస్ బియ్యాన్ని పాలిష్ చేసి రీసైక్లింగ్ చేస్తున్నారనే వార్తలను ప్రస్తావించగా, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి కేసులను అత్యంత సీరియస్‌గా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఒక్కో బియ్యం బస్తాకు 4–5 కిలోల తక్కువ బియ్యం అందుతున్నట్లు రేషన్ షాపు యజమానుల నుంచి వచ్చిన ఫిర్యాదును కూడా మంత్రి ప్రస్తావించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రేషన్ షాపుల యజమానులు ఎందుకు నష్టపోవాల్సి వస్తుందని, దీనిపై విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బియ్యం సరఫరా విషయంలో ప్రతి జిల్లాలో ఇప్పటి వరకు ఏర్పాటు చేసుకున్న లక్ష్యాలు, సాధించిన విజయాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్, ఇతర అధికారులు, జిల్లా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, తక్కువ కొనుగోళ్లు ఉన్న జిల్లాల్లోని కలెక్టర్లు ఎఫ్‌సీఐకి పంపిణీ చేసిన బియ్యం లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజాపాలన లో వచ్చిన దరఖాస్తుల డాటా ఎంట్రీ లను ఆధార్, రేషన్ కార్డు లలోని సమాచారం ఆధారంగా నమోదు చేయడంలో జాగ్రత్త వహించాలని సి.ఎస్ అధికారులకు సూచించారు.

# ప్రభుత్వ ఆస్తులను కాపాడడంలో రెవెన్యూ అధికారులు విఫలం...

## బీజేవైఎం నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

ప్రభుత్వ ఆస్తులను కాపాడడంలో రెవెన్యూ అధికారులు విఫలమయ్యారని బీజేవైఎం నేషనల్ ఆఫీసు కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ లో ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని కోరుతూ బిజెపి అధ్యక్షులు కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర నాయకులు నరేందర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి బీజేవైఎం నేషనల్ ఆఫీసు కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ సోమవారం కూకట్ పల్లి ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆల్విన్ కాలనీ డివిజన్ లాస్ట్ బస్ స్టాప్ లో శివాలయం గుడి ఎదురుగా 276 సర్వేనెంబర్ గల ప్రభుత్వ భూమిలో సగం బిల్డింగ్ నిర్మాణం తో పాటు ప్రహరీ గోడను నిర్మించారు. ఇట్టి ప్రహరి గోడ నిర్మాణాన్ని గతంలో రెవెన్యూ అధికారులు కూల్చివేతలు చేపట్టిన తిరిగి మరల ప్రహరీ గోడను నిర్మించారని వెంటనే ప్రహరీ గోడను తొలగించాలని తాసిల్దార్ ను కోరినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై ఎమ్మార్వో,ఆర్ ఐ స్పందించి నోటీసులు ఇచ్చి తొలగిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ భూమిలో నిర్మించిన నిర్మాణాన్ని నోటీస్ లు ఇవ్వకుండా తొలగించాల్సిన అధికారులు నోటీసుల పేరుతో కాలయాపన చేస్తున్నారన్నారు. తాము ఎట్టి పరిస్థితుల్లో రెవెన్యూ అధికారుల మాటలను సహించబోమని అధికారులు తొలగించకపోతే ప్రజాదర్బార్లో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం అవసరం అనుకుంటే కోర్టుకు కూడా వెళ్తామని హెచ్చరించారు. అలాగే సర్వేనెంబర్ 336 గల ప్రభుత్వ భూమిలో, ధరణి నగర్ నాలపక్కన నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని అన్నారు. 57 సర్వేనెంబర్ లో కూడా అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ భూములను కాపాడి ప్రజా అవసరాలకు అనుగుణంగా సౌకర్యవంతమైన నిర్మాణాలను చేపట్టాలని అన్నారు. చెరువులు, నాలాలను కబ్జాలు చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు తప్పవని రెవెన్యూ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి డిఎన్టిసెల్ జిల్లా నాయకులు ఎత్తరి రమేష్, జిల్లా నాయకులు నరసింహారెడ్డి బిజెపి నాయకులు రమేష్, ప్రకాష్, రేవంత్ యువ మోర్చా పాల్గొన్నారు.

# ఒక కొడుకు ఉన్న వారికి గాజులు వేయించాలి



**గోవిందరావుపేట, అక్షిత ప్రతినిధి**

ఇద్దరు కొడుకులు ఉన్న తల్లి సంక్రాంతి లోగా ఒక కొడుకు ఉన్న తల్లికి గాజులు వేయించాలి లేకపోతే కీడు అని మండల వ్యాప్తంగా ముమ్మరంగా ప్రచారం కొనసాగుతోంది. గత కొద్దిరోజులుగా మండల వ్యాప్తంగా గాజుల దుకాణాలు మహిళలతో కిట కిట లు ఆడుతున్నాయి. ఈ ప్రచారం ఎలా పుట్టింది అనేది ఎవరికి అర్థం కాదు పరిస్థితి నెలకొంది. గాజుల దుకాణం వాళ్లే తమ గిరాకీ కొరకు పుట్టించారని కొందరు ప్రచారం చేస్తుండగా 50 రూపాయల గాజుల కోసం ఎందుకు ప్రచారం చేస్తారని మరికొందరు రకరకాలుగా వ్యాఖ్యానాలు చేస్తున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఎలాగో కొత్త గాజులు పుట్టింటి వారు వేయిస్తారు కాబట్టి దానీ లో భాగంగానే ఈ ప్రచారం జరిగి ఉండవచ్చని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. ఒక అపార్ట్మెంట్ ని వారందరూ లేక ఒక వీధిలోని వారందరూ ఒకరికి ఒకరు గాజులు వేయించుకుంటూ సామూహికంగా ఫోటోలు దిగుతూ సోషల్ మీడియాలో పెడుతున్నారు. గతంలో మాట్లాడుకొని వారు తగాదా పడిన బంధుమిత్రులు గాజుల కీడు పుణ్యమా అని కలిసిపోయి గాజులు వేయించుకోవడం ఒక విధంగా మంచి జరుగుతుందని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. ఈ విధానం వల్ల పెద్ద ఆర్థిక భారం లేకపోయినా బంధుత్వం స్నేహం బలపడుతుందని మరికొందరు తెలుపుతున్నారు. ఒకరకంగా ఈ ప్రచారం సమాజానికి మేలే చేసిందన్న అభిప్రాయాన్ని అధికంగా వ్యక్తం చేస్తున్నారు. ఒకరికొకరు పరస్పరం ఐదు రకాల గాజులను వేయించుకోవడం సామూహికంగా ఫోటోలు దిగడం వాట్సాప్ లలో బంధుమిత్రులకు పంపడం ఒక మంచి సెలబ్రేషన్ గా మారిందని తన కుటుంబీకుల మహిళలు అభిప్రాయపడుతున్నారు.

# జయవరపు పరమేశ్వరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు





## తెలంగాణ సంస్కృతికి సాంప్రదాయానికి ముగ్గులు ప్రతీకలు

**కోదాడ అక్షిత ప్రతినిధి**

జయవరపు పరమేశ్వరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీలో నిర్వహించిన ముగ్గుల పోటీలను ప్రారంభించి అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా జయవరపు పరమేశ్వరి ఫౌండేషన్ పేరిట సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు చాలా గొప్పవని వాటిని భవిష్యత్తు తరాలకు అందజేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జయవరపు పరమేశ్వరి ఫౌండేషన్ అధ్యక్షులు జయవరపు. నరేందర్,స్థానిక వార్డు కౌన్సిలర్ కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్ యాదవ్,మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, నూనె. సులోచన, ఎర్నేని. కుసుమ, జనపనేని. జానకి కృష్ణారావు. నంబూరి సూర్యం, సామినేని ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



# మార్షల్ ఆర్ట్స్ లో గోల్డ్ మెడల్ సాధించిన నాంపల్లి విద్యార్థులు

-మదర్స మెరాజున్ ఉలుమ్ ఎడ్యుకేషన్ సొసైటీ నాంపల్లి

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మెమోరియల్ అఫ్ ఫ్రీడమ్ ఫైటర్స్ 16వ నేషనల్ లెవల్ అల్ స్టైల్ మర్శల్ ఆర్ట్స్ ఆదివారం హైదరాబాదులోని షాద్ నగర్ లో నిర్వహించారు. ఈ మార్షల్ ఆర్ట్స్ లో ఎస్కే. మూతి ఉర్ ర్రెహ్మాన్, ఎండీ సల్లం గోల్డ్ మెడల్ సాధించారు. విజేతలుగా నిలిచిన వారికి గోల్డ్ మెడల్ తో పాటు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈనెల 28 ఆదివారం సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం ఎల్బీ నగర్ హైదరాబాదులో నిర్వహించబోయే రెండవ అంతర్జాతీయ స్థాయి కరాటే, కుంపు, తైకాండో పోటీలకు నాంపల్లి ఎడ్యుకేషన్ సొసైటీ విద్యార్థులు ఎంపికైనట్లు సొసైటీ వ్యవస్థాపకులు ఎస్కే షంషీర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్నేషనల్ పోటీలు వరల్డ్ నాకయామ షూటోకాన్ కరాటే అసోసిఏషన్ ఆఫ్ ఇండియా చీఫ్ సి.అమర్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండవ అంతర్జాతీయ స్థాయి కరాటే కుంగపు తైకండో పోటీలకు అండర్ 12 ఇయర్స్ విభాగంలో షేక్. ముతి ఉర్ ర్రెహ్మాన్, షోబె నాజెరా మదర్సా మేరాజుల్, ఉలూమ్ మొహమ్మద్, సల్లం షోబే హిబ్జ్ దర్జా దుంవం మదర్సా మేరాజుల్ ఉలుమ్ ఎడ్యుకేషన్ సొసైటీ నాంపల్లి విద్యార్థులు ఎంపికయ్యారు. మదర్సా మె రాజున్ ఉలుమ్ ఎడ్యుకేషన్ సొసైటీ నాంపల్లి పట్టణ కేంద్రానికి చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు కరాటే మల్లీ కార్జున్ గౌడ్ వైస్ చైర్మన్ టోర్నమెంట్ కమిషన్ తెలిపారు.



# అంగరంగ వైభవంగా నాగేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట





గరిడేపల్లి అక్షిత న్యూస్.

ఈ రోజు గరిడేపల్లి మండలం పరెడ్డిగూడెం గ్రామంలో అంగరంగ వైభవంగా భక్తుల పాలిట కల్పవల్లివై దర్శనమిచ్చిన శ్రీ వీర గంగాదేవి అమ్మవారి ఆశీస్సులతో నూతనంగా కొలువైన గణపతి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి నాగేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట వేద బ్రాహ్మణులచే అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. భక్తుల పాలిట కల్పవల్లివై కోరిన కోర్కెలు తీరుస్తున్న నాగేశ్వరి అమ్మవారి విగ్రహం ప్రతిష్ట పరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ వీరం రెడ్డి లక్ష్మీ శంబిరెడ్డి సొంత ఖర్చులతో నిర్మించడం జరిగింది మూడు రోజులపాటు సాగిన ఈ కార్యక్రమంలో సమీప గ్రామాల ప్రజలందరూ ఉత్సవంగా పాల్గొని డోలు వాయిద్యాలతో గొల్ల కురుమల నృత్యాలతో విగ్రహాలు ఊరేగింపు చేసి హోమగుండ కార్యక్రమాలతో విగ్రహ ప్రతిష్ట చేశారు. భక్తులందరికీ నాగేశ్వరి అమ్మవారు కోరిన కోర్కెలు తీర్చాలని అమ్మవారిని గ్రామ పురోహితులు కొంపెల్లి కృష్ణ శాస్త్రి ఆధ్వర్యంలో లింగాల గ్రామ వాసులు ఇరువంటి వెంకట రమణ శాస్త్రి బృందం చే ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసి విగ్రహ ప్రతిష్ట చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వీరం రెడ్డి లక్ష్మి శ%శీ%బిరెడ్డి రామకృష్ణారెడ్డి అంజిరెడ్డి బోగాల నిరంజన్ రెడ్డి శ్రావణి రెడ్డి అన్యం వెంకట్ రెడ్డి జ్యోతి గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

# సమాజ అభివృద్ధికి మహిళల అభివృద్ధి కీలకం.

## జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుంద్ర కుమార స్వామి

కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:

మహిళల సాధికారత దేశ అభివృద్ధికి పునాది అని దుంద్ర కుమారస్వామి అన్నారు. మహిళలకు హక్కుల అవగాహన మరియు చైతన్యం ఆ రెండో ప్రధానమైన అంశాలు ఈ రెండు ఉన్నప్పుడే గెలుపు సుసాధ్యం అవుతుంది అని అన్నారు. సోమవారం నాడు హైదరాబాదులో ని హబ్సిగూడలో ఎస్బిఎమ్ఎస్ ఆడిటోరియం లో ప్రముఖ మోడలింగ్, కాస్ట్యూమ్స్, మేకప్ ఈవెంట్స్ ప్రతినిధి మోక్ష్ ఆధ్వర్యంలో సిబా అవార్డ్స్ కార్యక్రమం ఘనంగా జరిగింది.కార్యాలయంను ఈ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు మరియు జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు మాట్లాడుతూ మోడలింగ్, మేకప్, కాస్ట్యూమ్ డిజైనింగ్ లలో రాణించి ఎదగడం సాధ్యమే అని అన్నారు. స్త్రీలు ఆర్థికంగా ఎదిగితేనే – సమాజ ప్రగతి జరుగుతుందని తెలిపారు.ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా స్త్రీలు ఎదిగితేనే సమాజం పురోగమనం సాధిస్తుంది,మోడలింగ్, మేకప్, కాస్ట్యూమ్ డిజైనింగ్ రంగాలలో నిపుణత సాధించి మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఎంతో అవకాశం ఉందని రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు పేర్కొన్నారు.కృషి, పట్టుదల, లక్ష్యం దిశగా ఏ రంగాలలోనైనా జీవితంలో పురోగమించడం అసాధ్యమేమి కాదన్నారు.ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ, కాలం వృధా చేసుకోవద్దని, ఇలాంటి రంగాలలో స్వయంకృషితో రాణించాలని ఆయన సూచించారు. ఆధునికంగా



పెద్ద యెత్తున పరిశ్రమగా రూపొందుతున్న విషయాన్ని గమనించాల్సి ఉందన్నారు. మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువతీ, యువకులు నిరుద్యోగ సమస్యను అధిగమించడానికి ఈ రంగాలను ఎంచుకొని, నిపుణత సాధించి జీవితాలను సుస్థిరం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో విశిష్ట అతిధులుగా జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుంద్ర కుమార స్వామి, మిస్సెస్ ఆసియా ఫసిపిక్ సుధా జైన్, భారత బాడ్మింటన్ క్రీడాకారిణి మద్రి నవ్యా రావు, వ్యక్తిగత వికాస నిపుణురాలు ప్రొ. సి.హెచ్. రేఖా రావు, బ్యూటీషియన్ ప్రీతి రాజ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర లకు చెందిన ప్రముఖ మహిళా పారిశ్రామికవేత్తలకు అవార్డులను అందజేశారు. కన్నుల పండుగగా ఈ కార్యక్రమం నిర్వహింపబడింది.

# వేగం గా కొనసాగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటరీకరణ....

**4 కేంద్రాల్లో డేటా నమోదు చేస్తున్న ఆపరేటర్లు...**

**దరఖాస్తుల సమాచార నమోదుకు 17 చివరి తేది..**

వరంగల్, అక్షిత బ్యూరో:

ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల సమాచార నమోదు (ఆన్లైన్) ప్రక్రియ బల్దియా వ్యాప్తంగా ఉన్న 66 డివిజన్ ల నుండి స్వీకరించిన దరఖాస్తు సంబంధ సమాచారం నాలుగు కేంద్రాల్లో వేగం గా కొనసాగుతుంది,స్వీకరించిన దరఖాస్తుల ఎంట్రీ ఈ నెల 17 లోగా పూర్తి చేయాలనీ ప్రభుత్వం ఆదేశించిన దరుమిలా నగర వ్యాప్తం గా వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థుల తో పాటు ఆన్ లైన్ దరఖాస్తుల నమోదు ప్రక్రియ పై అవగాహన కలిగిన డేటా ఎంట్రీ ఆపరేటర్ల తో నమోదు కొనసాగుతుంది,బల్దియా వ్యాప్తం గా ఈ నెల 6 వరకు ఐదు గ్యారంటీ లతో పాటు సాధారణ,రేషన్ కార్డు లకోసం మొత్తం 2,82,820 దరఖాస్తులు స్వీకరించిన నేపద్యం లో 4 కేంద్రాల్లో ఇప్పటి వరకు 600 మంది డేటా ఆపరేటర్ల తో 45 వేల దరఖాస్తు ల కంప్యూటరీకరణ పూర్తి చేసి, మిగితా దరఖాస్తుల ఎంట్రీ ప్రక్రియ చురుకుగా కొనసాగుతుంది. డేటా ఎంట్రీ సక్రమం గా జరగాలి:బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్

డేటా ఎంట్రీ ప్రక్రియ సక్రమం గా జరగాలని బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ అన్నారు.సోమవారం ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో కొనసాగుతున్న దరఖాస్తు ల సమాచార నమోదును క్షేత్ర స్థాయి లో పరిశీలించి ఆపరేటర్ లకు సూచనలు చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ తప్పులు లేకుండా సమాచారం నమోదు చేయడం అత్యంత ముఖ్యమని ఒకటికి రెండు సార్లు పరిశీలించి ఖచ్చితమైన సమాచారం నమోదు చేయాలని అన్నారు.

# నూతనంగా చేపడుతున్న డ్రైనేజీ పైప్ లైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్, నెహ్రూ నగర్ లలో పాదయాత్ర నిర్వహించి, ప్రజలతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారుఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ..గోపినగర్, నెహ్రూ నగర్ లలో మరిన్ని అభివృద్ధి పనులను చేపడుతామని, ఈ డ్రైనేజీ పైప్ లైన్ వేయడంతో ఎన్నో ఏళ్లుగా ఉన్న డ్రైనేజీ సమస్య తీరనుందని తెలిపారు. అలాగే డ్రైనేజీ పైప్లైన్ వేసిన వెంటనే దానిపై రోడ్డు నిర్మాణం చేపట్టాలని మరియు స్థానిక ప్రజలు కోరినట్లుగా పడిపోయిన పాత ఇనుప స్తంభాల స్థానంలో కొత్త సిమెంటు స్తంభాలు ఏర్పాటు చేయవలసిందిగా సంబంధిత అధికారులను కార్పొరేటర్ ఆదేశించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మా, వార్డ్ మెంబర్ పర్వీన్ బేగం, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, పద్మ రావు, రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, మహేందర్ సింగ్, దస్తగిర్, సుభాష్ రాథోడ్, ఫక్రుద్దీన్, లడ్డు, తుకారాం, నవీన్, రజాక్, రియాజ్, ఖాజా, ఎజాస్, రవి, ఉమా, మహిళలు దివ్య, నిరూప, తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయం... ఎంఈవో పానుగోతు చత్రు నాయక్.

గరిడేపల్లి అక్షిత న్యూస్.

కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ సౌజన్యంతో గరిడేపల్లి మండలంలోని గరిడేపల్లి, కల్మలచెరువు గడ్డిపల్లి కీతవారిగూడెం వెలిదండ గానుగ బండ రాయినిగూడెం పొనుగోడు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం గరిడేపల్లి పాఠశాలల యందలి పదవ తరగతి విద్యార్థులు 300 మందికి స్టడీ మెటీరియల్ను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈవో చత్రు నాయక్ మాట్లాడుతూ కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అభివృద్ధి కోసం చేస్తున్న కృషి అభినందనీయమని, నిరంతరం సమాజ అభివృద్ధి కోసం పాటుపడడం కొందరికే సాధ్యమవుతుందని ఆ కొందరిలో కస్తూరి శ్రీ చరణ్ ముందుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గుడిపాటి కోటయ్య, పిడమర్తి




వీరబాబు, ఎలకపల్లి మహేష్, నవీన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు యం.సువర్ణ, యన్, శ్రీనివాసరావు ఉపాధ్యాయులు టి .రవీందర్ రెడ్డి కోటేశ్వరరావు, రఎ పాల్గొన్నారు.

# చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలి

## –జేఏసీ చైర్మన్ భైరవభట్ల చక్రధర్

**చేర్యాల,జనవరి 8 అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లాకు చెందిన చేర్యాల మద్దూరు కొమురవెల్లి దుల్మిట ఈ నాలుగు మండలాలను కలుపుతూ వెంటనే చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని జేఏసీ చైర్మన్ భైరవభట్ల చక్రధర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం జాక్ నేతలతో కలిసి చేర్యాల మండల కేంద్రంలోని షాది ఖాన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాక్ చైర్మన్ చక్రధర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనగామ ఎన్నికల సభలో చేర్యాల రెవెన్యూ డివిజన్ విషయం అధికారం లోకి రాగానే నెలలోపు ప్రకటన చేస్తామని ప్రజలకు ప్రామిస్ చేయడం జరిగిందని, ఈ విషయంపై ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకోవాలని జాక్ చైర్మన్ కోరారు.ప్రజలకు ఇచ్చినా వాగ్దానాలు మరిచితే టీఆరెస్ కు పట్టిన గతే మీకు ఉంటుందని జాక్ గౌరవ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి హెచ్చరించారు.ప్రజా ఉద్యమాలు కొత్త కాదని డివిజన్ రావడానికి కొమ్మూరి తన వంతు ప్రయత్నాలు చేసి ఈ ప్రాంత ప్రజల ఋణం తీసుకోవాలని అందేబీరన్న కోరారు.జనవరి 31 లోపు డివిజన్ జీ ఓ



ప్రభుత్వం ఇవ్వక పోతే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు గుణపాఠం చెపుతారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్ అన్నారు.అనంతరం బిజెపి నాయకురాలు తోకల ఉమారాణి మాట్లాడుతూ ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం కోసం ప్రజల చిరకాల ఆకాంక్ష కోరికను నెరవేర్చడంలో నిర్లక్ష్యం వహించకూడదని వెంటనే డివిజన్ ప్రకటించాలని చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేస్తేనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రామగల నరేష్, రమేష్, నాస్తిక్, బీజేపీనాయకులు నాగరాజు, విజయ రెడ్డి, చంద్రం కొమురవేల్లి కో కన్వీనర్ లక్ష్మారెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# వనదేవతలను దర్శించుకున్న తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి

**తాడ్వాయి, అక్షిత ప్రతినిధి**

తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సార్లమ్మలను నూతన ఎస్ఐ ననిగంటి శ్రీకాంత్ రెడ్డి వనదేవతలను దర్శించుకున్నారు పూజారుల సంప్రదాయంగా గద్దె ల వద్దకు ఘన స్వాగతం పలికారు అనంతరం తల్లులకు పసుపు కుంకుమ పూలు పండ్లు నూతన వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా



దేవాదాయ శాఖ అధికారులు ఎస్సై కి తీర్థ ప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మహా జాతరను విజయవంతం చేసేందుకు అందరు సహకరించాలని కోరారు తల్లుల ఆశీర్వాదంతోనే ఇక్కడికి బదిలీపై వచ్చినట్లు ఎస్సై జరిపారు ఈ మహా జాతరకు అన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారులు మధు రఘుపతి బాలకృష్ణ జగదీశ్వర్ పోలీస్ సిబ్బంది పూజారి రమేష్ సాంబయ్య రమేష్ వెంకటేశ్వర్లు రజనీకాంత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలంలో రోడ్డు వేసిన కన్స్ట్రక్షన్ కంపెనీపై చర్యలు తీసుకోవాలి

## సిపిఐ షేర్ లింగంపల్లి కమిటీ ఆధ్వర్యంలో ఆర్ ఐ వినతిపత్రం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.. క**

ొండాపూర్ విలేజ్ లోని సర్వే నంబర్ 44 లోని 11 గుంటల ప్రభుత్వ స్థలంలో సొంత ప్రయోజనాల కోసం రోడ్డు వేసుకున్న బోలినేని ఇతర కన్స్ట్రక్షన్ కంపెనీ చర్యలు తీసుకోవాలని సిపిఐ ఆధ్వర్యంలో షేర్



లింగంపల్లి రెవెన్యూ కార్యాలయంలో వినతి పత్రాన్ని ఇచ్చారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూప్రభుత్వ స్థలంలో ఎర్రచగా రోడ్డు నిర్మించిన బొలినేని కంపెనీ ప వెంటనే చర్యలు తీసుకోవాలని తమ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు ప్రభుత్వ స్థలాన్ని కాపాడాల్సిన అధికారులు ఇలా సొంత ప్రయోజనాల కోసం రోడ్ నిర్మించడం పై ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం దారుణమని ఆయన అన్నారు. వెంటనే ఆ కంపెనీలపై తగు చర్యలు తీసుకోకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని ఆయన ప్రభుత్వానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి మండల కార్యదర్శి రామకృష్ణ నాయకులు చందు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# డైరెక్టర్ బిక్షపతికి ఘనంగా సన్మానించిన తోటి మిత్రులు

చేర్యాల,జనవరి 8 అక్షిత ప్రతినిధి: సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందినకాంగ్రెస్ సీనియర్ నాయకుడు చీపురు బిక్షపతి ఇటీవల కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ గా ఎన్నికైన శుభ సందర్భంగా, తన మిత్రులు అందరు కలసి డైరెక్టర్ బిక్షపతిని శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కదు దూరి మహేందర్ రెడ్డి, తలకొక్కుల వెంకటేష్,రాజు గౌడ్,కొండూరి శ్రీనివాస్, గాజుల కృష్ణమూర్తి, పుల్లని నర్సింగరావు,తదితర మిత్రులు పాల్గొన్నారు.



# విల్ చైర్ వితరణ



**తాడ్వాయి,అక్షిత ప్రతినిధి**

మేడారం మహా జాతరకు వచ్చే వృద్ధులకు వికలాంగులకు వనదేవతలను దర్శించుకునేందుకు హైదరాబాద్ కు చెందిన తోట నాగార్జున్ హరిప్రియ దంపతులు విల్ చైర్ ను దేవాదాయశాఖకు వితరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగుల భక్తులకు దర్శనం చేసుకునేందుకు ఇబ్బందుల తలెత్తకుండా విల్ చైర్ ను వితరణ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు దేవాదాయ శాఖ అధికారులు బాలక్రిష్ణ జగదీశ్వర్ మధుకర్ రఘుపతి బంగారు ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా మంత్రాల కవిత ఎన్నిక



**అక్షిత న్యూస్ మాడుగుల పల్లి :**

మండల కేంద్రానికి చెందిన మంత్రుల కవిత మహిళా మండల అధ్యక్షురాలుగా ఎన్నికయ్యారు ఈ మేరకు నల్గొండ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోప గాని మాధవి మండలాధ్యక్షురాలు సమక్షంలో మంత్రాల కవితకు నియామక పత్రం అందజేశారు నేనొక పత్రం అందుకున్నా అనంతరం ఆమె మాట్లాడుతూ నా నియమకానికి సహకరించిన జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, జడ్పీటీసీ పుల్లెంల సైదులు, మండల అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమం లో ఎరుకల వెంకన్న మంత్రాల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ టీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి గా పుల్లెంల ఏడుకొండలు

**అక్షిత న్యూస్ మాడుగులపల్లి :**

ఎమ్మార్పీఎస్ టిఎస్ నల్గొండ నియోజకవర్గ ఇన్చార్జిగా పుల్లెంల ఏడుకొండలు ఎన్నికయ్యారు. నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగిన ఎమ్మార్పీఎస్ టీఎస్ నల్గొండ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా ఇంచార్జ్ రామంజి సైదులు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు కత్తుల తులసిదాస్ ప్రకటించారు. ఈ సందర్భంగా పుల్లెంల ఏడుకొండలు మాట్లాడుతూ మాదిగల ఐక్యత కోసం ఏబిసిడి వర్గీకరణ కోసం తన వంతు పోరాటంలో పాల్గొని మాదిగ జాతికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పుల్లెంల యాదయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి నాగయ్య,జిల్లా అధికార ప్రతినిధి ఎర్రోళ్ల శ్రీను, దాసరి నాగరాజు, చెరుకుపల్లి రాజు,వీరయ్య ,సైదులు, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-పగడాల నాగరాజు అతని బినామీ దారులపై కేసులు నమోదు చేయాలి**

**-ఇంటిపై సర్వహక్కులు కలిగిన మాకు ప్రభుత్వం న్యాయం చేయాలి**

**-విలేకరుల సమావేశంలో బాధితులు**

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరంలోని గట్టయ్య సెంటర్, బోడెపూడి స్తూపం సమీపంలో 15-16-152 గల ఇంటి విషయంలో కోర్టు నుండి స్టేటస్కో ఆర్డర్ ఉన్నప్పటికీ అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకుని దౌర్జన్యంగా ఇంట్లో ఉంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గోలి భానుకుమార్ జిల్లా అధికారులను కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భానుకుమార్ మాట్లాడుతూ 1990 లో గట్టయ్య సెంటర్లో 15-16-152 గల ఇంటిని మా అన్నయ్య గోలి విశ్వనాథం అతని భార్య గ్రేసమ్మ కొనుక్కొని జూన్ 2,1990 న రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. వారికి పిల్లలు లేనందున తమ్ముడునైన నా కూతురు చైతన్యకు చెందినట్లుగా ఆ ఇంటిని వారు ఏప్రిల్ 6 2015న వీలునామా రాశారు. అక్టోబర్ 17, 2015 అన్నయ్య విశ్వనాథం చనిపోయారు. విశ్వనాథం చనిపోక ముందే మూడు సంవత్సరాల క్రితమే మా వదిన గ్రేసమ్మ వదిలేసి వెళ్లిపోయి చిలకలూరిపేటలో ఉంటుంది. అన్నయ్య చనిపోయిన తరువాత ఆస్తికోసం వచ్చిన గ్రేసమ్మతో గొడవ జరిగితే కోర్టు మాకు అనుకూలంగా స్టే ఆర్డర్ ఇచ్చింది. గ్రేసమ్మ చిలకలూరిపేటకు చెందిన తన మేనల్లుడు రేపాకుల రత్నరాజుతో వచ్చి అక్రమ పద్ధతిలో శ్రీహరిబాబు పేరుమీద ఆ ఇంటిని డమ్మీ రిజిస్ట్రేషన్ చేయించుకుని మరలా దానిని ఖమ్మంకు చెందిన పగడాల నాగరాజుకు రూ. 36,20,000లకు అమ్మినట్టు వ్రాసుకున్నారు. నాగరాజు ఆ ఇంటిని అక్రమ పద్దతిలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఇంట్లో ఉంటున్న చైతన్యను బలవంతంగా గంటేసి తన బినామీ ఎస్కే అబ్బాస్ ను ఆ ఇంట్లో కిరాయికి ఉంచుతున్నాడు. ఇట్టి విషయమై సిపి కలెక్టర్ పోలీస్ స్టేషన్ లలో ఫిర్యాదు చేసిన సమస్య పరిష్కారం కాలేదు. పగడాల నాగరాజు అధికారులను తప్పుదోవ పట్టించి ఇంటిని ఆక్రమించుకునేందుకు అధికార పార్టీ అందండలతో కుటిల రాజకీయాలు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. గత ప్రభుత్వం ఓడిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో అధికారుల దగ్గర నాగరాజు ఆటలు సాగవని తెలిసి ఈ నెల 4న ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి మా ఇంటి వద్దకు వెళ్లితే దాడి చేసినట్లు మాపైనే కేసులు నమోదు చేయించారు. సదరు ఇంటిపై ఉన్న మా హక్కు పత్రాలను కోర్టు ఆర్డర్లను పరిశీలించి మాకు న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకొని కోర్టు ఆర్డర్ ను ధిక్కరించి ఇంటిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న పగడాల నాగరాజు అతని బినామీ అబ్బాస్పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ నేత ముస్తాఫా పై ఉన్న రౌడీషీట్ ను హైకోర్టు కొట్టి వేయడం జరిగిందని, అయినా కూడా కొందరు వ్యక్తులు ముస్తఫాను రౌడీ షీటర్ అంటూ విమర్శించే వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఇకపై ఎవరైనా రౌడీ షీటర్ అంటూ వ్యాఖ్యానిస్తే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వాడపల్లి వెంకటేశ్వరావు నక్క సుమన్ యోహాన్ సుభాని స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## బోయినపల్లి వినోద్ కుమార్ పై ఆరోపణలు అవాస్తవం

**సహకార సంఘం చైర్మన్ గడ్డం స్వరధర్ రెడ్డి**




**వేములపల్లి, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ పై కొంతమంది సోషల్ మీడియా లో అసత్యాలను ప్రచారం చేయడాన్ని వేములపల్లి మండలం సల్కునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గడ్డం స్రువదర్ రెడ్డి, తీవ్రంగా ఖండించారు. సోమవారం సల్కునూరులోని తనకార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కొంతమంది వ్యక్తులు వినోద్ కుమార్ ఎదుగుదలను చూసి ఓర్వలేక ఆయనపై అసత్యప్రచారాలు చేస్తున్నారన్నారు. పనికట్టుకొని సోషల్ మీడియాలో బోయినపల్లి వినోద్ కుమార్ తన అన్న కూతురికి విద్యుత్ శాఖలో ఉద్యోగం ఇప్పించుకుని ఇంట్లో ఉంచి జీతం ఇప్పిస్తున్నారనిదుష్ప్రచారంచేయడం సిగ్గుచేటన్నారు. వాస్తవానికి బోయినపల్లి వినోద్ కుమార్ కి అన్న లే లేరని, వీరి దగ్గరబంధువులలో ఎవరులేరని బీజేపీ, కాంగ్రెస్,నాయకులు సత్యాలు తెలుసుకోకుండా ఇంకింత జ్ఞానం అనేది లేకుండా అసత్యాప్రచారం చేయడం ఆపాలన్నారు. ఎవడో తెలివితక్కువవ్యక్తి సోషల్ మీడియాలో పెట్టిన పోస్టును పోటీ పడి పదేపదే వైరల్ చేయడంకాంగ్రెస్ బిజెపి నాయకుల దిగజారుడు తనానికి నిదర్శనమ నిధ్వజమెత్తారు. నిరంబరుడు, పేదల సంక్షేమం అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న వినోద్ కుమార్ పై అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు చెప్పారు. ఇలాంటి దుష్ప్రచారం చేయడంతో సూర్యుడి మీద ఉమ్మేసినట్లేఅవుతుందన్నారు.

## ఇంటింటికి అయోధ్య అక్షింతలు పంపిణి

**అక్షిత న్యూస్ మాడ్గులపల్లి**

మండలం మండల కేంద్రంలో మాడుగుల పల్లి గ్రామంలో సోమవారం అయోధ్య రామమందిరం అక్షింతలను ఇంటింటికి తిరిగి పంపిణి చేశారు. ఈ నెల 22వ తేదినప్రధానమంత్రి నరేంద్రమోడీచేతులమీదుగాఅయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా అయోధ్య రామమందిరం నుండి వచ్చిన అక్షింతలకు గ్రామస్తులు పూజలు చేసిన అనంతరం డప్పు చప్పుడులతో, పాటలతో భక్తి పరవశంతో ఊరేగింపుగా ఇంటింటికి పంపిణి చేశారు. శ్రీరాముడి విగ్రహప్రతిష్ఠనుపురస్కరించుకుని ఆరోజు అందరి ఇండ్లలో దీపాలువెలిగించాలని సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు చిలుముల వెంకట్ రెడ్డి ,కట్ట సతీరెడ్డి ,కడారి వెంకట్ రెడ్డి ,కట్ట లింగారెడ్డి ,జులకంటి సుధాకర్ రెడ్డి ,కట్ట లింగారెడ్డి, దేవిరెడ్డి సీతారాం రెడ్డి , జులకంటి భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సింగిరెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని కూకట్ పల్లి కాంగ్రెస్ నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా హరివర్ధన్ రెడ్డిని శేరి సతీష్ రెడ్డి శాలువా కప్పి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బూతు నుండి పార్టీని బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు తెలిపారు. నిరుపేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను కూకట్ పల్లి నియోజకవర్గంలో లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరి సతీష్ రెడ్డి కూకట్ పల్లి మాజీ అధ్యక్షులు కొమ్మిశెట్టి దినేష్, నాయకులు అరవింద్ రెడ్డి, కృష్ణ , రాజేష్, కూకట్ పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ అనిల్ రెడ్డి. రాజు, కృష్ణ ,నహీం, అల్లావుద్దీన్, మహిళా నాయకులు పొన్నం రజిత, నాగమణి, సంధ్య, స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## కూకట్ పల్లి డిపోలో వనభోజనాలు



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి బస్ డిపో ఆధ్వర్యంలో వనభోజనాల కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈ.డి వెంకటేశ్వర్లు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల్లో ఐక్యత స్నేహభావం తో పాటు ప్రతిరోజు ఉద్యోగులు వారి విధి నిర్వహణలో బిజీబిజీగా ఉంటారు ఉద్యోగుల్లో ఉల్లాసాన్ని పెంపొందించడానికి వనభోజనాలు దోహదపడతాయి. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.ఖూస్ ఖుష్ ఖాన్,డిప్యూటీ ఆర్.ఎం కవిత,డిప్యూటీ సి.టి.ఎం శ్రీనివాస్,డ్రైవర్లు, కండక్టర్లు,ఆఫీస్ సిబ్బంది, మహిళా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం

## నీలగిరి మున్సిపల్ సమావేశం



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నీలగిరి మున్సిపల్ సమావేశం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 11.30 గంటలకు నిర్వహించారు. గత నెలలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డిపై కాంగ్రెస్ కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ కుఅవిశ్వాస నోటీస్ అందజేసిన విషయం తెలిసిందే. జనవరి 8వ తేదీన అవిశ్వాస సమావేశం నిర్వహిస్తున్నట్లు 48 మంది కౌన్సిలర్లతోపాటు ఇద్దరు ఎక్స్ అఫిషియో సభ్యులకు నోటీసులు అందించారు.మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఇంఛార్జి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆధ్వర్యంలో అవిశ్వాసం పై సమావేశంలో ఓటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి 47 మంది కౌన్సిలర్లు హాజరు కాగా ఇద్దరు ఎక్స్ అఫిషియో సభ్యులు సమావేశానికి హాజరు కాలేదు. అదేవిధంగా అవిశాస తీర్మానంపై నిర్వహించే ఈ సమావేశాన్ని మొత్తం వీడియో గ్రఫి నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద పటిష్ట పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేశారు.సమావేశం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఇంఛార్జి కలెక్టర్ మాట్లాడారు.మొత్తం 48 మున్సిపల్ కౌన్సిలర్ లలో హాజరైన 47 కౌన్సిల్ సభ్యులకు గాను,అవిశ్వాసానికి అనుకూలంగా 41 మంది కౌన్సిలర్లు ,బీఆర్ఎస్ కు అనుకూలంగా ఐదుగురు కౌన్సిలర్లు మద్దతు తెలిపారు.ఒక కౌన్సిలర్ గైర్హాజరు.తటస్థంగా ఉన్న పార్వర్డ్ బ్లాక్ సభ్యుడు.అవిశ్వాసంపై నిర్వహించిన సమావేశం వివరాలు రాష్ట్ర పురపాలక శాఖకు పంపించ నున్నట్లు తెలిపారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ నుండి నిర్ణయించిన తేదీలో చైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# పాలకుర్తి ఝాన్సీ సేవలు ఉమ్మడి వరంగల్ జిల్లాకి అవసరం.. డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

**హన్మకొండ, అక్షిత ప్రతినిధి :**

పాలకుర్తిలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భూమి పూజ కార్యక్రమం ఝాన్సీ రాజేందర్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు నాగరాజు రామచంద్రునాయక్ రాజగోపాల్ రెడ్డి మురళి నాయక్ తో కలిసి నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ పాలకుర్తి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భూమి పూజ కార్యక్రమం చేయడం చాలా సంతోషకరమని అదేవిధంగా హనుమాండ్ల ఝాన్సీ వారి సేవలు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకి అవసరమని రామకృష్ణ అన్నారు, ట్రస్టు ద్వారా ప్రజలకు ఉపయోగపడే విధంగా స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు ఏర్పాటు చేశారని అదేవిధంగా రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా పాలన అద్భుతంగా చేస్తున్నారని రాబోయే రోజులలో ప్రతి పేదవారికి న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజయ్య డాక్టర్ అనిల్ దొమ్మటి సాంబయ్య ప్రభాకర్ అన్ని మండల అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# దరఖాస్తులను వేగంగా కంప్యూటరీకరణ చేపట్టండి

## సిఎంఆర్ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి






**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సోమవారం నాడు, హైదరాబాద్ డా.అంబేడ్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరాఫరాల శాఖ అధికారులతో ప్రజా పాలన ధరకాస్తుల కంప్యూటరీకరణ, కష్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) వానాకాలం , యాసంగి,పై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన ముఖ్య కార్యదర్శి శాంత కుమారి, ప్రధాన కార్యదర్శి, పౌర సరఫరాల కమిషనర్ డిఎస్ చౌహన్,లు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వానాకాలం, యాసంగి 22-23, మిల్లర్లు వారికి కేటాయించిన రోజు వారి లక్ష్యాలను మిల్లింగ్ కెపాసిటీ ప్రకారం, డైలీ టార్గెట్ పూర్తి చేయుటకు జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన (6) గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కంప్యూటరికరీణ వేగవంతంగా స్పష్టంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, సంబంధిత అధికారులతో సీఎంఆర్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రిగారి సూచనల మేరకు జిల్లాలో ఎలాంటి జాప్యం లేకుండా సీఎంఆర్ డెలివరీ టార్గెట్ పూర్తి చేయుటకు వెంటవెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష్యాలు పూర్తి చేయువరకు సంబంధిత మిల్లులును తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు, రెవెన్యూ ) పర్మర్ పింకేశ్ కుమార్, సుహాసిని, డిసిఎస్ఓ ఏం.రోజారాణి, డిఎం సివిల్ సప్లై టిఎన్ఎస్.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సఫాయి కర్మచారిలకు పునరావసానికి సంక్షేమ పథకాలు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మేహ్తర్ వృత్తి నుండి విముక్తి పొందిన సఫాయి కర్మచారిలకు పునరావసానికి కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలు వర్తింప జేయాల్సిన అవసరముందని జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ సభ్యులు డాక్టర్ పిపి. వావా అన్నారు. సోమవారం మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని మునిసిపాలటీలలో సఫాయి కర్మచారిల, మునిసిపల్ పారిశుధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని తెలుసుకునేందుకు మిర్యాలగూడ మునిసిపల్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సఫాయి విముక్తి చట్టం 2022 కింద సఫాయి కర్మాచారిలకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలని అయితే ఏ మున్సిపాలిటీల్లో కర్మచారిల వివరాలు లేక పోవడం, పారిశుధ్య కార్మికులకు కనీస వేతనం ఇవ్వడం లేదని తెలియడం బాధాకరమనీ ఆయన అన్నారు. సఫాయి కర్మచారీలకు, పారిశుధ్య కార్మికుల గురించి అధికారులకు సరైన సమాచారం, వివరాలు తెలియకుండా ఉన్నారని కమిషన్ సభ్యుల దృష్టికికర్మచారిల వివరాలు లేక పోవడం, పారిశుధ్య కార్మికులకు కనీస వేతనం ఇవ్వడం లేదని తెలియడం బాధాకరమనీ ఆయన అన్నారు. సఫాయి కార్మచారిలకు సాధారణ రుణాలు రూ.15లక్షల వరకు 10 సంవత్సరాలకు గాను 3 నునదీ 6 శాతం వడ్డీ పై రుణ సదుపాయం, మహిళా అధికారిత యోజన కింద రూ.2లక్షలు 2 నుండి 5శాతం వడ్డీ, మహిళా సమృద్ధి యోజన కింద లక్ష రూపాయలు ఒక శాతం వడ్డీ, మైక్రో క్రెడిట్ ఫైనాన్స్ కింద లక్ష రూపాయలు, విద్యా రుణం కింద10 లక్షలు, విదేశీ చదువులకు 20 లక్షలు రుణం, గ్రీన్ బిజినెస్ కు 15లక్షల నుండి 50లక్షల రుణాలు ఇస్తున్నామని ఆయన అన్నారు. మునిసిపల్ కమిషనర్లు సంపూర్ణ సమాచారం ఇవ్వకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్మచారిలకున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలనీ స్థానిక ఆర్డీఓ బి.చెన్నయ్య అన్నారు. కేంద్ర, రాష్ట్ర సఫాయి కర్మచారీలకు, పారిశుధ్య కార్మికుల గురించి అధికారులకు సరైన సమాచారం, వివరాలు తెలియకుండా ఉన్నారని కమిషన్ సభ్యుల దృష్టికి రాష్ట్ర సఫాయి కర్మచారి కమిషన్ సభ్యుడు అశోక్ రాథోడ్ తీసుకెళ్ళారు. ఎస్సి, అట్రాసిటీ కేసుల్ కింద బాధితులకు రూ.30 లక్షలు చెల్లించామని డిఎస్పి పి. వెంకటగిరి వివరించారు. సమావేశంలో నల్లగొండ జిల్లా ఎస్సి కార్పొరేషన్ ఇడి శ్రీనివాస్, కమిషన్ సలహాదారుడు గజెందర్, మిర్యాలగూడ మునిసిపల్ కమిషనర్ పూర్ణచందర్ మాట్లాడారు. నల్లగొండ మునిసిపాలిటి డిఇఇ, దేవరకొండ, హాలియా, నకిరేకల్, చండుర్, చిట్యాల, నందికొండ మునిసిపల్ కమిషనర్లు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

